ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 355 పేజీలు : 10+4 వెల : 6.50


అయోధ్య మందిరంలో మరో 2 రాముని విగ్రహాలు 5లో

పిఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్ పథకాల్లో మార్పులు






# 'ధరణి'పై గ్రామాల్లోకి..

పోర్టల్‌లోని లోపాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేసిన కమిటీ

సచివాలయంలో జరిగిన భేటీకి హాజరైన ఐదు జిల్లాల కలెక్టర్లు

మిగిలిన కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్

లోక్‌సభ ఎన్నికలకు ముందే ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక



బుధవారం హైదరాబాద్‌లో సమావేశమైన ధరణి కమిటీ

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** ధరణి పోర్టల్‌తో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధించి ఏర్పాటైన కమిటి కార్యాచరణను వేగవంతం చేసింది. ఈ పోర్టల్‌లో ఉన్న అసలు లోపాలపై అధ్యయనం చేసి ఇప్పటికే ఒక అభిప్రాయానికి వచ్చిన కమిటీ త్వరలోనే ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా బుధవారం ఉదయం తెలంగాణ సచివాలయంలో ధరణి కమిటి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి, రేమండ్ పీటర్, సునీల్‌జిల్లా కలెక్టర్లతో సమావేశమయ్యారు.. ఈసమావేశానికి సిద్దిపేట, రంగారెడ్డి, ఖమ్మం, నిజామాబాద్, వరంగల్ కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సమావేశం నుంచే అన్ని జిల్లాల కలెక్టర్లతో కమిటీ సభ్యులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ముఖ్యంగాధరణి నిర్వహణ ఎలాఉంది? భూముల రిజిస్ట్రేషన్ ఎలా జరిగింది ≫2

## ప్రభుత్వ భూముల మాయం ఆ 4 జిల్లాల్లోనే

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** ధరణిలో సర్కార్ భూమి మాయపై ప్రభుత్వం ప్రత్యేక పద్దతుల్లో వాస్తవాలను సేకరిస్తోంది. రాజధాని పరిసర ప్రాంతాల్లో జరిగిన భూ అవకతవకలు, ధరణిలో మార్పులపై సీరియస్‌గా పరిశీలన చేస్తోంది. రంగారెడ్డి, వికారబాద్, మేడ్చేల్, సంగారెడ్డి జిల్లాల్లో రూ. వేల కోట్ల విలువైన ప్రభుత్వ, అసైన్డ్ భూముల మార్పులపై చర్యలకు దిగుతోంది. ఇందుకు ధరణి కమిటీతో ఆయా జిల్లాల కలెక్టర్లతో సంప్రదింపులు చేసి వివరాలను ధరణి బ్యాకప్ సేటస్ రిపోర్టులను తెప్పించుకుంటున్నది. రిజిస్ట్రేషన్ల శాఖ, రెవెన్యూ శాఖలవద్ద ఉన్న సమాచారం లోతుగా పరిశీలిస్తూ తేడాలను గురినతంచే పనిలో పడింది. నేచర్ ఆఫ్ ల్యాండ్‌లో మార్పులు, యాజమాన్య హక్కుల మార్పులు, క్లీయరెన్స్‌లు, ధరణి మాడ్యూల్స్‌లో ఫిర్యాదులను ఎలా పరిష్కరించారని పరిశీలిస్తోంది. కిందిస్థాయినుంచి వచ్చిన నివేదికలు లేకపోవడం, ఎమ్మార్వోలు, ఆర్డీవోల నివేదికలు లేకుండానే నేరుగా ఫైల్స్ ఎలా ≫2



బుధవారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌తో భేటీ అయిన నేవీ అధికారులు

# తెలంగాణలో నేవీ రాడార్ స్టేషన్

దేశంలోనే రెండో విఎల్ఎఫ్ కేంద్రం

దామగూడెం ఫారెస్ట్‌లో 1174 హెక్టార్ల భూముల బదలీ

సిఎం రేవంత్‌రెడ్డితో తూర్పు నావికా దళం అధికారుల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** భారత నావికా దళం తెలంగాణను కీలక స్థావరంగా ఎంచుకుంది. దేశంలోనే రెండో విఎల్ఎఫ్ కమ్యూనికేషన్ స్టేషన్‌ను వికారాబాద్ జిల్లాలో నెలకొల్పుతోంది. నౌకలు, జలాంతర్గాములతో సంభాషించేందుకు నావికా దళం విఎల్ఎఎ (వెరీలో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్ మిషన్ స్టేషన్‌ను ఉపయోగిస్తుంది. వికారాబాద్ మండలం పూడూరు సమీపంలోని దామగూడెం అటవీ ప్రాంతంలో ఈ స్టేషన్ ఏర్పాటు చేయనుంది. దేశంలోనే ఇది రెండో స్టేషన్. తమిళనాడులోని తిరునెల్వేలో ఉన్న ఐఎన్ఎస్ కట్టబొమ్మన్ రాడార్ స్టేషన్ మొట్ట మొదటిది. 1990 నుంచి అది నావికా దళానికి సేవలందిస్తోంది. రెండోరాడార్ స్టేషన్ ఏర్పాటుకు తెలంగాణ అనువైన ప్రాంతంగా ≫2


# సమరానికి సై

నేడు కాంగ్రెస్ బూత్‌లెవెల్ ఏజెంట్ల సమావేశం

హాజరు కానున్న పార్టీ అధ్యక్షుడు ఖర్గే



**హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్లను కదనరంగానికి సమరోత్సాహంతో పంపడానికి సమాయత్తం చేస్తున్నది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బూత్ లెవల్ కార్యకర్తల పనితీరు బాగుండటంతో మరింత వారిని ప్రేరేపించి అత్యధిక సీట్లు పొందేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోనే నేరుగా బూత్‌లెవల్ కార్యకర్తలకు సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా వారిలో కూడా ఆత్మస్థైర్యం పెపొందిచే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణలో కనిష్టంగా 12 నుంచి గరిష్టంగా 16 లోక్‌సభ నియోజకవర్గాల్లో గెలుపొందాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనికి తగ్గట్టుగానే మంత్రులను ఎమ్మెల్సీలను లోక్‌సభ నియోజకవర్గాల ఇంచార్జీలుగా నియమించారు. ఏఐసిసి కూడా నియోజకవర్గాల వారిగా కో ఆర్డినేటర్లను నియమించింది. ఇలాంటి సమయంలో బూత్ లెవల్ ఏజెంట్లతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. బూత్‌లెవల్ ఏజెంట్లతో గురువారం హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో జరిగే బూత్‌లెవల్ ఏజెంట్ల సమావేశంకు పెద్ద ఎత్తున తరలిరావాలని టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ≫2



## కుప్పకూలిన రష్యా సైనిక విమానం

65 మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలు, ఆరుగురు సిబ్బంది మృతి

**మాస్కో, జనవరి 24:** ఉక్రెయిన్ సరిహద్దుల్లో రష్యా విమానం కుప్పకూలింది. అందులో 74 మంది ప్రయాణిస్తున్నారు. ఈ సైనిక రవాణా విమానంలో 65 మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలు, తొమ్మిది మంది సిబ్బంది ఉన్నారని రష్యా వెల్లడించింది. దీనికి గల కారణాలను గుర్తించేందుకు స్పెషల్ మిలిటరీ కమిషన్ ఘటనా స్థలానికి వెళ్తోందని తెలిపింది. ఈ ప్రమాదంలో ≫2

# సిఎంకు మరింత గట్టి భద్రత

మారిన వ్యక్తిగత భద్రతా సిబ్బంది

కాన్వాయ్‌లో నల్లరంగు ల్యాండ్ క్రూయిజర్లు

సమాచారం లీక్ అవుతోందన్న సూచనలతోనే తాజా మార్పులు



**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రతపై పోలీసు శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సిఎం సెక్యూరిటీ సిబ్బందిని పూర్తిగా మార్చి వేయడంతో పాటు ఆయన ప్రయాణించే కాన్వాయ్‌లోనూ మార్పులు జరిగాయి. సిఎం వ్యక్తిగత సమాచారం ఇతర పార్టీలనేతలకు లీక్ అవుతుందనే సమాచారం మేరకు నిఘా విభాగం అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రతకు సంబంధించి భారీ మార్పులు జరిగాయి. బుధవారం నుంచి ఇది అమల్లోకి వచ్చింది. ఇప్పటివరకు సిఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్‌లో మాజీ సిఎం కేసిఆర్ వినియోగించిన తెల్లరంగు ఫార్చ్యూర్లు వుండగా బుధవారం నుంచి వీటి స్థానంలో ల్యాండ్ క్రూయిజర్లు చేరాయి. కొత్త కాన్వాయ్‌లోనే సి ఎం రేవంత్ రెడ్డి బుధవారం సచివాలయానికి వచ్చారు. కొత్త కాన్వాయ్‌తో పాటు సిఎం రేవంత్‌రెడ్డి దగ్గర విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందిని అనూహ్యంగా మా రుస్తూ పోలీసు శాఖ నిర్ణయం తీసుకుంది. మాజీ సిఎం కెసిఆర్ దగ్గర పనిచేసిన భద్రతా సిబ్బందిని, అధికారులను సిఎం రేవంత్‌రెడ్డి వద్ద కొనసాగించొద్దని ఉత్తర్వులు జారీ చేశారు. సిఎం రేవంత్ రెడ్డికి సంబంధించిన సమాచారం ఇతర పార్టీలకు లీక్ అవుతోందని ప్రభుత్వానికి నివేదిక అందిన నేపథ్యంలో పోలీసు శాఖ ఈ నిర్ణయం తీసుకుందని సమాచారం. కొన్ని రోజుల క్రితం ప్రతిపక్ష పార్టీకి చెందిన ఓ ఎంఎల్ఏ సిఎంను కలువగా ఈ విషయం వెంటనే ఆయన ప్రాతినిథ్యం వహించినపార్టీ ముఖ్యులకు తెలిసి పోయిందని, ఈ సమాచారం సిఎం భద్రతలో వున్న సిబ్బంది వల్లే లీక్ అయిందని నిఘా విభాగం అంతర్గత విచారణలో తేలిందని సమాచారం. ఈ నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డి భద్రత సిబ్బందిని పూర్తిగా మారుస్తూ పోలీసు శాఖ నిర్ణయం తీసుకుంది. సాధారణంగా ప్రభుత్వం మారినప్పుడు ఇటువంటి మార్పులు సహజమే అయినా నెలరోజుల తర్వాత కొంత ఆలస్యంగా ఈ మార్పులు జరిగాయని అధికారులు చెబుతున్నారు. ఇక ఇప్పటివరకు దుబారా, వృధా కట్టడికి ప్రాధాన్యత నిస్తూ వచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి మాజీ సిఎం కెసిఆర్ వాడిన కాన్వాయ్‌నే కొనసాగిస్తూ వచ్చారు. అయితే ఆయన కాన్వాయ్‌లో తన సొంత నల్లరంగు టొయోటా ల్యాం డ్ క్రూయిజర్ కారును వినియోగిస్తూ వస్తున్నారు. కాగా, ఆయన కాన్వాయ్‌లోని మిగతా కార్లు టొయోటా ఫార్చ్యూనర్లు తెల్లరంగులో ఉన్నాయి. వీటికి 009 నెంబర్‌ను కేటాయించి వినియోగిస్తున్నారు. ≫2





హెచ్ఎండిఎ టౌన్ ప్లానింగ్ డైరక్టర్ శివ బాలకృష్ణ ఇంట్లో ఎసిబి సోదాలు దృశ్యం

శివ బాలకృష్ణ (ఫైల్)

# రూ.100 కోట్ల భారీ అవినీతి తిమింగలం

హెచ్ఎండిఎ టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ శివ బాలకృష్ణ ఇల్లు, ఆఫీసులో ఎసిబి సోదాలు

అధిక మొత్తంలో నగదు, నగలు స్వాధీనం

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ అథారిటీ (హెచ్ఎండిఎ)కు చెందిన బడా అవినీతి అధికారి ఎసిబికి చిక్కారు. హెచ్ఎండి ఎ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరక్టర్‌గా వున్న శివ బాలకృష్ణపై అవినీతి ఆరోపణలు తీవ్రంగా రావడంతో ఎసిబి అధికారులు బుధవారం నాడు ఇంటితో పాటు ≫2

# బడ్జెట్‌లో 20% కోత!



రాష్ట్రానికి రూ. 44 వేల కోట్ల లోటు!

ఆచితూచి కేటాయింపులు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో దాదాపు 44 వేల కోట్ల రూపాయల మేర లోటు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ వార్షిక అంచనా బడ్జెట్‌ను సవరిస్తూ, మరోపక్క 2024-25 వార్షిక బడ్జెట్‌కు రూపకల్పన జరుగుతోంది. డిప్యూటీ సీఎం విక్రమార్క నేతృత్వంలో ప్రస్తుతం జరుగుతున్న ప్రీ బడ్జెట్ సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీ పథకాల అమలుకు కావాల్సిన నిధులసేకరణపై దృష్టి సారిస్తూనే, అందుకు అనుగుణంగా కొత్త బడ్జెట్ కూర్పుపై కసరత్తు చేస్తోంది. ఇదే సమయంలో ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం మరో రెండు నెలల్లో ముగియనుండగా, నిధుల వినియోగంపై ఆచితూచి వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగా వివిధ శాఖల్లో జరుగుతున్న నిధుల దుబారాను అరికట్టంపై దృష్టి సారించింది. అంతేకాకుండా ఆర్థిక నియంత్రణను పాటించేలా ప్రభుత్వ శాఖలన్నీ తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత బడ్జెట్‌లో 20 శాతం కోతపడే అవకాశాలు ఉన్నట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే బడ్జెట్ అంచనాలకు సంబంధించిన ప్రతిపాదనలను శాఖల వారీగా సేకరించిన ఆర్థిక శాఖ వాటిపై ఈ నెల 28 వ తేదీ వరకూ ప్రీ బడ్జెట్ సమావేశాలను నిర్వహిస్తోంది. ≫2

## 'గులాబీ' పార్టీని వీడేది లేదు

2లో ఉమ్మడి మెదక్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

# మెహదీపట్నంలో స్కైవాక్‌కు గ్రీన్‌సిగ్నల్

రక్షణ శాఖ భూములు అప్పగించిన కేంద్రం

సిఎం చొరవతో స్పందించిన కేంద్ర ప్రభుత్వం

3380 చదరపు గజాల డిఫెన్స్ భూమి ఇచ్చేందుకు ఒప్పందం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి24:** హైదరాబాద్ సిటీలో మెహదీపట్నంలో స్కైవాక్ నిర్మాణానికి లైన్ క్లియర్ అయింది. త్వరలోనే స్కైవే నిర్మించనున్నట్లు హెచ్ఎండీఏ ప్రకటించింది. పెరిగిన ట్రాఫిక్ రద్దీ కారణంగా రోడ్లపై నడిచి వెళ్లే వారి భద్రత దృష్ట్యా ఇక్కడ స్కై వే నిర్మించాలనే ప్రతిపాదనలు ఎప్పటి నుంచో ఉన్నాయి. రైతు బజార్ ప్రాంతంలో ఉన్న తమ భూములను ఇచ్చేందుకు కేంద్ర రక్షణ శాఖ అంగీకరించకపోవడంతో పీటముడి పడింది. రక్షణ శాఖ పరిధిలోని 0.51 ఎకరాల స్థలం తమకు బదిలీ చేయాలని గత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కేంద్ర ప్రభుత్వం స్పందించక పోవటంతో స్కై వాక్ పనులు నిలిచిపోయాయి. దీంతో అత్యంత రద్దీ ఉండే మెహదీపట్నం రైతు బజార్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరిగిపోయింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే సిటీలో ట్రాఫిక్ రద్దీని అధిగమించే చర్యలపై ప్రత్యేకంగా ≫2

## 'ధరణి'పై గ్రామాల్లోకి..

అసైన్డ్ భూముల సమస్యలు, అటవీ, రెవెన్యూ సరిహద్దు సమస్యలు, ఆర్ఎస్ఆర్, నేషనల్ ఖాతా, భూ విస్తీర్ణం హెచ్చు తగ్గులు, పట్టాదార్ పాస్ పుస్తకంలో పేర్లు ఇతర అక్షరాల తప్పులు తదితర సమస్యలపై వివరాలను కలెక్టర్లు కమిటీకి అందజేశారు. అలాగే, ధరణి కమిటీ సభ్యులు ధరణిలో వచ్చిన భూమి సమస్యలు ఏమిటి? రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు? ఏ సమస్యలు పరిష్కరించాలని పోర్టల్లోని మాడ్యుల్స్లో దరఖాస్తులు వచ్చాయి? నిజంగా రైతులకు, భూ యజమానులకు ఏ సమస్యకు ఏ పోర్టల్లో దరఖాస్తు చేయాలో అవగాహన ఉందా? మీ సేవలో దరఖాస్తు చేసుకోవడానికి ఆప్షన్ లేని సమస్యలపై రైతుల వద్ది పేపర్పై లిఖితపూర్వకంగా ఇస్తే వాటిని పరిష్కరిస్తున్నారా? లేదా అనే అంశాలపై ధరణి కమిటీ జిల్లాల కలెక్టర్ల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నది. కాగా, ఈ సమావేశంలోనే శుక్ర, శనివారాల్లో ఏఏ గ్రామాలకు వెళ్లాలో ధరణి కమిటీ సభ్యులు షెడ్యూల్ ఖరారు చేసినట్లు సమాచారం. ముందుగా రెండు జిల్లాల్లో ఎంపిక చేసిన మండలాల్లో పర్యటించి ధరణి మాడ్యుల్ను శాంపిల్గా ఈ కమిటీ చెక్ చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఈ గ్రామాల పర్యటన అనంతరం ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక ఇచ్చేందుకు ధరణి కమిటీ కసరత్తు వేగం చేసింది. కాగా, ధరణి కమిటీ సమావేశంలో భాగంగా పలు సమస్యలను జిల్లా కలెక్టర్లు కమిటీ దృష్టికి తీసుకువచ్చినట్లు సమాచారం. ధరణి విషయంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలకు తాము బాధ్యులను చేయొద్దని కమిటీకి మొరపెట్టుకున్నారు. ధరణి వాస్తవ పరిస్థితులను కలెక్టర్లు కమిటీ దృష్టికి తీసుకుని వచ్చారు. ధరణితో పాటు రెవెన్యూ వ్యవస్థలోని లోపాలకు తమను బాధ్యులను చేస్తున్నారనీ, కోర్టు పరిధిలోని అంశాలకు సైతం తమను బాధ్యులను చేయడం సరికాదంటూ కలెక్టర్లు ధరణి కమిటీ దృష్టికి తీసుకొచ్చారు.



బుధవారం హైదరాబాద్లో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో భేటీ అయిన బ్రిటిష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లీస్. చిత్రంలో మంత్రి పొంగులేటి

# బ్రిటీష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లీస్, ముఖ్యమంత్రి భేటీ

### లండన్ పర్యటనపై ముచ్చటించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి24:** లండన్లోని థేమ్స్ రివర్ ప్రాజెక్టు తరహాలో హైదరాబాద్లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి బ్రిటిష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లీస్తో తన ఆలోచనలు పంచుకున్నారు. ఇటీవల లండన్ పర్యటనలో అక్కడ థేమ్స్ నది నిర్వహిస్తున్న తీరు,రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి చేసిన తీరును ప్రత్యేకంగా అధ్యయనం చేసినట్టు చెప్పారు. అదే మోడల్లో హైదరాబాద్లో మూసీనది పునరుజ్జీవింప జేసేందుకు చేస్తున్న ప్రణాళికలను,ప్రాజెక్టు సంబంధించిన అవుట్లైన్,థేమ్స్ నది తరహాలో అభివృద్ధి,తదితర అంశాలను ఆయనతో చర్చించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి బుధవారం సచివాలయంలో బ్రిటీష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లీస్తో భేటీ అయ్యారు. నదీ ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నదీ సంరక్షణ అత్యున్నత ప్రాధాన్యమిస్తున్నట్లు, నదీ జలాలను సుస్థిరంగా ఉంచటం,ఎంచుకున్న ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఎక్కువ ప్రయోజనం ఉండే విధంగా ఈ ప్రాజెక్టును మరింత అత్యుత్తమంగా తీర్చిదిద్దే విధంగా చేపట్టనున్నట్లు సిఎం అన్నారు. మూసి నది అభివృద్ధిలో పర్యావరణాన్ని కాపాడుతూ, సహజ వనరులకు విఘాతం లేకుండా అభివృద్ధి చేస్తామని సిఎం అన్నారు. సిఎం రేవంత్ దార్శనికతకు,నదీ పరివాహక ప్రాంత అభివృద్ధి చేపట్టటం పట్ల బ్రిటీష్ హై కమిషనర్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్,ఎకో టూరిజంకు తమ సహకారం ఉంటుందని ఎల్లీస్ అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్రెడ్డి, డిప్యూటీ హై కమిషనర్ గారేత్ వైన్ ఓవెన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో నేవీ రాడార్ స్టేషన్

విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ ఇప్పటికే రెండింది. 2010 నుంచి నావికా దళం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది. పర్యావరణ అనుమతులు,క్లియరెన్స్లన్నీ వచ్చినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా భూముల కేటాయింపు ముందుకు సాగలేదు. సిఎం రేవంత్రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులన్నీ తొలిగిపోయాయి. కమోడోర్ కార్తీక్ శంకర్,సర్కిల్ డీఈవో రోహిత్ భూపతి,కెప్టెన్ సందీప్ దాస్ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కలిశారు. వికారాబాద్ డిఎఫ్ఓ, నావల్ కమాండ్ ఏజెన్సీ అధికారులు అటవీ భూమిని బదిలీ ఒప్పందంపై సంతకాలు చేశారు. దామగూడెం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న 1174 హెక్టార్ల అటవీ భూమిని నేవీకి అప్పగించారు. 2014లోనే కేంద్ర అటవీ పర్యావరణ శాఖ నేవీ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. అటవీ భూమి అప్పగించేందుకు రూ.133.54 కోట్ల కాంపా నిధులు,భూసంరక్షణ చర్యలకు చేపట్టే పనులకు రూ.18.56 కోట్లను నేవీ చెల్లించింది. ఈ ప్రాజెక్టును రద్దు చేయాలని కోరుతూ దామగూడెం ఫారెస్ట్ ప్రొటెక్షన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం నిర్ణయించిన షరతులకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రతిపాదించిన అటవీ ప్రాంతంలో ఒక ఆలయం ఉంది. దీనికి ఇబ్బంది తలెత్తకుండా చూడటం,ఇతరులను అనుమతించేందుకు నేవీ అంగీకరించింది. ఇక్కడ నేవీ స్టేషన్తో పాటు ఏర్పడే టౌన్షిప్లో స్కూళ్లు,హాస్పిటళ్లు,బ్యాంకులు,మార్కెట్లు ఉంటాయి. ఈ నేవీ యూనిట్లో దాదాపు 600 మంది నావికాదళంతో పాటు ఇతర సాధారణ పౌరులు ఉంటారు. దాదాపు 2500 నుంచి 3000 మంది ఈ టౌన్షిప్లో నివసిస్తారు. విస్తృతంగా మొక్కలు నాటి పెంచడం ద్వారా ఈ ప్రాంతంలో జీవవైవిధ్యం,పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు తగిన చర్యలు చేపడుతారు.

# రూ.100 కోట్ల భారీ అవినీతి తిమింగలం

కార్యాల యాలపైనా బంధువుల ఇళ్లపైనా ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వంద కోట్ల రూపాయలకు పైగా నగదు, నగలు, ఇతర స్థిర చరాస్తులు లభ్యమై నట్లుగా ఎసిబి అధికారులు చెబుతున్నారు. హెచ్ఎండిఎ టౌన్, కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్గా వున్న శివ బాలకృష్ణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆయనపై పదుల సంఖ్యలో అవినీతి ఆరోపణలకు సంబంధించిన ఫిర్యాదులు ఎసిబికి అందాయి. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో ఎసిబి అధికారులు తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో మణికొండలోని ఆదిత్యా ఫోర్ట్ వివ్యూలో గల ఆయన ఇంటితో పాటు ఆయన బంధు వుల ఇళ్లలో సోదాలు మొదలు పెట్టారు. ఉదయం పది గంటల తరువాత మాసాబ్ ట్యాంక్లోని రెరా కార్యాలయం, తార్నాకలోని హెచ్ఎండిఎ ప్రధాన కార్యాలయం లో తనిఖీలు చేబట్టారు. శివ బాలకృష్ణ బంధువులు జంట నగరాలతో పాటు ఇతర ప్రాంతాలలో వుండగా అన్నిచోట్ల ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. మొత్త ం 14 బృందాలకు చెందిన అధికారులు 20 చోట్ల ఈ సోదాలలో పాల్గొన్నారు. సోదాలలో అనేకచోట్ల లెక్కలోలేని కోట్ల రూపాయల నగదు, అంతే మొత్తంలో బంగా రు, వెండి, వజ్రాల నగలు, స్థిర చరాస్తులు పట్టుబడ్డాయి. వీటిని ఎసిబి అధికారులు జప్తు చేశారు. ఇదే సమయంలో శివ బాలకృష్ణను ఎసిబి అధికారులు విచారిస్తున్నారు.రాత్రి పొద్దుపోయే వరకు ఈ సోదాలు జరిగాయి. దాడుల సందర్భంగా ఆయన ఇంట్లో 40 లక్షల రూపాయల నగదు లభ్యమైనట్లు తెలిసింది. దాడులు గురువారం కొనసాగే వీలుంది. కాగా శివబాలకృష్ణను అదుపులోకి తీసుకున్నట్లు ఎసిబి అధికారులు ప్రకటించారు. గురువారం కోర్టులో హాజరుపరుస్తారు.

# సిఎంకు మరింత గట్టి భద్రత

అయితే కాన్వాయ్లో కార్లన్నీ ఒకే మోడల్, ఒకే రంగులో ఉండాలని నిఘా విభాగం అధికారులు సిఎంకు విన్నవించారు. అయినప్పటికీ కొత్త కార్ల కొనుగోలుకు ఆయన విముఖత చూపుతూ వచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు చేసిన 10 ల్యాండ్ క్రూయిజర్లలో మూడింటికి బుల్లెట్ ప్రూఫింగ్ పూర్తవడంతో తాజాగా అవి సిఎం కాన్వాయ్లో చేరాయి. సిఎం రేవంత్రెడ్డి కార్ల కాన్వాయ్ను 10 నుంచి సగానికి తగిస్తూ నిర్ణయం తీసుకోగా అందులో మూడు నల్లర ంగు ల్యాండ్ క్రూయిజర్లు చేరాయి.

# కుప్పకూలిన రష్యా సైనిక విమానం

ఎవరైనా ప్రాణాలతో ఉన్నారా? అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. ప్రమాదానికి ముందు విమానం అదుపుతప్పి వేగంగా కిందికి పడిపోతున్నట్లు కనిపిస్తోంది. తర్వాత ఇది నివాసప్రాంతాల వద్ద నేలను తాకింది. దాంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఖైదీల మార్పిడిలో భాగంగా ఉక్రెయిన్ ఖైదీలను బెల్గోరాడ్ ప్రాంతానికి తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని, రష్యా అధికారులు తెలిపారు.




బుధవారం న్యూఢిల్లీలో రిపబ్లిక్ డే రిహార్సల్స్లో డిఆర్డిఎ శకటం

# భూముల మాయం ఆ 4 జిల్లాల్లోనే

క్లీయర్ అయ్యాయనే విషయాలను పరిశీలిస్తున్నది. సెక్షన్ 22ఏ కింద నిషేదిత జాబితాలో ఉన్న వీటిని రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి కాకుండా నేరుగా టీఎస్టీఎస్కానీ, లేదంటే ధరణి ఆపరేటర్లు గానీ ఎలా క్లీయరెన్స్ ఇచ్చారని లోతుగా అధ్యయనం చేసి విచారించాలని భావిస్తోంది. కీలకమైన ఈ మూడు నాలుగు జిల్లాల్లో 20వేలకుపైగా అసైన్డ్, ప్రభుత్వ భూములను తప్పుడు పత్రాలతో నకిలీ పేపర్లతో ధరణిలో క్లియరెన్స్న తెచ్చుకొని రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రికిరాత్రే నిషేధిత జాబితానుంచి భూములను తొలగించి రిజిస్ట్రేషన్లు చేయించడం, ఆ తర్వాత వీటిని విక్రయించడం వంటివి జరిగి వేల కోట్ల ఆదాయ దోపిడీ జరిగిందని నప్రభుత్వం అనుమానిస్తోంది. 14 లక్షలకుపైగా అసైన్డ్ భూముల్లో ఎన్ని చేతులు మారిపోయాయి..మరెన్ని ప్రభుత్వ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగాయని ఆరా తీస్తోంది. ప్రధానంగా శంషాబాద్, కీసర, శేరిలింగంపల్లి తదితర మండలాల్లో విలువైన ప్రభుత్వ భూములకు లెక్కలు వచ్చాయని గుర్తించారు. ఈ వ్యవహారం వెనుక గత ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తులు ఉన్నారని అధికారులు తెలిపినట్లు సమాచారం. రంగారెడ్డి జిల్లాలో అక్టోబర్, నవంబర్లలో 98 ఫైళ్లను కలెక్టర్ సంబంధం లేకుండా క్లీయర్ కావడంపై విచారణ జరుగుతోంది. ఇందులో విలువైన ప్రభుత్వ, భూదాన్ భూముల వివరాలున్నట్లు సమాచారం. తనకు తెలియకుండానే తన లాగిన్లోకి వెళ్లి క్లీయరెన్స్ ఇచ్చుకున్నారని కలెక్టరే స్వయంగా ఫిర్యాదు చేశారు. దీంతో గత కలెక్టర్ బదలీ అయ్యారు. దీనిపై సమగ్ర విచారణ జరుగుతోంది. ఇలా ఇబ్రాహీంపట్నం, హాయత్నగర్, కందుకూర్ మండాలాల్లో భూదాన భూములు 16వేల ఎకరాలపై ఆయోమయం చెలరేగుతోంది. 4800 ఎకరాలకు సంబంధించిన రికార్డులు లభ్యం కావడంలేదని సమాచారం. కందుకూరు, యాచారం పరిధిలో కూడా ఫార్మాసిటీ పేరుతో ఉన్న భూముల బదలీలు అక్రమంగా జరిగాయని అధికారులు గుర్తించారు. మహేశ్వరంలో ఫారెస్టు భూములు, శేరిలింగంపల్లిలో భూదాన్, ప్రభుత్వ, వక్ఫ్ భూములు, గోపన్పల్లి, ఖాజాగూడలలో అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

## గులాబీ పార్టీని వీడేది లేదు: ఉమ్మడి మెదక్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి24:** తాము పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఖండించారు. కెసిఆర్ నాయకత్వంలోనే పనిచేస్తామని చెప్పారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఇంటికి ఈ ఎమ్మెల్యేలు వెళ్లిన సంగతి తెలిసిందే. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి(నర్సాపూర్), కొత్త ప్రభాకర్రెడ్డి(దుబ్బాక), కె.మాణిక్రావు(జహీరాబాద్) సిఎంను కలిశారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఒకేసారి సిఎంతో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్లో బుధవారంనాడు వారు మీడియాతో మాట్లాడారు. మేం ఎవరితోనూ చర్చలు జరపలేదని, మెదక్ జిల్లా సమస్యలు వివరించేందుకే సిఎంను కలిశామన్నారు. దీనిపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఇది సరికాదు, మా ప్రతిష్టకు భంగం కలిగిస్తే పరువు నష్టం దావా వేయాల్సి ఉంటుందన్నారు. నియోజకవర్గాల సమస్యలు, అభివృద్ధి గురించి సిఎంకు చెప్పడం మా హక్కు అని,మెదక్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరామని సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు.

## మరో 2 రోజుల్లో టిఎస్పిఎస్సీ చైర్మన్,సభ్యుల నియామకం

### గవర్నర్ను కలిసిన సిఎం రేవంత్రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి24:** గవర్నర్ తమిళిసైని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క రాజ్భవన్లో బుధవారం సాయంత్రం కలిశారు. 26 జనవరి రిపబ్లిక్ వేడుకలకు ఆమెను ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పరిస్థితులను ఆమెకు వివరించినట్లు తెలుస్తోంది. టిఎస్పిఎస్సీ చైర్మన్,సభ్యుల నియామకంపై కూడా వీరు గవర్నర్తో చర్చించినట్లు తెలుస్తోంది. ఇందుకు గవర్నర్ కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. మరో రెండు రోజుల్లో ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం ఉంది. మాజీ డిజిపి మహేందర్రెడ్డి(రిటైర్డ్ ఐపిఎస్)కి టిఎస్పిఎస్సీ చైర్మన్ పదవిని ఖరారు చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్లో కూడా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్గా ఐపిఎస్ అధికారినే నియాకమం చేశారు.

# మెహదీపట్నంలో స్కైవాక్కు గ్రీన్సిగ్నల్

దృష్టి పెట్టారు. జనవరి 5వ తేదీన ఢీల్లీకి వెళ్లినప్పుడు ప్రత్యేకంగా రక్షణ శాఖ మంత్రిని కలిశారు. అక్కడున్న రక్షణ శాఖ భూములను తమకు బదిలీ చేయాల్సి న అవసరాన్ని వివరించటంతో మంత్రి సానుకూలంగా స్పందించారు. అక్కడున్న డిఫెన్స్ జోన్కు ఇబ్బంది లేకుండా కేంద్ర ప్రభుత్వం సూచించిన మార్పులకు అనుగుణంగా స్కై వే డిజైన్లో సిఎం పలు మార్పులు చేయించారు. సవరించిన కొత్త ప్రతిపాదనలను ఇటీవలే కేంద్రానికి పంపించారు. స్కైవే నిర్మాణానికి అవసరమైన మేరకు భూముల కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం బుధవారం ఆమోదం తెలిపింది. మొత్తం 3380 చదరపు గజాల స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించనుంది. బదిలీ చేసిన భూములకు బదులుగా కేంద్రం డిఫెన్స్ విభాగానికి రూ.15.15 కోట్ల విలువైన మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుంది. మరి కొంత స్థలానికి పదేండ్ల పాటు లైసెన్స్ రుసుం చెల్లించాలనే నిబంధన విధించింది. నాలుగు వారాల్లోనే ఈ భూములను అప్పగించేందుకు కేంద్ర రక్షణ శాఖ అంగీకరించింది. దీంతో మెహదీపట్నం స్కై వాక్ పనులకున్న ప్రధాన అడ్డంకి తొలిగిపోయింది. ముంబాయి హైవేలో అత్యంత కీలకమైన రైతు బజార్ జంక్షన్లో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించనుంది. వీలైనంత వేగంగా ఈ స్కైవే నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:24/01/24

DAY - SINGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 294972
2nd Prize Rs.7000/- 32840
3rd Prize Rs.3500/-
10761 25019 51959 51962 55842
60194 80594 86232 94785 98565
4th Prize Rs.200/-
0640 1367 2071 2794 4323 4568 5698
6485 6543 9027
5th Prize Rs.100/-
0152 1687 1826 3436 4214 4805 4866
6863 6988 9491
6th Prize Rs.50/-
0076 1295 2215 3544 5302 7366 9100
0083 1298 2444 3710 5353 7597 9132
0087 1325 2453 3791 5713 7815 9143
0147 1378 2478 3830 5928 7905 9208
0229 1411 2520 3967 5975 8107 9309
0271 1431 2559 3984 6009 8142 9360
0755 1452 2599 4489 6055 8225 9457
0809 1513 2771 4624 6217 8226 9684
0826 1602 2778 4679 6339 8242 9895
0854 1794 2801 4800 6492 8356 9994
0872 1951 2941 4826 6512 8437
1001 2047 3093 4858 6585 8546
1148 2159 3165 5193 6606 8618
1281 2198 3434 5206 7185 8622
1282 2203 3529 5298 7336 8900

DAY - KUIL SERIES Dr No:223
1st Prize Rs.100000/- 963856
2nd Prize Rs.7000/- 34904
3rd Prize Rs.3500/-
09135 09626 21864 41239 47288
49531 60888 65350 66586 96031
4th Prize Rs.200/-
0866 4848 6354 6522 7208 7298 7870
8807 9336 9868
5th Prize Rs.100/-
1281 2158 2507 4276 4954 7052 7388
8326 8380 8874
6th Prize Rs.50/-
0028 1057 2683 5097 6201 7963 9520
0070 1086 2714 5121 6323 8061 9552
0197 1308 2859 5151 6422 8113 9558
0336 1419 2995 5166 6458 8289 9599
0353 1602 3283 5333 6549 8444 9686
0416 1609 3348 5387 6626 8542 9728
0474 1674 3512 5540 6884 8543 9799
0492 1678 3701 5552 7233 8650 9916
0524 1762 3707 5582 7270 8886 9931
0610 1896 4219 5618 7490 9118 9959
0688 1913 4265 5801 7735 9142
0689 2155 4482 6039 7776 9184
0748 2391 4489 6056 7787 9421
0997 2474 4854 6104 7837 9462
1016 2622 4885 6186 7878 9504

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:24/01/24

DAY - ROSA SERIES Dr No:223
1st Prize Rs.100000/- 651177
2nd Prize Rs.7000/- 03683
3rd Prize Rs.3500/-
02200 03739 12703 13630 47068
63301 68038 71503 78002 99056
4th Prize Rs.200/-
0875 0961 2426 6658 7229 8387 8706
8890 8989 9283
5th Prize Rs.100/-
0470 1889 2284 4241 4396 5062 5277
6549 8530 9441
6th Prize Rs.50/-
0055 1624 2927 4618 6071 7729 9102
0109 1798 3068 4633 6102 7812 9107
0151 2049 3142 4852 6338 7887 9201
0203 2085 3280 4888 6396 7920 9263
0242 2189 3488 5064 6417 7975 9417
0707 2253 3505 5352 6636 8032 9503
0785 2329 3607 5404 6882 8122 9575
0793 2359 3658 5434 6908 8155 9634
0974 2489 3820 5563 7152 8328 9661
1099 2505 3933 5710 7187 8573 9741
1212 2520 4079 5759 7349 8686
1446 2581 4213 5919 7366 8728
1456 2583 4319 5936 7374 8772
1467 2588 4326 5950 7576 8925
1504 2842 4400 5988 7634 8938

DAY - DEAR SERIES Dr No:223
1st Prize Rs.100000/- 469647
2nd Prize Rs.7000/- 92803
3rd Prize Rs.3500/-
07434 38155 38635 41038 48973
54405 61444 62027 71186 86449
4th Prize Rs.200/-
0404 2938 4232 4915 5109 5340 6560
6796 8018 8267
5th Prize Rs.100/-
1191 1425 3128 3832 4122 4812 7555
8777 8897 9993
6th Prize Rs.50/-
0093 1236 2179 3992 5311 6735 8788
0137 1373 2207 4149 5432 6994 8901
0160 1407 2268 4359 5522 7011 8923
0228 1424 2275 4446 5575 7191 8972
0301 1498 2306 4589 5576 7212 9223
0446 1501 2411 4698 5809 7231 9411
0476 1583 2498 4772 6121 7273 9452
0534 1642 2654 4918 6181 7291 9553
0571 1662 2714 4921 6255 7449 9643
0924 1786 2838 4940 6357 7473 9717
0967 1789 3008 4953 6402 7501
0978 1891 3264 5071 6467 7624
1084 1901 3337 5078 6552 7659
1141 2050 3541 5111 6555 8096
1196 2125 3853 5215 6710 8481

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:24/01/24

DAY - THANGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 867321
2nd Prize Rs.7000/- 15781
3rd Prize Rs.3500/-
21079 38604 38847 49935 62925
65481 67669 89686 97216 99128
4th Prize Rs.200/-
0351 2454 3264 3273 4475 4906 5175
5981 8976 9571
5th Prize Rs.100/-
0418 2522 2781 4435 4979 5706 6740
8091 8329 8421
6th Prize Rs.50/-
0099 1216 2585 4399 5867 7769 8981
0252 1291 2597 4423 6004 7839 9162
0392 1485 2658 4445 6009 7872 9196
0409 1512 2780 4491 6034 7917 9282
0554 1622 2803 4588 6116 8071 9439
0594 1639 3086 4668 6156 8212 9529
0620 1743 3239 4720 6175 8237 9615
0667 1787 3544 4868 6378 8419 9677
0849 1811 3641 5031 6401 8634 9825
0910 2028 3891 5401 6479 8639 9970
0947 2058 3895 5502 6488 8678
0975 2060 4169 5511 6572 8769
0993 2147 4320 5530 7130 8854
1072 2548 4347 5712 7426 8965
1089 2571 4384 5764 7718 8972

DAY - VAIRAM SERIES Dr No:82
1st Prize Rs.50000/- 126117
2nd Prize Rs.7000/- 41708
3rd Prize Rs.3500/-
06945 20366 24791 28512 57640
60479 65805 73073 95986 96574
4th Prize Rs.200/-
0189 0800 2207 2706 4026 4358 4548
6464 7379 7990
5th Prize Rs.100/-
0148 0238 3621 6528 6745 7007 7772
9230 9263 9995
6th Prize Rs.50/-
0247 1960 3876 5371 6731 7726 8937
0351 2075 4038 5645 6770 7774 9021
0522 2089 4092 5702 6779 7776 9305
1049 2134 4115 5751 6901 7817 9477
1072 2258 4286 5773 6953 7855 9562
1125 2505 4360 5793 7102 7892 9636
1178 2512 4574 5876 7114 7971 9705
1188 2779 4614 5960 7171 8037 9722
1226 2830 4672 5988 7326 8207 9897
1300 2911 4704 5998 7380 8251 9951
1308 2994 4934 6046 7436 8257
1539 3025 4989 6258 7643 8580
1819 3152 5112 6263 7651 8648
1900 3418 5182 6379 7675 8673
1947 3860 5315 6639 7676 8840

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:24/01/24

DAY - NALLANERAM SERIES Dr No:223
1st Prize Rs.50000/- 335282
2nd Prize Rs.7000/- 50602
3rd Prize Rs.3500/-
22792 28315 30490 38817 57658
59121 62706 65445 76484 78485
4th Prize Rs.200/-
0353 1644 2913 4355 5756 6437 7908
8322 8365 8691
5th Prize Rs.100/-
0152 0839 1025 1431 5517 5816 5965
6132 6512 9938
6th Prize Rs.50/-
0205 2075 2981 4440 6478 7997 9324
0240 2104 3041 4484 6558 8249 9342
0479 2114 3136 4491 6588 8379 9628
0634 2197 3140 4512 6831 8447 9643
0796 2240 3230 4522 6868 8511 9648
0993 2252 3311 4696 7011 8519 9694
1028 2320 3340 4745 7231 8582 9719
1112 2327 3636 5138 7484 8656 9751
1147 2485 3667 5376 7687 8940 9867
1273 2642 3722 5443 7701 8973 9887
1407 2682 3847 5660 7729 9066
1805 2685 3910 6096 7787 9119
1860 2709 3928 6216 7927 9129
2044 2716 4317 6268 7948 9132
2058 2944 4333 6303 7954 9176

DAY - MANI SERIES Dr No:82
1st Prize Rs.50000/- 583731
2nd Prize Rs.7000/- 28817
3rd Prize Rs.3500/-
12661 24958 28045 46282 47863
51101 54656 74472 83653 87469
4th Prize Rs.200/-
0848 1897 2098 6043 6386 6714 8507
9213 9454 9570
5th Prize Rs.100/-
1452 1966 4375 4880 5052 7080 8049
8154 8574 9485
6th Prize Rs.50/-
0054 1467 2753 4602 6190 8283 9135
0253 1608 2955 4741 6192 8295 9214
0342 1723 3138 4754 6274 8316 9288
0386 1758 3188 4783 6339 8363 9437
0536 1797 3226 4962 6364 8430 9531
0643 1863 3304 5104 6559 8477 9543
0713 1956 3310 5387 6658 8519 9784
0787 2291 3363 5578 6685 8592 9830
0890 2304 3785 5742 6710 8612 9853
1025 2327 3830 5849 6907 8632 9904
1064 2475 4367 5903 6951 8707
1065 2497 4462 5907 7793 8793
1167 2617 4515 5937 7831 8815
1168 2632 4521 5999 7924 8846
1433 2639 4585 6163 8279 8926

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:24/01/24

DAY - KUMARAN SERIES Dr No:223
1st Prize Rs.50000/- 155180
2nd Prize Rs.7000/- 25571
3rd Prize Rs.3500/-
18689 24192 26750 43327 53333
91143 93936 94183 95980 97645
4th Prize Rs.200/-
2254 2410 3226 4727 4817 4857 4887
7304 8479 9445
5th Prize Rs.100/-
0726 0753 2038 4859 4955 6010 6379
7319 9008 9851
6th Prize Rs.50/-
0235 1829 3131 4429 6107 8009 9357
0306 1880 3416 4553 6167 8036 9440
0594 2013 3520 4580 6329 8199 9482
0700 2087 3552 4835 6619 8246 9541
0968 2148 3691 4928 6785 8362 9621
0974 2198 3827 5044 6802 8388 9694
1110 2226 3976 5427 6823 8441 9753
1114 2435 3992 5523 7088 8454 9774
1188 2488 4055 5565 7179 8518 9879
1208 2494 4100 5636 7226 8739 9915
1229 2670 4136 5686 7545 8891
1265 2703 4343 5703 7677 9062
1404 2861 4349 5785 7721 9081
1601 2923 4391 5799 7950 9084
1640 3049 4406 6086 8008 9286

DAY - VISHNU SERIES Dr No:223
1st Prize Rs.50000/- 237343
2nd Prize Rs.7000/- 65622
3rd Prize Rs.3500/-
03376 05232 13920 18318 19202
25700 39226 63923 72267 96066
4th Prize Rs.200/-
0251 1631 2249 2672 3326 3494 5814
6166 6332 8113
5th Prize Rs.100/-
1909 2947 4005 4623 5624 6446 6893
8291 8380 9384
6th Prize Rs.50/-
0189 1544 2801 4443 5608 6872 8532
0301 1606 2880 4521 5639 7052 8746
0489 1820 3169 4572 5647 7216 8994
0555 1879 3252 4629 5657 7356 9356
0606 2181 3391 4720 5754 7529 9664
0717 2213 3499 4789 6038 7714 9737
0774 2234 3595 4932 6161 7981 9818
0828 2279 3770 5070 6262 8037 9898
0883 2282 3868 5142 6427 8094 9911
0906 2341 4149 5143 6461 8143 9942
0913 2421 4169 5182 6601 8206
0996 2536 4306 5304 6612 8310
1119 2548 4340 5394 6629 8356
1147 2729 4361 5459 6700 8393
1423 2773 4437 5583 6750 8492

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:24/01/24

SWARNALAXMI SERIES Dr No:223
1st Prize Rs.50000/- 638896
2nd Prize Rs.7000/- 84433
3rd Prize Rs.3500/-
16236 27865 38217 49645 51413
62122 73206 73983 84980 95885
4th Prize Rs.200/-
1307 1801 2345 2585 2834 4291 5346
7070 7838 8393
5th Prize Rs.100/-
0788 1023 1121 5598 7832 8644 8792
9274 9398 9962
6th Prize Rs.50/-
0128 1933 3446 4795 6149 7659 9100
0315 2041 3566 4828 6191 7942 9190
0341 2082 3587 4874 6241 7975 9236
0418 2197 3889 4997 6379 8255 9239
0540 2281 3914 5015 6412 8261 9334
0738 2300 3919 5107 6632 8287 9350
0836 2675 3963 5210 6984 8401 9501
0844 2687 4109 5248 7013 8719 9712
1200 2849 4173 5488 7022 8752 9741
1299 2883 4314 5592 7171 8773 9933
1414 2964 4414 5610 7272 8839
1671 3039 4437 5834 7281 8856
1795 3070 4479 5895 7298 9012
1815 3148 4515 5931 7311 9014
1846 3423 4682 6045 7608 9077

DAY - LION SERIES Dr No:82
1st Prize Rs.50000/- 237191
2nd Prize Rs.7000/- 26604
3rd Prize Rs.3500/-
15484 26926 37988 48714 59630
61777 72968 83767 83984 94300
4th Prize Rs.200/-
0267 2545 3661 4352 4722 6418 6474
6821 7103 7362
5th Prize Rs.100/-
0924 0933 1686 4226 4558 4914 5565
8577 8977 9986
6th Prize Rs.50/-
0095 1130 2302 3565 5248 7037 9095
0097 1163 2487 3673 5355 7105 9105
0119 1324 2558 3843 5448 7118 9266
0121 1450 2601 3846 5668 7148 9320
0154 1461 2698 3867 5724 7600 9432
0195 1583 2753 3876 5752 7822 9473
0279 1617 2854 3983 6020 8013 9750
0404 1630 2888 4176 6116 8057 9823
0467 1635 2966 4260 6299 8118 9936
0653 1682 3016 4274 6333 8212 9984
0705 1928 3042 4407 6348 8739
0736 1995 3105 4723 6721 8803
0798 2022 3226 4852 6726 8896
1023 2205 3484 4933 6904 8916
1062 2287 3495 4938 7003 8933

## వారం - వర్జ్యం

తేది : 25-01-2024, గురువారం,
శ్రీ శోభకృత నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
పౌర్ణమి రా.11.24, పునర్వసు ఉ.8.16
వ.సా.5.00-6.44, దు.ఉ.10.35-11.20
2) మ.3.05-3.50, (శ్రవణ కార్తె
శుభసమయం ఉ.7.45-8.30,
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వారఫలం

**మేషం :** వృత్తి, ఉద్యోగాల పరంగా అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు. దుర్వ్యసనాలకు దూరంగా ఉంటారు.

**వృషభం :** అధిక ధనవ్యయాన్ని కలిగి ఉంటారు. మీ భావజాలంలో మార్పులు చోటు చేసుకుంటాయి.

**మిథునం :** చిరు పరిచయాలు మరింతగా బలపడతాయి. చిరునవ్వును చెరగనివ్వరు.

**కర్కాటకం :** కొత్త వర్గం ఆత్మీయ వర్గంగా పరిణమిస్తుంది. ఆర్థికంగా మెరుగైన ఫలితాలను సాధిస్తారు.

**సింహం :** అభిరుచి కలిగిన పనులను పూర్తి చేయగలుగుతారు. ఋణాలు లభిస్తాయి. ధనలాభం.

**కన్య :** శక్తి సామర్థ్యాలు, పట్టుదల, ఓర్పుసహనం కలిగి ఉంటారు. పొగడ్తలకు ఏమాత్రం లొంగరు.

**తుల :** ఇతరుల నుండి సలహాలను ఎక్కువగా తీసుకుంటారు. సొంత నిర్ణయాలలో అపజయం చేస్తారు.

**వృశ్చికం :** స్థిరాస్తి విషయమై అధికంగా శ్రద్ధ చోటు చేసుకుంటుంది. ధైర్యవంతులు.

**ధనుస్సు :** దైనందిన కార్యక్రమాలలో హడావుడిగా కాలాన్ని గడుపుతారు.

**మకరం :** జీవితం ఒకే చట్రంలో సాగుతున్నట్లుగా భావిస్తారు. కొత్తదనం కోరుకుంటారు.

**కుంభం :** అనుకున్న విధంగా కాకపోయినా పనులను కొంతవరకు పూర్తి చేయగలుగుతారు.

**మీనం :** బంధుమిత్రులను కలుసుకుంటారు. సేవాశ్రమాలను సందర్శిస్తారు. వస్తు కొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సమరానికి సై

ఖర్గే హాజరవుతారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి మంగళవారం జూబ్లిహిల్స్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్కుమార్గౌడ్తో ఏర్పాట్ల వివరాలపై సమీక్ష చేశారు. 25 మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదుగంటల వరకు సమావేశం జరుగుతుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బూత్లెవల్ ఏజెంట్లు క్రియాశీలంగా పనిచేశారని ఆయన ఈ సందర్భంగా కితాబు ఇచ్చారు. రాష్ట్రంలో జరుగబోయే పార్లమెంట్ఎన్నికలలో కూడా అదే విధానం ప్రదర్శించాలని ముఖ్యమంత్రి కోరారు. ఖర్గే బూత్లెవల్ ఏజెంట్లకు దిశను నిర్దేశిస్తారని తెలిపారు. ముఖ్యంగా బూత్ లెవల్ ఏజెంట్ల అభిప్రాయాలను కూడా ఏఐసిసి అధ్యక్షుడు తెలుసుకుంటారు. బూత్ లెవల్ ఏజెంట్లతో కూడా ఆయన మాట్లాడుతారని తెలిసింది.తెలంగాణ శాసనసభ ఎన్నికలలో వచ్చిన ఫలితాలకంటే మెరుగైన ఫలితాలు సంపాదించాలనే సంకల్పంతో ఈ సమావేశం ఇక్కడ జరుపుతున్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుంచి బూత్ లెవల్ కార్యకర్తలను తరలించేందుకు ఆయా శాసనసభ్యులకు బాధ్యతలు కూడా ఇచ్చారు. శాసనసభ్యులు లేని చోట ఇంచార్జీలకు ఇచ్చారు.

## బడ్జెట్లో 20%కోత!

దీంతోపాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి 31వ తేదీ వరకూ అన్ని శాఖలు చేయనున్న వ్యయాన్ని 30 నుండి 50 శాతం వరకూ తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లోనే ప్రస్తుత 2023-24 అంచనా బడ్జెట్ను సవరించిన అంచనా బడ్జెట్ పరిమాణాన్ని న20 శాతం తగ్గించనున్నట్లు తెలుస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో కేసీఆర్ ప్రభుత్వం 2 లక్షల 90 వేల కోట్ల రూపాయలతో భారీ బడ్జెట్ను ప్రవేశపెట్టింది. ఇందులో రెవెన్యూ ఆదాయాన్ని 1 లక్షల 16 వేల కోట్ల రూపాయలకు పైగా అంచనా వేశారు. ఇందులో నవంబరు నెలఖరు వరకూ 1 లక్షా 11 వేల కోట్ల రూపాయలకు పైగా ఆదాయం సమకూరింది. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రెవెన్యూ ఆదాయం 1 లక్షా 80 వేల కోట్ల రూపాయలు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. వ్యయానికి వస్తే నవంబరు నెలాఖరు వరకూ 1 లక్షా 44 వేల కోట్ల రూపాయలకు పైగా ఉంది. తాజాగా ఆర్థిక నియంత్రణ చేపట్టిన నేపథ్యంలో మొత్తం బడ్జెట్ పరిమాణం 20 శాతం తగ్గేలా ఆర్థిక శాఖ చర్యలు చేపట్టింది. మరోపక్క ఎఫ్ఆర్బిఎం పరిమితులు, మార్కెట్ రుణాలు, బడ్జేటేతర రుణాలపై ఆంక్షల నేపథ్యంలో రాష్ట్ర ఖజానాకు దాదాపు 40 వేల కోట్ల రూపాయలకు పైగా లోటును ఎదుర్కొంటోంది. ప్రస్తుత ఏడాది దాదాపు 44 వేలకోట్ల రూపాయల మేర లోటు వచ్చే అవకాశాలు ఉండటంతో వీటన్నింటి దృష్ట్యా ఆర్థిక నియంత్రణ తప్పనిసరిగా అమలు చేయాలని ఆయా శాఖలకు ఆర్థిక శాఖ దిశా నిర్దేశం చేసింది. వ్యవసాయ, సంక్షేమ, ఇరిగేషన్ వంటి ప్రాధాన్యతా రంగాలకు మినహాయించి, మిగిలిన శాఖల్లో కేటాయింపుల విషయంలో ఆచితూచి వ్యవహరించాల్సిన పరిస్థితి తప్పదం లేదని ఈ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక శాఖ అధికారులు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ప్రొటోకాల్, అభివృద్ధి ఇప్పుడు గుర్తుకు వచ్చిందా!

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు ప్రోద్బలంతోనే నలుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిఎంను కలిశారు: రఘునందన రావు



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే,రఘునందన్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రోద్బలంతోనే బిఆర్ఎస్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు సిఎం రేవంత్‌ను కలిశారని మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు రఘునందన్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మెదక్ ఎంపి స్థానం నుంచి కవిత పోటీ చేస్తానని మాజీ సిఎం కెసిఆర్‌పై ఒత్తిడి తేస్తుండడంతో జీర్ణించుకోలేని హరీష్‌రావు మెదక్ ఉమ్మడి జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలను సిఎం రేవంత్‌రెడ్డికి కలి పించారని ఆరోపించారు. మాజీ మంత్రి హరీష్ రావుకు తెలియకుండా నలుగురు ఎమ్మెల్యేలు సిఎంను కలిశారా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాత్రం ప్రోటోకాల్, అభివృద్ధి విషయంలో కలిశామే తప్ప ఎవరి ప్రోద్బలంలేదని తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ప్రొటోకాల్ ఇప్పుడు గుర్తుకు వచ్చిం దని అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పాటిం చలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నంత కాలం రాష్ట్ర రాజకీయాలను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. అధికారం కోల్పోగానే బిఆర్ఎస్ నాయకులు అగమాగమవుతున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలే బిఆర్ఎస్ పాలనఒద్దని గుణపాఠం చెప్పినా వారిలో మార్పు రావడం లేదన్నారు. కెసిఆర్ కుటుంబం నుంచి ఐదుగురు ఎంపిగా పోటీచేసి గెలిస్తే రాజకీయల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని పేర్కొన్నారు. బిఆర్ఎస్‌కు పార్లమెంటు ఎన్నకల్లో ఓటువేస్తే హుస్సేన్‌సాగర్, మూసినది, కోమటిచెరువులో వేసినట్లే అవుతుందన్నారు. రాష్ట్రంలో బిజెపి 16 ఎంపి స్థానాలను గెలుచుకుం టుందన్నారు. అధిష్టానం అదేశిస్తే మెదక్ ఎంపిగా పోటీ చేస్తానని తెలిపారు. అంతకు ముందు జిల్లా బిజెపి నూతన అధ్యక్షులుగా గంగాడి మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా మోహ న్‌రెడ్డిని శాలువాలతో పార్టీ శ్రేణులు సత్క రిం చాయి. సమావేశంలో పార్టీ నాయకులు శ్రీకాం త్‌రెడ్డి, విద్యాసాగర్, రామచంద్రారెడ్డి, రామ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# నెగ్గిన అవిశ్వాసం.. కోస్గి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా సంగీత ?

## కాంగ్రెస్ ఖాతాలోకి మున్సిపల్ పీఠం..

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 24, ప్రభాతవార్త :** కోస్గి మున్సిపల్ పీఠం ఎట్టకేలకు కాంగ్రెస్ ఖాతాలోకి చేరుకున్నది..నారాయణపేట జిల్లా కోస్గి మున్సిపల్ చైర్ పర్సన్ శిరీషపై అవిశ్వాసం నెగ్గింది. వివరాల్లోకి వెళ్తే.. కోస్గి మున్సిపాలిటీలో మొత్తం 16 కౌన్సిలర్లు ఉన్నారు. అయితే ఇప్పటికే ఒకరు మరణించగా మరోకరు కౌన్సిలర్‌గా డిస్ క్వాలిఫై అయ్యారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మున్సిపల్ పీఠాల్లో నెలకొన్న అసమ్మతి తారా స్థాయికి చేరుతున్నది. ఇందులో భాగంగా కోస్గి మున్సిపాలిటీలోని 8మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో అవిశ్వాసానికి అనుమతి కోరిన కౌన్సిలర్లు కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఆర్డీవో రామచంద్ర ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత నడుమ అవిశ్వాసం ప్రవేశ పెట్టగా మొత్తం 14 మందికి గానూ 11 మంది హాజరై అవిశ్వాసానికి మద్దతు పలికారు. దీంతో నాలుగేండ్లుగా అధికారంలో ఉన్న చైర్‌పర్సన్ శిరీష తన చైర్‌పర్సన్ నుంచి వైదొలగనున్నారు. ఆమె స్థానంలో సంగీత మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎంపిక కాన్నుట్లు సమాచారం.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండర్ ప్రకటన
నిట్ నెం. DB/BNG/10/2023-24/1
తేది: 23.01.2024
పని 1 నం: యాదాద్రి భువనగిరి వద్ద SE కార్యాయానికి మరమ్మతులు. ECV:- రూ.12.00 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ దాఖలు : 23.01.2024 నుండి 31.01.2024 మ.3.30గం. వరకు. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 31.01.2024 మ.3.30గం. ప్రైస్ బిడ్ తెరచు తేది: 31.01.2024 సా.4.00గం. తదుపరి వివరాలు www.tender.telangana.gov.in.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లా (R&B) అధికారి, యాదాద్రి భువనగిరి.
DIPR.No. 2532-DP/CL/Advt/1/2023-24
తేది: 24.01.2024


# టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## దేవాలయ ఖాళీ భూముల్లో కాటేజీల నిర్మాణం

## బడ్జెట్ అంచనాల ముందస్తు సమీక్షా సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలో టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు దేవాలయ ఖాళీ భూముల్లో ఆలయ సందర్శకుల సౌకర్యార్థం కాటేజీలు నిర్మించే విధంగా కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ సచివాల యంలో భట్టి అధ్యక్షతన దేవాదాయ, పర్యావ రణ, అటవీ శాఖలకు సంబంధించి బడ్జెట్ అంచనాల ముందస్తు సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, దేవాదయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, పర్యావరణ అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్ తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఎన్నో ప్రముఖ దేవాలయాలు, ప్రార్థనాలయా లున్న తెలంగాణలో టెంపుల్ టూరిజం అభివృద్ధికి విస్తృత అవకాశం ఉందన్నారు. పెద్దగా ఆదాయం లేని దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకాన్ని అందించే పథకాన్ని మరింత సరళతరం చేయా లనీ సూచించారు. ప్రధానంగా అటవీ శాఖతో కలిసి టెంపుల్ టూరిజాన్ని, ఎకో టూరిజంతో కలిసి టూరిస్ట్ సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాల న్నారు. నాగోబా, మేడారం లాంటి గిరిజన జాతర లకు సంబంధించి దేశ విదేశీ పర్యాటకులను ఆహ్వానించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న దేవుడి మాన్యాల పరిరక్షణ, అన్యాంక్రాం తమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవ డానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలి పారు. తిరుమల శ్రీవారిని తెలంగాణకు చెందిన భక్తులు అత్యధికంగా సందర్శిస్తూ గణనీయమైన ఆర్థిక వనరులు సమకూరుస్తున్నందున తెలంగాణ భక్తులకు తిరుమలలో ప్రాధాన్యత ఇచ్చే విధంగా చూడాలని డిప్యూటీ సీఎంను కోరారు. దేవాదాయ,అటవీశాఖలకు సంబంధించి ప్రతిపా దిత బడ్జెట్ నిధులను ఉదారంగా కేటాయించాలని ఈ సం దర్భంగా మంత్రి కొండా డిప్యూటీ సీఎంకు విజ్ఞప్తి చేశారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

## సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి కెటీఆర్



కరీంనగర్, ప్రభాతవార్త: కరీంనగర్ సింహగర్జనతో తెలంగాణ ఉద్యమానికి పునాది వేయడం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి మండలం రేకుర్తిలో ఉన్న ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాదను కున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిం దన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ రాష్ట్రం సాధించామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ ఏ విధంగా వ్యవహరించాలో, దుష్ప్రచారాలను ఏ విధంగా తిప్పి కొట్టాలో అన్నటువంటి అనేక విషయాలపై ఆయన చర్చించి, దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్ర మంలో జడ్పీ చైర్ పర్సన్ విజయ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవి శంకర్, సతీష్ బాబు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని కూల్చడం ఎవరి తరం కాదు

## -64 మంది ఎమ్మెల్యేలు ఒక్క తాటిపై ఉన్నారు, కరీంనగర్ లాంటి నగరాలలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తాం

## -దావోస్ పెట్టుబడులపై బీఆర్ఎస్ నాయకుల మాటలు అర్థరహితం: ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** జిల్లా కేంద్రాల్లో ఐటీ టవర్ నిర్మించినా అనుకున్న మేరకు సాఫ్ట్వేర్ కంపెనీలు ఎందుకు రావడంలో అధ్యయనం చేసి ప్రోత్సహించేందుకు తగు చర్యలు తీసుకుంటానని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఐటీ టవర్లు నిర్మించినంత మాత్రాన ఐటీ వృద్ధి జరగదని, వాటిని బలోపేతం చేసేందుకు యత్నిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఐటీ రంగం హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాలకు మాత్రమే పరిమితం కాకూడదని, త్రీ టౌన్ పట్టణాలకు కూడా విస్తరించి అక్కడ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భాజపా భారాసలు తమ ఉనికి కాపాడుకోవడానికి ఆరాటపడుతున్నాయని, పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి ధర్మపురి వెళ్తున్న క్రమంలో కరీంనగర్‌లో కొంతసేపు ఆగి మీడియాతో మాట్లాడారు. కేవలం మేనిఫెస్టో ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు అవుతున్నాయని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై మాత్రమే సమీక్ష జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాల్లో మంచి విషయాలను తప్పకుండా పరిగణలోకి తీసుకుంటామన్నారు. మేడిగడ్డ నాణ్యత ప్రమాణాల విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలియడమే కాకుండా దానికి సంబంధించిన నివేదికను కూడా ప్రభుత్వం రూపొందిస్తుందని అన్నారు. కరీంనగర్‌లో ఐటీ కరీంనగర్‌ను బలోపేతం చేసేందుకు హెచ్‌సిఎల్ లాంటి పెద్ద సంస్థలను ఆహ్వానిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం అని, ఎవరో కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదని, ప్రజలు మాకు ఎన్ని రోజులు అవకాశమిస్తే అన్ని రోజులు అధికారంలో ఉంటామన్నారు. గత ప్రభుత్వాలు చేసిన మంచిని కొనసాగిస్తామని, దావోస్‌లో వచ్చిన పెట్టుబడులపై బీఆర్ఎస్ వ్యాఖ్యలు అర్థరహితమని శ్రీధర్‌బాబు విమర్శించారు. ప్రజా శ్రేయస్సు కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కొన్ని పనులను కొనసాగిస్తుంటాయి. అలాగని ఆ పని మేమే చేశామని బీఆర్ఎస్ చెప్పుకుంటే అవివేకమౌతుందని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

బైపాస్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శాలువాలు పూలమాలలతో శ్రీధర్ బాబును సత్కరించారు.




భారత ఎన్నికల సంఘం
మరియు
ప్రధాన ఎన్నికల అధికారి, తెలంగాణ
VOTE FOR VIBRANT DEMOCRACY
V.O.T.E
VIGILANT · OBSERVANT · TRUTHFUL · ELECTOR
14వ జాతీయ ఓటర్ల దినోత్సవం
25 జనవరి, 2024
ఓటర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు
ఓటును మించి ఏమీ లేదు నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను
NVD2024
ముఖ్య అతిథి
డా|| (శ్రీమతి) తమిళిసై సౌందరరాజన్
గౌ|| గవర్నర్, తెలంగాణ
గౌరవ అతిథి
శ్రీ సి.పార్థ సారథి, ఐ.ఎ.ఎస్ (రిటైర్డ్)
గౌ|| రాష్ట్ర ఎన్నికల కమీషనర్
శ్రీమతి ఎ. శాంతి కుమారి, ఐ.ఎ.ఎస్
చీఫ్ సెక్రటరీ, తెలంగాణ
కార్యక్రమ వివరాలు:
జె.ఎన్. ఆడిటోరియం, జెఎన్‌టియు
కూకట్‌పల్లి, హైదరాబాద్
ఉ|| 9:00 గం|ల నుండి
• బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డులు
• ఓట్-కాఫీ టేబుల్ బుక్ గౌ|| గవర్నర్ గారిచే రిలీజ్
• రాష్ట్ర మరియు జిల్లా విజేతలకు బహుమతులు మరియు అవార్డుల పంపిణీ
QR కోడ్ స్కాన్ చేసి ఓటరు ప్రతిజ్ఞ చేయండి
ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ఓటరు ప్రతిజ్ఞతో భాగస్వామ్యులుకండి
ఈ QR కోడ్ స్కాన్ చేయడం ద్వారా మరియు #VoteForSureని ఉపయోగించి మీ సోషల్ మీడియా హ్యాండిల్స్ భాగస్వామ్యం చేయండి
వేడుకలు 12 లక్షల పోలింగ్ కేంద్రాల్లో
ఓటును మించి ఏమీ లేదు
నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను
Follow us on: CEOTelangana CEO_Telangana CEOTelangana ChiefElectoralOfficerTelangana
For Details: Voters.eci.gov.in / or Call 1950 or Download Voter Helpline App


# రైల్వే కార్మిక కుటుంబాల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

## 20 కోట్ల నిధులతో కాజీపేట స్టేషన్ అభివృద్ధి పనులు

## అమృత్‌భారత పనులను పరిశీలించిన రైల్వే జీఎం

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** రైల్వే కార్మికుల కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు వారి సంక్షేమానికి పలు కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని కాజీపేట రైల్వే స్టేషన్‌ను 20 కోట్ల రూపాయల నిధులతో అమృతభారత్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. బుదవారం కాజీపేట రైల్వే స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన వైద్యశాలలో జీఎం ప్రారంభించారు. అనంతరం కాజీపేట స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేనేజర్ అరుణ్‌కుమార్ జేయిన్ మాట్లాడుతూ దక్షిణమధ్య రైల్వే స్టేషన్లలో కాజీపేట జంక్షన్ మొదటి స్థానంలో ఉందని అనేక మంది కార్మికులు ఇక్కడ పనిచేస్తున్నారని వారి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం వైద్యశాలను కాజీపేటలో నిర్మించిందని జీఎం అన్నారు. రైల్వే స్టేషన్‌ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడం కోసం పలు చర్యలు చేపడుతున్నట్లు జీఎం అన్నారు. అనేక రక్షాలతో పాటు వివిధ దేశాలకు పోవుటకు కాజీపేట రైల్వేజంక్షన్ ఒక కూడలి అని పలు ప్రాంతాల రైళ్లు ఇక్కడి నుండి పాస్ అవుతాయని కాజీపేటకు ఒక చారిత్రాత్మకమైన ప్రాధాన్యత ఉందని దీని అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని జీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, కాజీపేట పోలీస్ అధికారులు, రైల్వే కార్మికులు వారి కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.




భారత్ డైనమిక్స్ లిమిటెడ్
भारत डायनामिक्स लिमिटेड
सीआईएन नंबर /CIN No: L24292TG1970G01001353
(भारत सरकार का एक उद्यम, रक्षा मंत्रालय)(రక్షణ మంత్రిత్వశాఖ యొక్క భారత ప్రభుత్వ సంస్థ)
पंजीकृत कार्यालय: कंचनबाग, हैदराबाद - 500058 నమోదిత కార్యాలయం : కంచన్‌బాగ్, హైదరాబాద్: 500058
कॉर्पोरेट कार्यालय: प्लॉट नं. 38-39, टीएसएफसी बिल्डिंग, (आईसीआईसीआई टावर्स के पास) वित्तीय जिला, गच्चीबौली, हैदराबाद - 500032
तेलंगाना भारत కార్పొరేట్ కార్యాలయం : ప్లాట్ నెం. 38-39, TSFC బిల్డింగ్, (ICICI టవర్‌ల దగ్గర) ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, హైదరాబాద్ - 500032 తెలంగాణ ఇండియా ई-मेल/ఇ-మెయిల్ : investors@bdl-india.in वेबसाइट/ వెబ్‌సైట్ : www.bdl-india.in
भारत डायनामिक्स लिमिटेड
BHARAT DYNAMICS LIMITED

31వ డిసెంబర్ 2023తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల స్టాండ్ ఎలోన్ యొక్క సంగ్రహం

(రూ.లక్షలలో)

| క్ర సం. | ముఖ్య వివరాలు | త్రైమాసిక ముగింపు | | | తొమ్మిది నెలల ముగింపు | | వార్షిక ముగింపు కొరకు |
|---|---|---|---|---|---|---|---|
| | | 31.12.2023 (ఆడిట్‌కానివి) | 30.09.2023 (ఆడిట్‌కానివి) | 31.12.2022 (ఆడిట్‌కానివి) | 31.12.2023 (ఆడిట్‌కానివి) | 31.12.2022 (ఆడిట్‌కానివి) | 31.03.2023 (ఆడిట్‌అయినవి) |
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం రాబడి | 60161.99 | 61581.28 | 46155.14 | 151515.36 | 169113.54 | 248939.25 |
| 2 | ఆ కాలానికి నికర లాభం/(నష్టం)(పన్ను మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్‌లు ఎదుటగా) | 18910.26 | 19411.77 | 10592.57 | 44036.14 | 27599.09 | 48180.35 |
| 3 | ఆ కాలానికి నికర లాభం/ (నష్టం/(పన్ను ముందు మినహాయింపు తర్వాత మరియు /లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత) | 18910.26 | 19411.77 | 10592.57 | 44036.14 | 27599.09 | 48180.35 |
| 4 | నికర లాభం/ (నష్టం) పన్ను తర్వాత కాలం కొరకు (మినహాయింపు తర్వాత మరియు/లేదా అసాధారణ ఐటమ్‌లు) | 13503.40 | 14709.33 | 8374.34 | 32394.42 | 19941.60 | 35217.49 |
| 5 | ఆ కాలానికి మొత్తం సమగ్రమైన రాబడి (లాభం/నష్టం ఇమిడి ఉన్నది) ఆ కాలానికి (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర రాబడి (పన్ను తర్వాత) | 13688.78 | 14593.75 | 8538.97 | 32080.33 | 20103.88 | 35397.24 |
| 6 | పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఒక్కొక్క షేర్‌కు రూ.10/- యొక్క ఫేస్ వేల్యూ) | 18328.12 | 18328.12 | 18328.12 | 18328.12 | 18328.12 | 18328.12 |
| 7 | గత సంవత్సరం యొక్క ఆడిట్ అయిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపిన విధంగా ఇతర ఈక్విటీ. | | | | | | 302821.65 |
| 8 | ఒక్కొక్క షేర్ ఆర్జనలు (ఒక్కొక్కటి-రూ.10/-యాన్యువలైజ్‌డ్ కానివి) కొనసాగుతున్న మరియు నిలిపి వేయబడిన ఆపరేషన్‌ల కొరకు బేసిక్ మరియు డైల్యూటెడ్ (రూ.లలో) | 7.37 | 8.03 | 4.57 | 17.67 | 10.88 | 19.22 |

గమనికలు:
1. రక్షణ ఉత్పత్తిలో నియమించబడిన కంపెనీని, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MCA) సెగ్మెంట్ రిపోర్టింగ్ యొక్క ఆవశ్యకత నుండి మినహాయించింది.
2. కంపెనీకి అనుబంధ సంస్థలు/సంఘాలు/ఉమ్మడి వ్యాపారాలు లేవు.
3. 24 జనవరి 2024న నిర్వహించబడిన సమావేశంలో, ఆడిట్ కమిటీచే రివ్యూ చేయబడి ఆర్థిక ఫలితాల యొక్క పైన పేర్కొనబడిన స్టేట్‌మెంట్, మరియు 24 జనవరి 2024న బోర్డ్ ఆఫ్ డైరక్టర్‌ల సమావేశంలో ఆమోదం పొందింది.
5. పైన పేర్కొనబడిన ఆర్థిక ఫలితాలు, కంపెనీల చట్టం 2013 అందులోని సంబంధిత నిబంధనలతో చదువబడే విధంగా మరియు (SEBI) (LODR) నిబంధనలు 2015 మరియు దాని సవరణలు, దాని యొక్క నిబంధన 33 యొక్క దాని నియమ నిబంధనలను అనుసరించి 133 సెక్షన్ క్రింద నిర్దేశించబడిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ ప్రకారం తయారుచేయబడినవి.
6. ప్రస్తుత కాలపు సంఖ్యలతో సరిపోల్చుకోవడానికి వీలుగా గత కాలపు సంఖ్యలు ఎక్కడ అవసరమైతే అక్కడ రీగ్రూప్‌లు మరియు రీక్లాసిఫైడ్ చేయబడినవి.
7. సెబి (SEBI) (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వద్ద దాఖలైన ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల యొక్క వివరమైన ఫార్మేట్ యొక్క సంగ్రహం పైన పేర్కొనబడింది. 31 డిసెంబర్ 2023తో ముగిసే త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కొరకు ఆడిట్‌కాని ఆర్థిక ఫలాతాల పూర్తి ఫార్మట్ స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ అనగా www.bseindia.com పైన మరియు www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.bdl-india.in వద్ద కూడ అందుబాటులో ఉన్నాయి.

భారత్ డైనమిక్స్ లిమిటెడ్ తరపున
సం/-
Cmde ఎ.మాధవరావు (రిటైర్డ్.)
ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్
(DIN: 09808949)

ప్రదేశం : హైదరాబాద్
తేదీ : 24.01.2024

వార్త

సహనం కోల్పోవడం అన్నది యుద్ధంలో ఓడిపోవడమే అవుతుంది.

-మహాత్మాగాంధీ

# సంక్షోభంలో యువజన సంక్షేమం!

మేధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా చదువుకున్న చదువులు జీవనోపాధికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడంలో పాలక పెద్దలు విఫలమవుతున్నారనేచెప్పొచ్చు. దేశంలో కోట్లాది మంది యువతీయువకులు నిరాశానిస్పృహలతో నీరసించిపోతున్నారు. వారిలో నూతనోత్సాహాన్ని నింపి జీవితం పట్ల ఆసక్తిని రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి పెద్దలకు తెలియందికాదు. కానీ ఆవైపు అడుగులు పడడం లేదు. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికలగూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్ గురించి మధనపడతారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతికరంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకమైందని మన నేతలు ఎప్పుడూ వక్కాణిస్తుంటారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయాల్సిన పవిత్ర బాధ్యత యువజన భుజస్కంధాలపై ఉందని, సమాజాన్ని ముందుకు నడిపేది కొత్త మార్పులకు, జాతి వికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజనులేనన్న విషయాన్ని పదే పదే పెద్దలు సెలవిస్తుంటారు. కాగితాలపై కలాల విన్యాసంతో సిద్ధంచేవికావని, పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా, సామాజికంగా, సంస్కృతికంగా యువజనులందరూ కృషి చేస్తే ఉజ్వల భవిష్యత్ సుసాధ్యమవుతుందని పదేపదే చెప్తుంటారు. ఇందుకోసం ప్రధానంగా యువజనుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో చర్యలు చేపట్టలేకపోతున్నారు. దేశంలో ఒకరిద్దరుకాదు కోట్లాది మంది విషయంలో చదివే చదువుకు జీవనోపాధి సంబంధం లేకుండాపోతున్నది. ఈ పరిస్థితి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో పోలీసు హోంగార్డు ఉద్యోగాలకు వెళుతున్నారు. ఏదో ఒకరిద్దరు కాదు. వేల సంఖ్యలో ఈ నియామక పరీక్షలకు సంసిద్ధులవుతున్నారు. ఇప్పటికే కొందరు ఇంజినీరింగ్ పట్టభద్రులు, మరి కొందరు పోస్టుగ్రాడ్యుయేషన్ చేసినవారు ఈ ఉద్యోగాలకు ఎగబడుతున్నారు. అంతేకాదు ఈ ఉద్యోగాల కోసం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టేందుకు కూడా సిద్ధపడుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఈ ఆశల ఆరాటంలో దళారుల చేతుల్లో మోసపోయిన వారెందరో ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికి ఆరోగ్య, ఆర్థిక సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆవిర్భావం తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుడుతున్నారు. గత ప్రభుత్వం కూడా కొన్ని ఉద్యోగాలు భర్తీచేసినా పేపర్లు లీక్‌కావడం లాంటి సమస్యలతో నియామకాలకు బ్రేక్‌పడింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించింది. దీంతో గ్రామాల్లో ఉన్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు. వేలాది రూపాయలు వ్యయం చేస్తున్నారు. దీనిని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తికొలది ప్రయత్నాలు చేస్తున్నాయి. పరీక్షలు ఆలస్యమయ్యేకొద్దీ కోచింగ్ సెంటర్లకు అంతగా లక్ష్మి ప్రసన్నం ఉంటుంది. గత యేడాది కొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు లీక్ కావడం, మరికొన్ని ప్రాంతాల్లో వాటిని అమ్ముకోవడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి దాదాపు వందమందినిపైగా అదుపులోకి తీసుకొని విచారించారు. అందులో కొందరు ఇప్పటికీ జైళ్లల్లోనే ఉన్నారు. ఈసారి ఎలాంటి అవకతవకలకు, లీక్‌లకు అవ కాశం లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించబోతున్న ట్లు అధికార గణం ప్రకటిస్తున్నది. అయితే లక్షలాది మందికి ఉపాధి దొరక్క రోడ్ల మీద ఉంటే ఒకటో, రెండో లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినంత మాత్రాన ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకదు. ఒక్క తెలంగాణలోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు ఉపాధి కోసం రోడ్లపై ఎదురుచూస్తున్నారు. వీరందరికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడమనేది సాధ్యమయ్యే పనికాదు. అలా కోరుకోవడం ఏమాత్రం సమంజసం కాదు. యువత భవిష్యత్‌గూర్చి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చే నేతలు ఆచరణలో మొండి చేయిచూపుతున్నారు. దీనికితోడు వివిధ పథకాల కింద రుణాలు మంజూరు చేయిస్తామనే దళారుల చేతిలో మోసపోయిన యువజనులు ఎందరో ఉన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. కనీసం యువతీయువకుల సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగాల నియామకాల్లో త్రికరణశుద్ధిగా అవినీతికి అవకతవకలకు అవకాశం లేకుండా వ్యవహరించగలిగితే కొంతమేరకైనా ఈ లక్ష్యాన్ని ఛేదించే అవకాశాలుంటాయి.

అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు.



ఆడమ్‌స్మిత్

నమ్మకాన్ని సాధించడం అన్నది ప్రేమించబడడానికి మించిన గొప్ప బహుమతి అవుతుంది.



జె.మెక్‌డొనాల్డ్

# ప్రజావాక్కు



## ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్

**ఇప్పుడు** దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా అందరి నోట ఒకటే మాట. అదేమంటే ప్లాస్టిక్ వాడకానికి చరమ గీతం పాడాలిఅని. ముఖ్యంగా పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడంద్వారా జపాన్‌దేశం అత్యంత విజయవంతం కావడాన్ని మనదేశవాసులు, కేంద్ర ప్రభుత్వంవారు తప్పనిసరిగా స్ఫూర్తిగా తీసుకోవాలి. ఎందుకంటే టోక్యో 2020 ఒలింపిక్స్‌లో ఆ దేశానికి చెందిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి ఒలింపిక్ విజేతలకు పతకాలు తయారు చేసింది అంటే ఆదేశ ప్రభుత్వం ప్లాస్టిక్కు ముకుతాడు వేసేందుకు ఎంతటి పక్కా ప్లానింగ్‌తో ముందుకు వెళ్లిందో మనంఇట్టే ఊహించవచ్చు. అంతేకాదు ఒలింపిక్స్‌లో పాల్గొనే అథ్లెట్‌లకు పడుకునేందుకు కార్డ్‌బోర్డు మంచాలను, వాటిపై పరుపులను సైతం రీసైక్లింగ్ ద్వారా తయారు చేసింది అంటే వారి గొప్ప ప్రయత్నానికి హ్యాట్సాఫ్ చెప్పి తీరాల్సిందే. ఎందుకంటే ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా యేటా ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్‌లో కేవలం గరిష్ఠంగా పది శాతమే రీ సైక్లింగ్ అవుతుండగా మిగిలినది చెత్త కుప్పల్లో చేరుతున్నది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## బస్సుల సంఖ్యను పెంచాలి

**విజయవాడ** నుంచి రాయచూర్‌కుఎక్కువ బస్సులు నడుపుటకు చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం చాలాతక్కువ సంఖ్యలో బస్సులు నడుస్తున్నాయి. కర్ణాటక ప్రాంతమైన రాయచూర్ ప్రాంతంలోఉన్న ప్రజలసత్సంబంధాలు దృష్టిలో ఉంచుకొని బస్సుల సంఖ్యను అధికంగా పెంచాలి. రాత్రిపూట విజయవాడనుంచి అధిక బస్సులునడపాలి. ప్రజలు విజయవాడకుఎక్కువగా ప్రయాణంచేస్తారు. కాబట్టి రాయచూర్‌కు అధిక బస్సులు నడుపుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## నిధులు కేటాయించాలి

**తెలంగాణ** రాష్ట్రంలో చాలా శాఖలు నిధులలేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. కనీసం కార్యాలయ నిర్వహణ కూడా నిధులు అందుబాటులో లేవు. కొన్ని శాఖలలో స్టేషనరీ కొనుగోలుకు అవసరమయ్యే కనీస నిధులను కేటాయించలేకపోతున్నారు. గతంలో ఎక్కువ నిధులతో నడిచిన శాఖలు ప్రస్తుతం నిధుల లేమితో ఉండటం బాధాకరం.

-ఎం.రాజేష్‌కుమార్, నల్గొండ జిల్లా

## అలుపెరగని పోరాటం

**రెండు** తెలుగురాష్ట్రాలలోవాణిజ్య, వ్యాపార కేంద్రాలు, మాల్స్, దుకాణాల నామఫలకాలు 70 శాతం తెలుగు అక్షరాలు కనపడాలన్న నిబంధనల చట్టంతేవాలి. అన్ని షాపులు మాతృభాషను హైలైట్ చేయాలి. మన సంస్కృతి, సంప్రదాయాల్ని ముందుకు తీసుకెళ్లాలి. ప్రాచీన హోదా కలిగిన తల్లిభాష మనుగడ కోసమై అహర్నిశలు అలుపెరగని పోరాటం చేసిన ఎందరో దిగ్గజాల అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ఆర్. వెంకటేష్ చరన్, బెంగళూరు

## కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న

**బీహార్** జన్‌నాయక్ కర్పూరి ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజి సిఎంగా పనిచేసిన ఆయన సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేశారు. విద్యార్థి దశ నుంచే సోషలిస్టు భావాలుకలిగిన ఆయన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. ఉపాధ్యాయులుగా వృత్తిజీవితాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రిగా ఎదిగారు. నిరాడంబరంగా జీవించి సామాన్య ప్రజలతో మమేకమై సమాజ న్యాయం కోసం పరితపిస్తూ ఓటమి ఎరుగని నేతగా గుర్తింపు పొందారు. ముఖ్యమంత్రి ఆయన విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కల్పించారు. మాతృభాషలోనే విద్యాబోధన ఉండాలని సూచించారు. ఆయన పేరును పలుమార్లు భారతరత్నకు సిఫార్సు చేయగా కేంద్రం శతజయంతి వేళ భారతరత్న ప్రకటించారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రైల్వేలైన్ల అనుసంధానం జరిగేనా?

**గత సుమారు** నాలుగు దశాబ్దాల కాలంగా కాకినాడ పోర్టు పిఠాపురం రైల్వేమెయిన్ లైన్ అనుసంధానం చేయాలని కోరిన ప్రయాణికుల కోరిక ఎండమావిగానే ఉన్నది. ప్రస్తుతం కాకినాడ ప్రాంతం స్మార్ట్‌సిటీగా ఎంతో అభివృద్ధి చెందుతున్నది. నిత్యం వేలాది ప్రయాణికులు తూర్పుప్రాంతాలకు అనగా విశాఖపట్నం, ఒడిశా, బెంగాల్ ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్నారు. కానీ కాకినాడ పోర్టుకు ప్రయాణికులు చేరుటకు రైళ్లు లేవు. సామర్ల కోట స్టేషన్‌లో రైళ్లు మారి దూర ప్రాంతాల నుంచి కాకినాడ చేరవలసి వస్తున్నది. కావున 2024 బడ్జెట్‌లో ఈ రైల్వేలైన్ల పునఃపరిశీలనకు హెచ్చు నిధులు కేటాయించాలి. రైల్వే మెయిన్‌లైన్స్ ఆరంభం అయ్యేవరకు ప్రత్యామ్నాయంగా కాకినాడపోర్టు నుండి రైళ్లు నడపాలి.

-జె.సుధాకర్ పట్నాయక్, కాకినాడ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# వ్యవస్థనే మార్చుకునే వెలుగుచుక్క ఓటు

***ఓటు హక్కు వినియోగించుకోలేని వారిలో యువతతోపాటు వృద్ధులు, వికలాంగులు కూడా ఉన్నారు. పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 80 ఏళ్ల పైబడిన వృద్ధులు, 40 శాతానికి మించి వైకల్యం ఉన్నవారు ఇంటివద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ విధానాన్ని ఎన్నికల సంఘం ఇప్పటికే పలురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయవంతంగా అమలు చేయగా ఏపిలో త్వరలో జరగబోయే ఎన్నికలలో కూడా అమలుకు చర్యలు చేపట్టింది. ఓటంటే ఇంకు చుక్క కాదు. ఓటంటే వ్యవస్థనే మార్చుకునే వెలుగు చక్కని ప్రతి ఓటరు భావించి విలువైన ఓటును వినియోగించుకున్న నాడు ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.***



రుద్రరాజు

ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రజల చేతిలోనే సార్వభౌమాధికారం ఉంటుంది. అటువంటి ప్రజాస్వామ్య మనుగడకు నవ సమాజ నిర్మాణానికి ఓటే పునాది. సమర్థ పాలనకు ఓటు ఆయువు. తమను పాలించే పాలకులను నిర్ణయించడానికి సమర్థులైన వారిని ఎన్నుకోవడానికి, అవినీతిపరులను గద్దె దింపడానికి ఓటు సామాన్యుడి చేతిలో ఉన్న పాశుపతాస్త్రంలాంటిది. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్యానికి మూలస్తంభం ఎన్నికల వ్యవస్థ. 1952లో సాధారణ ఎన్నికల సందర్భంగా 326 అధికరణ కింద భారత రాజ్యాంగం కింద సార్వత్రిక వయోజన ఓటు హక్కును కల్పించింది. దీని ప్రకారం 21 యేళ్లు పైబడిన పౌరులు అందరూ కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద, వివక్ష లేకుండా అక్షరాస్యులకు నిరక్షరాస్యులకు సార్వత్రిక వయోజన ఓటు హక్కు కలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసే అవకాశాన్ని రాజ్యాంగం పౌరులందరికీ కల్పించింది. అయితే 1988 రాజ్యాంగ సవరణ ద్వారా అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఓటు హక్కు వయోపరిమితిని 21 ఏళ్ల నుంచి 18 యేళ్లకు తగ్గించారు. 18 ఏళ్లు నిండిన పౌరులందరూ ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారాతాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు. దీని ద్వారా మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందనే విషయాన్ని ఓటు చాటుతుంది. ఈ ప్రజాస్వామ్య క్రతువులో ఓటర్లందరూ భాగస్వాములై ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటుహక్కుకు సార్థకత చేకూరుతుంది. మనం వేసే ఓటే మన భవిష్యత్తు, రాబోయే తరాల మనుగడ నిర్ణయిస్తాయి. ఓటు ఓ బ్రహ్మాస్త్రం అది ప్రభుత్వాల్ని మారుస్తుంది. ఓటు ఓ ఆగ్రహం. దుష్టనేతల్ని దునుమాడుతుంది. ఓటు ఓ వ్యక్తీకరణ, మన ప్రాధాన్యతలు ఏమిటో మనకెలాంటి పాలన కావాలో పాలకులకు అర్థమయ్యేలా ఓటు చెబుతుంది. అంతేకాదు ఓటుఅనేది ఓ బాధ్యత. ప్రజాస్వామ్యాన్ని ప్రేమించేవాళ్లంతా పాల్గొని తీరాల్సిన పవిత్ర ఉద్యమం. మనం ఓటు వేయకపోతే పోయేది ఏముంది? ఎవరో ఒకరు గెలుస్తారు. ఎవరు గెలిచినా ఏం జరుగుతుంది కనుకా 'ఇదీ మనలో చాలా మందిలో ఉన్న నిర్లిప్తత. అంతే కాదు సమకాలీన రాజకీయాల్ని అసహ్యించుకుని కొందరు అవినీతికి రగిలిపోయి, మరికొందరు అభ్యర్థి చరిత్ర తెలిశాక ఇంకొందరు మొత్తం వ్యవస్థంటేనే విరక్తి వచ్చి మరి కొందరు ఇలా ఆలోచించేవాళ్లూ ఆలోచించగలిగేవాళ్లూ కాస్తోకూస్తో బాధ్యతగా ఉండేవాళ్లంతా ఒక్కొక్కరే పోలింగ్‌కు దూరమైపోతే ప్రజాస్వామ్యం మనుగడ ఎలా కొనసాగుతోంది. ఆలోచించగలిగేవాళ్లు ఓటు వేయకపోతే, చట్టసభలు ఆలోచనలేని వాళ్లతో నిండిపోతాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం అనేది మన బాధ్యత. ఓటు వేయడం అనేది మన ప్రాథమిక హక్కు. మన ఓటును వినియోగించుకోవడానికి కొద్దిపాటి సమయంకూడా కేటాయించకుండా పాలనలో రౌడీలు, గూండాలు, దుర్మార్గులు అందలం ఎక్కేస్తున్నారు అని విమర్శించే హక్కు మనకి లేదు. ఓటు వేయకుండా నీతికి, న్యాయానికి, సమర్థతకి, ప్రతిభకి ఈ దేశంలో స్థానం లేదు అని ఘోషించే హక్కు మనకులేదు. ఓటు వేయకుండా రోడ్లు చండాలంగా ఉన్నాయి అని ఫిర్యాదు చేసే హక్కు మనకు లేదు. మనం వేసే ఒక్క ఓటుతో దేశం బాగుపడుతుందా అని ఉదాసీనత వ్యక్తంచేయడంలో అర్థం లేదు. ఎందుకంటే ఒక్క ఓటుతోనే ఓటమి పాలయిన వాళ్లు, ఒక్క ఓటు తేడా





తోనే కూలిపోయిన ప్రభుత్వాలు ఎన్నో ఉన్నాయి. దివ్యాంగులు, వృద్ధులు సైతం పోలింగ్ రోజు క్యూలో నిలబడి ఓట్లు వేస్తూ ఉంటే యువత మాత్రం సెలవు దినమైన పోలింగ్ రోజున కాలక్షేపం చేయడం ఎంతవరకు సబబు. మనంఓటు వేయకపోతే దొంగోట్లు పడే అవకాశం కూడా లేకపోలేదు. అటువంటి అవకాశాన్ని మనం ఇవ్వకూడదు. ప్రభుత్వ ఏర్పాటులో మన అభిప్రాయం ప్రతిబింబించాలి అంటే ఖచ్చితంగా మన ఓటును మనం ఉపయోగించాలి. ముఖ్యంగా నేటి సమకాలీన సమాజంలో యువత ఓటరుగా నమోదు చేసుకోవడానికి నమోదు చేసుకున్నా ఓటు వేయడానికి ఆసక్తి కనబర్చడం లేదు. దేశ భవిత తమ చేతుల్లోనే ఉందన్న వాస్తవాన్ని యువత విస్మరిస్తున్నారు. యువతరం సంఖ్య గణనీయంగా పెరుగుతున్నా ఆ స్థాయిలో ఓటర్ల సంఖ్య పెరగకపోవడమే ఇందుకు నిదర్శనం. భారత్‌లో ముఖ్యంగా పట్టణాల్లో విద్యావంతులైన మధ్యతరగతి ప్రజలు పోలింగ్‌లో పాల్గొనే విషయంలో ఉదాసీనత కనబరుస్తారు. వారు ఓటు వేయకపోవడమే కాకుండా, ఓటింగ్‌లో పాల్గొనలేదంటూ గర్వంగా చెప్పుకోవడమూ కనిపిస్తుంది. ఓటు వేయడంలో నిర్లిప్తత ప్రదర్శించే ఈ యువత రేపుప్రభుత్వం తమఆకాంక్షలను పట్టించుకోవడం లేదని ఎలా ప్రశ్నించగలదు? ఓటు వేయడంలో నిర్లక్ష్యం, అలసత్వం కారణంగా అనామకులను అందలమెక్కించిన వారమవుతాము. ఓటు వేయడం పట్ల మన యువత ఉదాసీనత వల్లే మనదేశంలో 60 శాతం పైబడి పోలింగ్ జరగడం గగనమైపోతూఉంది. ఎందుకంటే మన రాజ్యాంగంలో ఓటు హక్కు కల్పించారే కానీ అది నిర్బంధం కాదు. అదే బెల్జియం, ఆస్ట్రేలియా, బొలీవియా, గ్రీస్, సింగపూర్, పెరూ వంటి దేశాల్లో ఓటు వినియోగం తప్పనిసరి. లేకపోతే శిక్షలు కూడా ఉన్నాయి. మనం అటువంటి విధానాలు అనుసరించకపోవడం వల్లే ఓటింగ్ శాతం తగ్గిపోతుంది అనే విమర్శలున్నాయి. ఈనేపథ్యంలో ఓటు విలువలను వివరించి ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకునేలాచైతన్యవంతం చేసే ఉద్దేశ్యంతో భారత ఎన్నికల కమిషన్ ఆవిర్భవించిన రోజు జనవరి 25నకేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహిస్తోంది. 18 ఏళ్లు నిండిన దేశపౌరుడిని ఓటరు జాబితాలో చేర్పించి గుర్తింపుకార్డు అందచేసి హక్కునుకల్పిస్తోంది. అర్హులైన ప్రజలందరూ తమ ఓటుహక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా 2011 సంవత్సరం నుండి భారత ప్రభుత్వం జాతీయ ఓటర్లదినోత్సవం నిర్వహిస్తున్నది. అర్హులైన ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన పండుగ రోజు. ఆ దిశగా ప్రజల్ని చైతన్యపరచడమే ఓటర్ల దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. ఈ రోజు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో బూత్‌స్థాయి అధికారులు అందుబాటులో ఉంటూ విద్యార్థులతో ర్యాలీలు చేపట్టి ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియచేయడం, విద్యార్థులకు ఆటపాటలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయడంతోపాటు ప్రజలకు మరింత అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఓటు విశిష్టతను తెలియచేసే విధంగా థీమ్ ప్రకటించి ఓటర్లలో చైతన్యకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2024 థీమ్‌లో భాగంగా ఈ సంవత్సరం 'ప్రతి ఓటు గణన, ఏ ఓటరు వెనుకబడి ఉండకూడదు' ఇది ఎన్నికల ప్రక్రియలో ఓటు వేయడానికి ఏఒక్క ఓటరు మిగిలిపోకూడదు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనే అవకాశాన్ని కలిగి ఉండేలాచూడాలని, ప్రతి ఓటు లెక్కలోనికి రావాలని ఏ ఓటరును విస్మరించకుండా న్యాయమైన, ప్రాతినిధ్య ఎన్నికల వ్యవస్థ పట్ల నిబద్ధత కలిగి ఉండాలని ఈ థీమ్ నొక్కి చెబుతుంది. ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ఎన్నికల సంఘం విభిన్నమైన పద్ధతులను అనుసరిస్తూ ఉంది. దానిలో భాగంగా వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటును ఇంటి వద్దే వినియోగించుకునే విధంగా ఓట్ ఫ్రమ్ హోమ్ అనే నినాదాన్ని కూడా తీసుకువచ్చింది. ఓటు హక్కు వినియోగించుకోలేని వారిలో యువతతో పాటు వృద్ధులు, వికలాంగులు కూడా ఉన్నారు. పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 శాతానికి మించి వైకల్యం ఉన్నవారు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ విధానాన్ని ఎన్నికల సంఘం ఇప్పటికే పలురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయవంతంగా అమలు చేయగా ఏపిలో త్వరలో జరగబోయే ఎన్నికలలో కూడా అమలుకు చర్యలు చేపట్టింది. ఓటంటే ఇంకు చుక్క కాదు. ఓటంటే వ్యవస్థనే మార్చుకునే వెలుగు చక్కని ప్రతిఓటరు భావించి విలువైన ఓటును వినియోగించుకున్న నాడు ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ●

# తెలంగాణలో భౌగోళిక పునర్విభజన జరగాలి

వేదాంతం హరికుమార్

హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతం 1948లో భారతదేశంలోని డొమినియన్‌లో చేర్చబడినప్పుడు హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ కలిసి 8జిల్లాలు. 1 అక్టోబర్ 1953న వరంగల్ జిల్లాను విభజించడం ద్వారా ఖమ్మం జిల్లా ఏర్పడింది. 1నవంబర్ 1956న హైదరాబాద్ రాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతాన్ని విలీనం చేయడంతో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. భద్రాచలం డివిజన్ కాగా, అశ్వారావుపేట తాలూకా కొన్ని భాగాలు ఖమ్మంజిల్లాలో విలీనం అయినవి. మెరుగైన పరిపాలన కోసం హైదరాబాద్ జిల్లాను 15 ఆగస్టు1978న హైదరాబాద్ అర్బన్‌జిల్లా, హైదరాబాద్‌రూరల్ జిల్లాగా విభజించారు. హైదరాబాద్ అర్బన్ జిల్లాను చార్మినార్, నల్గొండ, ముషీరాబాద్, సికింద్రాబాద్, అనే నాలుగు తాలూకాలు, ఎమ్‌సిహెచ్ ప్రాంతం, సికింద్రాబాద్ కంటోన్మెంట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాత్రమే రూరల్ జిల్లాగా పరిగణించారు. హైదరాబాద్ రూరల్ జిల్లా తరువాత రంగారెడ్డి జిల్లాగా మార్చబడింది. ఆంధ్రప్రదేశ్ నుండి 10 జిల్లాలతో తెలంగాణ 2జూన్ 2014ఏర్పడింది. భద్రాచలం డివిజన్‌లోని ఏడు మండలాలను తిరిగి తూర్పుగోదావరి జిల్లాకు ఇచ్చారు. 11 అక్టోబర్ 2016న 21 కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం జరిగినది. దీంతో తెలంగాణలో జిల్లాల సంఖ్య 31 చేరినది. హైదరాబాద్‌జిల్లా మినహా అన్నిజిల్లాలు 2 నుండి ఐదు జిల్లాలుగా విభజించబడ్డాయి. ములుగు, నారాయణపేట అనే రెండు కొత్త జిల్లాలు 17 ఫిబ్రవరి 2019 ఏర్పడినవి. ఈ జిల్లాల ఏర్పాటుతో తెలంగాణలోని జిల్లాల సంఖ్య 33కి చేరుకుంది. ప్రత్యేక రాష్ట్రం కోసం దశాబ్దాలపాటు సాగిన ఉద్యమం తర్వాత ఏపి రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదించడం ద్వారా తెలంగాణ ఆవిర్భవించింది.





తెలంగాణ చుట్టూ ఉత్తరాన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పశ్చిమాన కర్ణాటక, దక్షిణ, తూర్పుదిశలలో ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ, ఖమ్మం, కరీంనగర్‌లు ప్రధాన నగరాలు. 119 మంది ఎమ్మెల్యేలు, 17 మంది ఎంపిలు కలిగినది తెలంగాణరాష్ట్రం. ముఖ్యంగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదిజిల్లాలతో ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా విభజించే క్రమంలో పారదర్శకత, సమగ్రతకు అవకాశం ఇవ్వలేదని వాదనలు వినవచ్చాయి. జిల్లాల విస్తరణతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది అని భావించినప్పటికీ దీనివల్ల పెద్దగా లాభపడిన దాఖలాలు ఏమీ కనిపంచలేదు. ఈ అశాస్త్రీయమైన విభజన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, భూకబ్జాదారులకు పనికివచ్చిందని అప్పట్లో ప్రజలు మేధావులు గగ్గోలు పెట్టినా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒకజిల్లాగా ఏర్పాటుచేశారు. దీంతో ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ నుండి నీటిపారుదల, వ్యవసాయ, పౌరసరఫరా, విద్యుత్‌మొదలైన శాఖలను సమన్వయపరచడంలో సులభతరం అవుతుంది. ప్రస్తుతం తెలంగాణలో ఒక ఎమ్మెల్యే పరిధి రెండు జిల్లాలోనూ, ఎంపి పరిధి ఐదు, ఆరు జిల్లాల్లోనూ ఉన్నది. ఒక ఎమ్మెల్యే ఇద్దరు కలెక్టర్లను సమన్వయపరుచుకుంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధిపరచాలన్న, ఒక ఎంపి ఆరుగురు కలెక్టర్లను సమన్వయపరుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కష్టంతో కూడుకున్న పని. దీనివలన నియోజకవర్గాల అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రతి జిల్లాకు ఒక పరిపాలన అధికారి ఇందుకు కావలసిన యంత్రాంగం ఎంతో ఖర్చుతో కూడుకున్న విధానం అనవసరపు ఖర్చులు తగ్గించాలి అన్న ఆలోచనలలో ప్రభుత్వంఉంది. కాబట్టి జిల్లాలను కుదించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కేంద్రం కూడా 33 జిల్లాలను ఒప్పుకోకపోగా ప్రస్తుతం అనుకుంటున్న ఒక పార్లమెంట్ నియోజకవర్గం ఒక జిల్లాగా అంటే తెలంగాణలో 17 జిల్లాలకు సుముకత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రాన్ని భౌగోళికంగా పునర్విభజన చేయవలసిన పరిస్థితులు మన ముందున్నాయి. అందుకే రాష్ట్రప్రభుత్వం పరిపాలన వ్యవహారాలను చక్కదిద్దేందుకుజిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టడంతో నిమగ్నమైందని చెప్పాలి. ●

# జిడిపి పెరుగుదల ప్రజాసమస్యలకు పరిష్కారమా?

డా.కోలాహలం రామ్ కిశోర్

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరుతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం తన పదేళ్ల పాలనా కాలంలో సాధించిన ప్రస్థానాన్ని దేశం మొత్తం తిరిగి వివరించే ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. కేంద్ర మంత్రులు ఈ దిశగా తమ ప్రయత్నాలను ప్రారంభించారు. మనదేశ జాతీయ స్థూల ఉత్పత్తి (జిడిపి) 7శాతం వృద్ధి రేటుతో ప్రగతి పథంలో దూసుకుపోతుందని అంటున్నారు. అంతేకాక 2047 నాటికి గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో 3వఆర్థిక శక్తిగా ఎదుగుతుందని ఆశాభావాన్ని కేంద్ర ప్రభుత్వం ఇటీవల వ్యక్తం చేసింది కూడా. సాధారణంగా జిడిపి వృద్ధి రేటు ఏమేరకు పెరిగిందో చూడాలంటే అంతకుముందు సంవత్సరంతో పోల్చి ప్రస్తుత జిడిపి ఎంత పెరిగిందో ప్రకటిస్తారు. కానీ కేంద్ర ప్రభుత్వం 2021లో కొవిడ్ సందర్భంగా జిడిపి మైనస్ 5.8శాతం మాత్రమే నమోదయింది. దీనితోపోల్చి 2022-23లలో జిడిపి వృద్ధిరేటు ఏడు శాతానికిపైగా వృద్ధికి చేరిందనట్లుగా ప్రభుత్వం లెక్కలు కట్టింది. కానీ వాస్తవాలు పరిశీలిస్తే 2004-14 సంవత్సరాల మధ్య పదేళ్ల కాలంలో జిడిపి వృద్ధిరేటు సగటున 8.1 శాతంగా ఉండింది. అదే పదేళ్ల కాలంలో జిడిప కేవలం 5.4శాతం మాత్రమే ఉంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లు జిడిపి ప్రగతి పథంలో ఉన్నట్లయితే ఆ అభివృద్ధి ఫలాలు సామాన్య ప్రజల నిత్య జీవన విధానంలో ప్రతిబింబించాలి. మరి వాస్తవంగా అలా ఉందా? ఇటీవల ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం ప్రజల మధ్య ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని వెల్లడించింది. అలాగే ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ సంస్థ కూడా తన నివేదికలో గత దశాబ్దకాలంలో దేశంలోని సంపన్నుల ఆదాయం పదిరెట్లు పెరిగిందని స్పష్టంగా వెల్లడించింది. ప్రస్తుతం వారి వార్షికాదాయం నేటి భారతదేశ బడ్జెట్ కంటే అధికమని కూడా తెలిపింది. కేవలం మనదేశ జనాభాలో ఒక్కశాతంగా ఉండే సంపన్న వర్గాలకే మొత్తం దేశ ఆదాయంలో సుమారు 73శాతం పోతుందనీ, ఇక 67 కోట్ల మంది సామాన్య ప్రజల ఆదాయం మాత్రంకేవలం ఒక్క శాతమే పెరిగింది అని పేర్కొంది. మరి దీన్ని ప్రగతి పథం అంటారా? దేశంలో అనునిత్యం విద్యా, వైద్య, నిత్యవసర వస్తువుల





ధరలు పెరిగాయి. ఖర్చులు భారమై కుటుంబాలు రుణ భారంతో ఒరిగిపోయాయి. వడ్డీలు చెల్లించలేక ఉన్న కొద్దిపాటి ఆస్తులు కూడా అమ్ముకుంటున్నారు. దేశంలో ప్రతి యేటా 6.3 కోట్ల మంది దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నారని ఈ సంస్థ స్పష్టంగా పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లు దేశంలో జిడిపి వృద్ధి రేటు బాగా ఉంటే, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలి కదా! నిజానికి అలా పెరుగుతున్నాయా? కేంద్ర ప్రభుత్వ హామీ ప్రకారం యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఈ పాటికే ఈ పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఉండాలి. మరి ఇచ్చారా? లెక్కలు ఉన్నాయా? ప్రస్తుతం దేశంలో నిరుద్యోగిత రేటు 10 శాతం పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. నిజానికి కొత్త కొలువులు రాకపోగా ఉన్న ఉద్యోగాలే ఊడిపోతున్నాయి. ఇప్పటికే దేశ జనాభా కుల, మత, ప్రాంత, లింగ వివక్షలతో కునారిల్లుతుంది. దానికితోడు ఈ ఆర్థిక అసమానతలు కూడా చేరడంతో భారత భవిష్యత్తు ఆందోళనకరంగా ఉందని జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు వెల్లడిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన జన్‌ధన్ అకౌంట్లలో డబ్బులే లేవు. సామాన్య ప్రజలు తీవ్ర ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు. 74.1 శాతం భారతదేశ పౌరులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ తన నివేదికలో తెలిపింది. జిడిపి వృద్ధిరేటు సాధించడంలో విశేషమైన పాత్ర పోషిస్తున్న కార్మికులు, రైతుల జీవన స్థితిగతులు ఏమైనా మెరుగుపడ్డాయా? అంటే అదిలేదు. ప్రభుత్వ సంస్థల్లోకెల్లా అతిపెద్దదైన రైల్వేలతోసహా ఉద్యోగ నియామకాలను కేంద్రప్రభుత్వం దాదాపు నిలిపివేసింది. ఎటువంటి ఉద్యోగ భద్రతలేని, అత్యంత తక్కువ వేతనాలకు ఈ రోజు కార్మికులు పని చేయవలసి వస్తోంది. కొద్దిగావస్తున్న కొద్దిపాటి ఉపాధి కూడా కాంట్రాక్టు, అసంఘటిత రంగాలనుండే వస్తుంది. వీరికి నెలకు పదిహేను వేలకుమించి ఆదాయం లేదు. మహిళాభివృద్ధి, బేటి పడావో అని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ అంగన్‌వాడి, ఆశ, మిడ్ డే మీల్స్ వంటిరంగాల్లో పనిచేస్తున్న సుమారు కోటి మందికిపైగా మహిళా కార్మికులకు ఉద్యోగ భద్రతలేదు. వేతనాలు కూడా అత్యంత తక్కువ. అవి కూడా సకాలంలో విడుదల కావు. నేడు దేశం వికసిత భారత్ ఏమోకానీ అత్యధికపేద, మధ్యతరగతి ప్రజానీకాన్ని అభివృద్ధి ఫలాల నుండి గెంటివేసే భారత్‌గా రూపాంతరం చెందుతోంది. ఇది ఇలాగే కొనసాగితే 2047కల్లా భారతదేశం ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే ఆందోళన కలుగుతుంది. ●

## పార్లమెంటు ఎన్నికల తర్వాత

# రాహుల్‌ను అరెస్టుచేస్తాం




### ఇప్పుడే చేస్తే రాజకీయం చేస్తారు: సిఎం హిమంత బిశ్వశర్మ

### ఎన్నికేసులైనా పెట్టుకోండి భయపడేదిలేదు...రాహుల్

**గువాహతి, జనవరి 24:** ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న అసోం భారత్ జోడో న్యాయ్ యాత్ర రానురాను ఉద్రిక్తంగానూ, ఉత్కంఠభరితంగానూ మారుతోంది. అసోం రాజధాని నగరంలోకి ప్రవేశిస్తే ట్రాఫిక్‌జామ్‌తోపాటు శాంతిభద్రతల సమస్యలు ఎదురవుతాయని చెపుతూ యాత్రకు అనుమతినివ్వకపోవడంతో ఉద్రిక్తతలుచోటుచేసుకున్నాయి. బారికేడ్లనుసైతం తోసివేసి కార్యకర్తలు ముందుకురావడంతో లాఠీ ఛార్జిలు కూడా జరిగాయి. దీనిపై హిమంతబిశ్వశర్మ వెంటనే కేసు నమోదుచేయాలని, రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్‌నమోదుచేయాలని డిజిపికి ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే. వీటిపై రాహుల్ స్వయంగా స్పందిస్తూ ఎన్ని కేసులయినా పెట్టుకోమనండి నాయాత్ర ఆగదు. అసోం ప్రజల సమస్యలపై పోరాటం ఆగదని బదులిచ్చారు. అసోం సిఎం హిమంత్‌బిశ్వశర్మ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల తర్వాత కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టుచేయడం ఆగదని ప్రకటించారు. ఇప్పటికిప్పుడే చర్యలు తీసుకుంటే రాజకీయంగా దుమారం లేస్తుందని అందుకే ఎన్నికల తర్వాతనే రాహుల్‌పై చర్యలు తీసుకుంటామని అన్నారు. మార్గమధ్యంలో చాలా దేవాలయాలు సందర్శించ లేదని, వాటిలో ప్రధానమైన కామాఖ్య దేవాలయం కూడా ఉందని హిమంత శర్మ గుర్తుచేస్తూ కేవలం వివాదాన్ని రేకెత్తించేందుకే కాంగ్రెస్ లక్ష్యంగా పనిచేస్తోందన్నారు.

అస్సాంలో శాంతికి భగ్నం కలిగించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తోందని సిఎం మండిపడ్డారు. మేం ఒక సిట్‌ను ఏర్పాటు చేస్తామని, సిట్ ఈకేసు దర్యాప్తుచేసి ఎన్నికల తర్వాత రాహుల్‌ను అరెస్టుచేయడం తథ్యమని అన్నారు. ఇప్పటికిప్పుడే తీసుకుంటే రాజకీయం చేస్తారని అందుకే ఎన్నికల తర్వాత జరుగుతుందని సీఎం చెపుతున్నారు. కేసులు నమోదుచేయడం ద్వారా తనను భయపెట్టాలని అస్సాం సిఎం హిమంతబిశ్వ శర్మ చూస్తున్నారని, తాను కేసులకు భయపడేది లేదని, మరో 25 కేసులు పెట్టుకోండి నన్ను భయపెట్టలేరన్నారు.

బిజెపి ఆర్ఎస్ఎస్‌లు ఎంతమాత్రం తనను భయాందోళనలకు గురిచేయలేవని ఆయన అన్నారు. భారీ ఎత్తున అస్సాంలో అవకతవకలకు పాల్పడ్డారని, దేశంలోనే హిమంత్‌బిశ్వశర్మ అత్యంత అవినీతిపరుడని రాహుల్ గాంధీ మరోసారి స్పష్టంచేసారు. మీతో మాట్లాడుతూనే మీభూములు లాగేసుకుంటారని, మీరు వక్కలు నమిలితే సుపారి బిజినెస్ తీసేసు కుంటాడని, కజిరంగా నేషనల్ పార్కులో భూమిని కూడా లాగేసుకున్నాడని రాహుల్ ఆరోపించారు. ప్రధానిమోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలు, అసోం సిఎం హిమంత బిశ్వశర్మల గుండెలనిండా మత విద్వేషాలతోనే ఉంటారని ఆరోపించారు. కాగా గువాహతి పోలీసులు రాహుల్‌పై సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదుచేసారు.



## అయోధ్య రామ మందిరంలో

# మరో రెండు రాముడి విగ్రహాలు

**అయోధ్య, జనవరి 24:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరంలో ప్రతిష్ఠించిన బాలరాముడి విగ్రహంతో పాటు మరో రెండు విగ్రహాలు కూడా కొలువుదీరనున్నాయి. కర్ణాటకకు చెందిన శిల్పి అరుణ్ యోగిరాజ్ చెక్కిన నల్ల గ్రానైట్ రామ్ లల్లా విగ్రహాన్ని గర్భగుడిలో ప్రతిష్ఠించారు. అలాగే ఇప్పటి వరకు టెంట్‌లో పూజలందుకున్న అసలైన రాముడి చిన్న విగ్రహాన్ని కూడా గర్భగుడిలో ఉంచారు. కాగా, రామ మందిరంలోని గర్భగుడిలో ప్రతిష్టాపన కోసం మరో రెండు రామ్‌లల్లా విగ్రహాలు కూడా పోటీపడ్డాయి. మరో నల్లరాతి బాలరాముడి విగ్రహాన్ని శిల్పిగణేష్ భట్ చెక్కారు. కర్ణాటకలోని మైసూర్‌లో హెగడదవనా కోటే ప్రాంతంలోని వ్యవసాయ భూమిలో దొరికిన నల్లరాతితో ఈ విగ్రహాన్ని రూపొందించారు. కృష్ణశిల అని పిలిచే నల్లని రాతితో చెక్కిన ఈ రామ్‌లల్లా విగ్రహం కూడా ఎంతో ఆకట్టుకుంటున్నది. మరోవైపు రాజస్థాన్‌కు చెందిన సత్యనారాయణ పాండే తెల్లటి పాలరాతితో మరో రాముడి విగ్రహాన్ని చెక్కారు. పాలరాతి నగలు, దుస్తులుధరించిన రామ్ లల్లా కూడా విల్లు, బాణాన్ని కలిగి ఉన్నాడు. అలాగే విష్ణువు అవతారాలను సూచించే చిన్న శిల్పాలతో ఈ విగ్రహం కూడి ఉంది. గర్భగుడిలో కొలువుతీరని ఈ రెండు రాముడి విగ్రహాలను రామ మందిరంలోని మొదటి, రెండో అంతస్తులో ప్రతిష్టాపన చేస్తామని ఆలయ అధికారులు వెల్లడించారు.

**అయోధ్యలో మరో 13 నూతన ఆలయాలు**

అయోధ్యను ప్రపంచ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందుతున్నాయి. దీనిలో భాగంగా 13 నూతన ఆలయాలను నిర్మించనున్నారు. వీటిలోని ఆరు ఆలయాలు ప్రధాన మందిర సముదాయం లోపల, ఏడు ఆలయాలు వెలుపల నిర్మితం కానున్నాయి. రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి స్వామి గురుదేశ్ గిరిజీ ఈ ప్రణాళిక గురించి తెలియజేశారు. ప్రధాన ఆలయాన్ని పూర్తి చేసే పనులతో సహా అన్ని ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ప్రధాన ఆలయంలో మొదటి అంతస్తు వరకు మాత్రమే నిర్మాణం పూర్తయిందని, రెండో అంతస్తు పనులు జరుగుతున్నాయని, అనంతరం శిఖరం, మధ్య గోపురం పనులు జరగాల్సి ఉందని గిరీజీ వివరించారు. రాముని కుటుంబానికి చెందిన అయిదు ప్రధాన ఆలయాల పనులు కొనసాగుతున్నాయని, రాముడు స్వయంగా విష్ణువు అవతారం అయినందున గణపతి, శివుడు, సూర్యదేవుడు, జగదంబ ఆలయాలు కూడా నిర్మితం కానున్నాయని తెలిపారు. ప్రధాన ఆలయానికి నలుమూలల్లో ఈ ఆలయాలు ఉండనున్నాయి. హనుమంతునికి ప్రత్యేక ఆలయం కూడా నిర్మితం కానుంది. ఇప్పటికే ఈ ఆలయాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. సీతా రసోయి సమీపంలో అన్నపూర్ణ దేవి ఆలయం నిర్మితం కానుంది. ఆలయ సముదాయం వెలుపల వాల్మీకి, వశిష్ట, విశ్వామిత్ర, శబరి తదితర ఆలయాలు నిర్మించనున్నారు.



## కుర్తా చిరిగిందని

# విరాళమిస్తే..

### కర్పూరీ ఠాకుర్ నిరాడంబరతను గుర్తుచేసుకున్న మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 24:** బీహార్ రాష్ట్రంలో 'జననాయక్'గా ప్రసిద్ధి పొందిన మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత కర్పూరీ ఠాకుర్‌కు కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' ప్రకటించిన విషయం విదితమే. బుధవారం ఆయన 100వ జయంతి. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించారు. ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ తన బ్లాగ్‌లో సుదీర్ఘ పోస్ట్ చేశారు. 'సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడి కోట్లాది మంది ప్రజల జీవితాలను మార్చిన జననాయక్ కర్పూరీ ఠాకుర్ శత జయంతి బుధవారం. ఆయనను ప్రత్యక్షంగా కలిసే అవకాశం నాకు ఎన్నడూ రాలేదు. కానీ ఆయన గురించి చాలా విన్నాను. అత్యంత వెనుకబడిన వర్గం నుంచి వచ్చిన ఆయన, ఎన్నో అడ్డంకులను అధిగమించి సమాజ అభివృద్ధి కోసం పాటుపడ్డారు. ఠాకుర్‌జీ తన జీవితాంతం నిరాడంబరత, సామాజిక న్యాయం అనే రెండు స్తంభాల పైనే నిలబడ్డారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండి కూడా తన కుమార్తె పెళ్లిని సొంత డబ్బులతో జరిపించారు' అని ప్రధాని తెలిపారు.

ఈ సందర్భంగా కర్పూరీ ఠాకుర్ నిరాడంబరతను చాటిచెప్పే మరో సంఘటనను ప్రధాని మోడీ గుర్తుచేసుకున్నారు. 'అవి 1977లో జరిగిన సంఘటన. ఠాకుర్‌జీ అప్పుడే బీహార్ సిఎంగా బాధ్యతలు చేపట్టారు. ఆ సమయంలో లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ పుట్టినరోజును జనతా నేతలు ఘనంగా నిర్వహించారు. పెద్ద పెద్ద నాయకులు హాజరైన ఆ వేడుకలో సిఎం ఠాకుర్‌జీ చిరిగిన కుర్తాతో కనిపించారు.

దీంతో అప్పటి జనతా పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌జీ మాట్లాడుతూ, ఠాకుర్‌జీ కొత్త కుర్తా కొనుక్కొనేందుకు విరాళం ఇవ్వాలని తనదైన శైలిలో ప్రజలను అడిగారు. కానీ, ఠాకుర్‌జీ గురించి తెలుసు కదా! విరాళాన్ని అందుకున్న ఆయన ఆ మొత్తాన్ని సిఎం సహాయ నిధికి ఇచ్చేశారు' అని ఆయన నిస్వార్థ సేవానిరతిని ప్రధాని కొనియాడారు.

## పిఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్

# పథకాల్లో కీలక మార్పులు!

### 2024-2025 మధ్యంతర బడ్జెట్‌లో వరాల జల్లు




**న్యూఢిల్లీ, జనవరి 24:** దేశంలో సార్వత్రిక ఎన్నికలు ఎప్రిల్‌లో జరిగే అవకాశం ఉంది. దీంతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, 2024న ఆరవ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.అయితే ఇది ఎన్నికల సంవత్సరం కాబట్టి మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం కొత్త మంత్రివర్గ ఏర్పాటు అయిన తరువాత పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు. అయితే ఎన్నికల సమయం కావడంతో .. మధ్యంతర బడ్జెట్‌లో కీలక ప్రకటనలు,నిర్ణయాలు ఉండే అవకాశం ఉందని సమాచారం అందుతోంది. వాస్తవానికి .. మధ్యంతర ప్రకటనలో కీలక ప్రకటనలు ఏవీ ఉండబోవని గతంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.అయినప్పటికీ ..ఎన్నికల సీజన్ కావడంతో తప్పకుండా కీలక ప్రకటనలు వచ్చే ఛాన్సు ఉందని అంచనా వేస్తున్నారు. అనధికార సమాచారం ప్రకారం పలు పథకాల్లో మార్పులు చేసే అవకాశం ఉందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం.. ప్రధాని జన్ ఆరోగ్యయోజన కింద ప్రజలకు అందిస్తున్న హెల్త్ కవరేజీ ప్రస్తుతం 5 లక్షల నుంచి 10లక్షలు చేసే ప్రతిపాదనపై కేంద్రం కసరత్తు చేస్తుందని వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించి ఫిబ్రవరి 1న ప్రకటన వెలువడే అవకాశం ఉంది. కేన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు చికిత్సకు పెంచిన మొత్తం సపోర్టుగా ఉంటుందని కేంద్రం భావిస్తోంది. రూ.12,076 కోట్లు అదనంగా కేటాయించే అవకాశం ఉందంటున్నారు. ఉపాధి హామీ పథకం.. దీనికోసం కేంద్ర కేటాయింపులు 47 శాతం పెంచి ప్రస్తుతం ఉన్న రూ.60,000కోట్ల నుంచి రూ.8,000కోట్లకు పెంచే అవకాశం ఉందని, దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం కింద అధిక పని కల్పించే లక్ష్యంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరో పథకం ప్రధానమంత్రి కిసాన్ యోజనా.. ఈ యోజన కింద ఒక్కోరైతుకు సంవత్సరానికి 6,000 చొప్పున ఇస్తుండగా.. ఇప్పుడు దానిని రూ.8,000కి పెంచాలని భావిస్తోంది కేంద్ర ప్రభుత్వం. అయితే దీని గురించి తుది నిర్ణయం తీసుకోలేదని సమాచారం. 16విడద నిధులను ఫిబ్రవకి గానీ, మార్చిలో గాని విడుదల చేసే అవకాశం ఉంది. రాబోయే బడ్జెట్‌లో ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యఫాక్చరింగ్ ఆఫ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ పథకం మూడవ దశ ప్రారంభించే అవకాశం ఉందని సమాచారం.దీనికి దాదాపు 12,500కోట్లు కేటాయించే అవకాశం ఉంది.

# ఫ్రెంచ్ జర్నలిస్టుకు భారత్ నోటీసులు

**న్యూఢిల్లీ, జనవరి 24:** భారత్‌లో ఉన్న ఫ్రెంచ్ జర్నలిస్టు వెనెస్సా డౌగ్నాక్‌కి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నోటీసులు జారీచేసింది. డౌగ్నాక్ పని తీరు జాతీయ ప్రయోజనాలకు హాని కలిగిస్తుందని పేర్కొంది. భారత్ పట్ల ప్రతికూల అవగాహనను పెంపొందించేలా ఉన్నాయని ఆరోపించింది. 'వెనెస్సా పాత్రికేయ కార్యకలాపాలు హానికరమైనవి. అవి భారతదేశంపై పక్షపాత భావనను సృష్టించేలా ఉన్నాయి. అంతేకాకుండా శాంతికి భంగం కలిగించే అవకాశం ఉంది' అని హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే విదేశీయుల ప్రాంతీయ నమోదు కార్యాలయం పేర్కొంది. ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా కార్డును ఎందుకు ఉపసంహరించుకోకూడదో వెనెస్సా వివరణ ఇవ్వాలని కోరింది. శుక్రవారం జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు ముఖ్య అతిథిగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ భారత్‌కు రానున్న నేపథ్యంలోనే ఈ పరిణామం చోటు చేసుకుంది. గ్రామీణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో నక్సలైట్ల తిరుగుబాటు వంటి సమస్యలపై డౌగ్నాక్ కథనాలు రాసినట్లు తెలుస్తోంది. డౌగ్నాక్ నివేదికలు అన్నీ తప్పు అని వాటి ద్వారా సమాజంలో రుగ్మతలు రేకెత్తే ప్రమాదం ఉందని నోటీసులో పేర్కొన్నారు. అయితే వీక్లీ మ్యాగజైన్ లీ పాయింట్‌తో సహా పలు ఫ్రెంచ్ భాషా ప్రచరణలకు పాత్రికేయురాలిగా పనిచేస్తున్న డౌగ్నాక్, 22 యేళ్లుగా భారత్‌లోనే ఉన్నారు. ఈ సమయంలో అనేక సమస్యలపై ఆమె



నివేదికలు రూపొందించారు. ఈ నేపథ్యంలో రెండు దశాబ్దాల తర్వాత నోటీసులు జారీ చేయడం విశేషం. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచి నోటీసులు రావడంపై జర్నలిస్టు వెనెస్సా డౌగ్నాక్ స్పందించారు. 'భారత ప్రభుత్వం నుంచి నాకు నోటీసు వచ్చింది. కానీ నోటీసులో పేర్కొన్న ఆరోపణలన్నీ అవాస్తవం. వాటన్నింటినీ తిరస్కరిస్తున్నా. భారతదేశం నా ఇల్లు, నేను గాఢంగా ప్రేమించే, గౌరవించే దేశం. భారతీయ ప్రయోజనాలకు విఘాతం కలిగించే చర్యల్లో ఎప్పుడూ పాల్గొనలేదు' అని ఒ ప్రకటనలో పేర్కొన్నారు.



# అయోధ్యకు ఇప్పుడే వెళ్లొద్దు

## కేంద్ర మంత్రులకు మోడీ సూచన

**న్యూఢిల్లీ, జనవరి 24:** అయోధ్య రామమందిర దర్శనానికి ఇప్పుడు వెళ్లొద్దని మంత్రి వర్గానికి ప్రధాని మోడీ సూచించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయోధ్యలో నూతనంగా బాలరాముడిని దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు పోటెత్తడంతో విపరీతమైన రద్దీ నెలకొంది. ఈ పరిస్థితుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన కేబినెట్ మంత్రులకు కొన్ని సూచనలు చేసినట్లు సమాచారం. రద్దీ దృష్ట్యా ప్రస్తుతానికి అయోధ్య దర్శనాన్ని వాయిదా వేసుకోవాలని కోరినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయోధ్యలో రద్దీ ఎక్కువగా ఉంది. ఇలాంటి సమయంలో విఐపి ప్రోటోకాల్స్ వారికి అసౌకర్యం కలిగిస్తాయి. అందువల్ల కేంద్ర మంత్రులు మార్చిలో బాలరాముడిని దర్శించుకుంటే మంచిదని భావిస్తున్నా. ప్రస్తుతానికి మీరు అక్కడికి వెళ్లొద్దు అని బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో మోడీ సూచించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ అనంతరం సాధారణ భక్తులను అనుమతించడంతో అయోధ్యలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. తొలిరోజు సుమారు ఐదు లక్షల మంది దర్శించుకోగా బుధవారం కూడా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

రద్దీని తగ్గించేందుకు లఖ్‌నవ్ నుంచి అయోధ్యకు బస్సు సర్వీసులు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.ప్రైవేటు వాహనాలను అనుమతించడం లేదని తెలిపారు.



# జోడోయాత్రలో ఉద్రిక్తతలు..

## రాహుల్ భద్రతపై కాంగ్రెస్ ఆందోళన

**న్యూఢిల్లీ, జనవరి 24:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో అస్సాంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ యాత్రలో ఉద్రికత్త పరిస్థితులు చోటు చేసుకున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో రాహుల్ భద్రతపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఇటీవల చోటు చేసుకున్న భద్రతాపరమైన లోపాలను దానిలో ఎత్తిచూపారు. భారత్ జోడో న్యాయ యాత్ర గువాహటి నగరంలోకి ప్రవేశించకుండా పోలీసులు భారీగా బారికేడ్లను అడ్డుపెట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలు వీటిని తోసుకుని ముందుకు దూసుకెళ్లారు. దీంతో రెండు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుని ఉద్రిక్తతకు దారితీసింది. హింసాత్మక ఘటనలు, రెచ్చగొట్టడం, ప్రజా ఆస్తులకు నష్టం కలిగించడం, పోలీసు సిబ్బందిపై దాడి వంటి చర్యలకు కారణమయ్యారంటూ రాహుల్, ఇతర నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈక్రమంలోనే కేంద్ర హోంమంత్రికి ఖర్గే లేఖ రాశారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. పార్టీ పోస్టర్లను చించివేయడం, బిజెపి కార్యకర్తలు యాత్రను అడ్డుకోవడం, నేతలపై దాడి చేయడం వంటి అంశాలను లేఖలో ప్రస్తావించారు. సాక్ష్యాలు ఎదురుగా కనిపిస్తున్నప్పటికీ, ఈ ఘటనల్లో ప్రమేయం ఉన్న వ్యక్తుల్ని అదుపులోకి తీసుకోలేదని హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. 'ద్వేషం, భయాన్ని అస్సాం సిఎం వ్యాప్తి చేస్తున్నారు.

దేశంలో అత్యంత అవినీతిపరుడైన సిఎం ఆయన. ఆయన కోరుకునేదే మీడియా చూపిస్తోంది. ఈ రాష్ట్రాన్ని నడిపిస్తున్నది హిమంత కాదు. దీని రిమోట్ అమిత్‌షా చేతుల్లో ఉంది' అంటూ బుధవారం యాత్రలో భాగంగా రాహుల్ కార్యకర్తలతో మాట్లాడారు.

# అన్నివర్గాల అభ్యున్నతికి కృషిచేసిన కర్పూరీ ఠాకూర్



### ఎన్నికలముందు ప్రకటించి సొమ్ముచేసుకుంటున్న బిజెపి

### 1988 నుంచే జెడియు భారతరత్న ఇవ్వాలని డిమాండ్‌చేస్తోంది: బీహార్ సిఎం నితీష్‌కుమార్

**పాట్నా,జనవరి 24:** దివంగత ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి అని 1988లో ఆయన కన్నుమూసినప్పటినుంచి తాము ఆయనకు భారత రత్న ఇవ్వాలని డిమాండ్‌చేస్తున్నామని బీహార్ సిఎం నితీష్‌కుమార్ వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికలకు మూడునెలల ముందు ఎన్డీయే ప్రభుత్వం ఆయనకు ఇప్పటికయినా భారత రత్న ప్రకటించిందని సీఎం చెణుకులు విసిరారు. ఠాకూర్ కుమారుడు రామ్‌నాథ్‌తో కలిసి ఆయన 100వ జయంతిని పురస్కరించుకుని నివాళులర్పించిన నితీష్ నిరుపేదలు, వెనుకబడిన తరగతులు, అణగారిన వర్గాలకోసం ఎక్కువ పనిచేసారని, మద్యం నిషేధించారని, ఆయన చేసిన సేవలకు అనుగుణంగానే మనం ఆయన్ను స్మరించుకుంటున్నామని, ఆయన చూపించిన మార్గంలోనే ముందుకువెళుతున్నట్లు బీహార్ సిఎం వెల్లడించారు. ఆయన పదవిలో ఉన్నంతకాలం తన వారసుడిగా కుమారుడిని ప్రకటించలేదని, కనీసం ఆయన్ను మంత్రిగా కూడా చేయలేదని నితీష్‌కుమార్ గుర్తుచేసారు. నా సోదరుడు రామ్‌నాథ్‌ఠాకూర్ 2005నుంచి 2010వరకూ నామంత్రివర్గంలో సభ్యునిగా కొనసాగారని ప్రస్తుతం రాజ్యసభ సభ్యునిగా ఉన్నారని అన్నారు. కర్పూరి ఠాకూర్‌కు అవార్డు ఇవ్వడం ద్వారా ఆఘనత తామే కొట్టేయాలని ప్రధాని నరేంద్రమోడీ, ఆయన పార్టీ భావిస్తున్నాయని ఎద్దేవాచేసారు. అవార్డుప్రకటించిన తర్వాత ప్రధానిమోడీ ఆయన కుమారుడికి కాల్‌చేసారని చెప్పాడని, అయితే ప్రధానిమాత్రం ఇప్పటివరకూ తనకు కాల్‌చేయలేదన్నారు. అయితే బీహార్‌లోని బిజెపి ఇతర ఎన్డీయే మిత్రపక్షాలు మాత్రం దివంగత ఠాకూర్‌సేవలను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయని విమర్శించాయి. ఆర్జేడి నేత లాలూప్రసాద్‌యాదవ్ కూడా కర్పూరి ఠాకూర్ సన్నిహితుడే మాజీ ముఖ్యమంత్రి కూడా జన్‌నాయక్‌కు ఈ పురస్కారం అంతకుముందే దక్కాల్సి ఉందన్నారు. లాలూ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రామ్‌ప్రసాద్ ఆయన కేబినెట్‌లో మంత్రిగా ఉన్నారు. లోక్‌సభ ఎన్నికలకుముందు మాత్రమే కర్పూరీ ఠాకూర్‌సేవలు బిజెపికి గుర్తుకు వచ్చాయని ఎద్దేవాచేసారు. ఠాకూర్ చేసిన సేవలకు గుర్తుగా రాష్ట్రవ్యాప్తంగా కులగణనకు ఎందుకు వ్యతిరేకం అని ప్రశ్నించారు. 13.1 కోట్లమందిప్రజలు ఇప్పటికీ పూర్తి వెనుకబడిన కులాలకు చెందినవారే ఉన్నారన్నారు. కర్పూరీ ఠాకూర్‌పై నిజమైన గౌరవం ఉన్నట్లయితే కేంద్రం వెంటనే దేశవ్యాప్త కులగణన సర్వేకు ఆదేశించాలని రాహుల్ గాంధీ డిమాండ్‌చేసారు. దేశానికి న్యాయం జరగాలని, ఏదో చేసామన్న రాజకీయాలు కాదని అన్నారు. విపక్ష విమర్శలపై కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ మాట్లాడుతూ నితీష్‌కుమార్, లాలూ యాదవ్‌లు కాంగ్రెస్ ఒడిలో ఏళ్లతరబడి ఉన్నారని, అప్పుడు ఎందుకు చేయలేకపోయారని వారు పట్టుబట్టారు. రాష్ట్రంలో గతంలో ఉన్న ప్రభుత్వాలు ఏంచేసాయని కేంద్ర మాజీ మంత్రి రవి శంకర్‌ప్రసాద్ ప్రశ్నించారు.



సింగూరు నుంచి నీటిని విడుదల చేసిన దృశ్యం

# సింగూరు నుంచి ఘనపూర్‌కు నీరు

**పుల్కల్, జనవరి 24 ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లా పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టునుంచి బుధవారం మంజీరా బ్యారేజీకి (ఘన్‌పూర్ ఆయకట్టు) నీటినివిడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ సింగూరు ప్రాజెక్టు అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జెన్‌కో ఔట్‌ఫ్లో 2667 క్యూసెక్కులని అధికారి వివరించారు. ప్రాజెక్టునుంచి నీటిని విడుదల చేసినందున మంజీరా పరీవాహక ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని, పశువుల, గొర్రెల, మేకల కాపర్లు, చేపలవేటకు వెళ్లే వారు నదిలోకి వెళ్లకూడదని సూచించారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

## డిప్యూటీ సిఎంకు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల వినతి

**హైదరాబాద్,జనవరి 24,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ పెన్షనర్లు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్కను రాష్ట్రప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోరింది. ఈమేరకు బుధవారం అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ సి.చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు వారి మూలపెన్షన్ నుంచి 1శాతం సొమ్మును మినహాయించి పూర్తిస్థాయిలో వైద్యసదుపాయం కల్పించేందుకు పిఆర్‌సి కమిటి సూచించిన విధంగా గత ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ అది అమలుకు నోచుకోలేదన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న 3డిఆర్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు. అంతేకాకుండా ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్ చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని 85శాతం పెన్షనర్లు సభ్యులు గా ఉన్న తమ సంఘ భవన నిర్మాణానికి జిహెచ్‌ఎంసి పరిధిలో వెయ్యి గజాల స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ నరసింహారావు, పబ్లిసిటీ సెక్రటరీ ప్రహల్లాద్‌రావు, నల్గొండ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, హైదరాబాద్ అధ్యక్షుడు ఇందర్ సింగ్, రంగారెడ్డి అధ్యక్షులు గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్కకు వినతిపత్రం అందచేస్తున్న పెన్షనర్ల సంఘం ప్రతినిధులు

# రక్త హీనతపై తల్లిదండ్రులు అవగాహన ఏర్పరచుకోవాలి: మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** రక్త హీనతపై తల్లిదండ్రులు అవగాహన ఏర్పరచుకోవాలనీ, తద్వారా పిల్లలకు ఈ లోపం లేకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 13నుంచి 18 సంవత్సరాల బాలికలు ఆరోగ్యంగా ఉండాలంటే అందరూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బుధవారం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రక్త హీనత లేని భారత్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్, డీఎంహెచ్‌వో డా.వెంకటి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయా రెడ్డి పాల్గొన్నారు. రక్త పరీక్షలు చేయించుకుని కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవం రోజు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు రక్తహీనత లేని తెలంగాణ కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాను 8 భాగాలుగా విభజించారని చెప్పారు. ఆరోగ్యకరమైన బలమైన ఆహారం తీసుకోవాలనీ, ఆకు కూరలు, పండ్లు, విటమిన్లు లభించే ఆహారం తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో ఇప్పుడు 51 వేల మందికి రక్తహీనత ఉందనీ, వచ్చే సంవత్సరానికి 20 వేలకు తగ్గించాలని సూచించారు. ప్రభుత్వం అవసరమైన మందులు తయారు చేస్తుందనీ, భవిష్యత్తులో ఎవరూ మందులు వాడే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు.

## క్రికెట్ అభిమానులకు టిఎస్ఆర్టీసి శుభవార్త

# ఉప్పల్ స్టేడియంకు ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** క్రికెట్ అభిమానులకు టీఎస్ ఆర్టీసీ శుభవార్త తెలిపింది. ఉప్పల్‌లో జరిగే టెస్ట్ మ్యాచ్‌ను వీక్షించేందుకు వీలుగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఈనెల 25 నుంచి ఐదురోజుల పాటు ఉప్పల్ వేదికగా భారత్ ఇంగ్లండ్‌జట్ల మధ్య క్రికెట్ టెస్ట్ మ్యాచ్ జరుగనుంది. ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు సిద్ధపడుతున్న అభిమానుల రాకపోకలను సులభతరం చేసేందుకు ఐదురోజుల పాటు ఉప్పల్ స్టేడియంకు 60 ప్రత్యేక బస్సులను నడుపనుంది. స్టేడియం మీదుగా ఉప్పల్‌కు సాధారణ సర్వీసులతో పాటు మ్యాచ్ కోసం ఈ ప్రత్యేక బస్సులను కూడా నడుపుతున్నట్లు సజ్జన్నార్ వెల్లడించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి స్టేడియంకు ప్రతీరోజు ఉదయం 8 గంటలకు ప్రారంభమై తిరిగి సాయంత్రం 7 గంటలకు స్టేడియం నుంచి బయలుదేరతాయి. మ్యాచ్‌ని వీక్షించేందుకు ఈ ప్రత్యేక బస్సులను ఉపయోగించుకోవాల్సిందిగా క్రికెట్ అభిమానులను టీఎస్‌ఆర్టీసీ అభ్యర్థిస్తోందని సజ్జన్నార్ తన పోస్ట్ ద్వారా ప్రకటించారు.

# టిబెట్ సమగ్రత సార్వభౌమత్వానికి కాంగ్రెస్ మద్దతు

## దురాక్రమణలు ప్రోత్సహించని పంచశీల సూత్రాలకు కట్టుబాటు

### టిబెట్ ఎంపిలకు ఎఐసిసి కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, మంత్రి పొంగులేటి హామీ

**హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త :** టిబెట్ సమగ్రత సార్వభౌమత్వానికి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని టిబెట్ ఎంపిలకు ఏఐసిసిసి కార్యదర్శి తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ హామీ ఇచ్చారు. బుధవారం గాంధీభవన్‌లో టిబెట్ ఎంపిలు తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరీ, మన్సూర్ అలీఖాన్ లను కలిసి టిబెట్‌లో చైనా దురాగతాలను వివరించారు. చైనా దురాక్రమణ చేసిన ప్రాంతాల్లో కనీస పౌరహక్కులు కూడా లేకుండా నియంతృత్వవైఖరిని అవలంభిస్తున్నారని వారు తెలిపారు. మాట్లాడ టానికి కూడా అక్కడ హక్కులేదని, పత్రికా స్వేచ్ఛ వుండదని వారు తెలిపారు. చైనా దురాక్రమణలో అత్యంత దయనీయమైన నిర్బంధాల మధ్య చైనా ఆక్రమిత టిబెట్ ప్రజలు జీవిస్తున్నారని సభ్యసమాజం ఈ చైనా పోకడను ఖండించాలని అక్కడి ప్రజల పోరాటాలకు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. కాంగ్రెస్ తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షి మాట్లాడుతూ పంచశీలను ప్రపంచానికి నెహ్రూ బోధిం చారని శాంతియుత సహజీవనం కాంగ్రెస్ మూల సిద్ధాంతమని ఆమె తెలిపారు. పొరుగు దేశాలపై దురాక్రమణకు దిగకుండా సమానత్వం ఉమ్మడి ప్రయోజనాలు పెంపొందించుకోవాలనే సంకల్పం కాంగ్రెస్ పార్టీ విధానమని అన్ని రాజ్యాల ప్రాదేశిక సమగ్రతను గౌరవిస్తామని ఆమె వారికి హామీ ఇచ్చారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, ఎమ్మెల్సీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌లకు చైనా దురాక్రమణలో టిబెట్ బాధలు వివరించే పుస్తకాన్ని అందించారు.

# అత్యంత అవినీతి శాఖలో అబ్కారీ విభాగం

## ఎసిబి చీఫ్ ఆనంద్ ట్వీట్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** అబ్కారీ విభాగంపై ఎసిబి బాస్ సి.వి ఆనంద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అత్యంత అవినీతిగా మారిన సర్కారీ విభాగాలలో అబ్కారీ శాఖ కూడా చేరిందని బుధవారం ఆయన తన ట్విటర్‌లో తెలిపారు. పోలీసు, రవాణా, రెవెన్యూ విభాగాలు ఇప్పటికే అత్యంత అవినీతి విభాగాలుగా ముద్రపడగా ఇప్పుడు అబ్కారీ కూడా ఇందులో చేరిందని ఎక్స్ వేదికగా సి.వి. ఆనంద్ తెలిపారు. ఇంతకు ముందు సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా, సిటీ పోలీసు విభాగం అధిపతిగా, పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా పనిచేసి తనదైన ముద్రవేసిన ఆనంద్ అబ్కారీ విభాగంపై ఈ తరహా కామెంట్ చేయడం సంచలనం రేపుతోంది. అబ్కారీశాఖ పర్యవేక్షకుడుగా ఒక ఐఎఎస్ అధికారి, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి మరో ఐపిఎస్ అధికారిని సర్కారు నియమించడం తెలిసిందే. వీరిద్దరు సీనియర్ బ్యూరోక్రాట్లే కావడం గమనార్హం. ఈ క్రమంలో అబ్కారీ శాఖపై ఒక సీనియర్ ఐపిఎస్ అధికారి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆ శాఖ అధికారులు జీర్ణించుకోలేక పోతున్నారు.

# యూరియా సరఫరాలో కోత

## కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** వ్యవసాయ పంట భూములను కాపాడాలనే లక్ష్యంతో రాష్ట్రాలకు యూరియా సరఫరాను తగ్గించాలని కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానంగా తెలంగాణతో పాటు, వివిధ రాష్ట్రాల్లో యూరియా వినియోగం భారీగా జరుగుతుండటంతో భూసారం తగ్గిపోతోంది. ఫలితంగా దాని ప్రభావం పంటల దిగుబడిపై తీవ్రంగా చూపుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రాలకు సరఫరా చేసే యూరిలో కోత పెట్టనుంది. ఈ విషయాన్ని రాష్ట్రాలకు తెలియచేస్తూ సాధ్యమైనంత వరకూ వ్యవసాయంలో పంటల సాగుకు సంబంధించి యూరియా వాడకాన్ని వీలైనంత వరకూ తగ్గించేలా చూడాలని తెలంగాణతో పాటు, వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలను ఎరువులు, రసాయనాల మంత్రిత్వశాఖ ఆదేశించింది. రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రీయ ఎరువులు వినియోగించాలని సూచించింది. ఇదే సమయంలో యూరియా వినియోగం తగ్గించితే ఆమేరకు ప్రోత్సాహకాలు ఇస్తామని స్పష్టం చేసింది.

# వచ్చే బడ్జెట్లో రూ.40 వేల కోట్లు కేటాయించండి

## ఉద్యాన శాఖకు రూ. వెయ్యి కోట్లు

### ఆర్థిక శాఖకు వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రానున్న 2024-25 వార్షిక అంచనా బడ్జెట్‌లో వ్యవసాయానికి 40 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని ప్రతిపాదించింది. ఈ మేరకు ఆర్థికశాఖకు వ్యవసాయశాఖ ప్రతిపాదనలు సమర్పించింది. ప్రస్తుత 2023-24 ఆర్థి సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేసీఆర్ సర్కార్ 26,831 కోట్ల రూపాయలను కేటాయించింది. రైతు బంధు పథకం కింద ఏడాదికి వానాకాలం, యాసంగి సీజన్లకు ఎకరానికి 10వేలరూపాయలను రైతులకు గత ప్రభుత్వం పెట్టుబడి సాయంగా అంద చేసింది. అయితే రేవంతరెడ్డి ప్రభుత్వం దాన్ని 15 వేల రూపాయలకు పెంచుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాల్సి ఉంది. అంతే కుండా వ్యవసాయ రుణాలను 2 లక్షల రూపాయల వరకూ మాఫీ చేస్తామని మ్యానిఫేస్టోల్లో స్పష్టం చేసింది.

గత ప్రభుత్వం లక్ష రూపాయ లను మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించినా, అంతంత మాత్రంగానే అమలు చేసింది. దాదాపు 22 వేల కోట్ల రూపాయల చొప్పున పంట రుణాలను మాఫీ చేయల్సి ఉండగా, ఐదేళ్లలో 13 వేల కోట్ల రూపాయలను మాత్రమే చేసింది. ప్రస్తుత ప్రభుత్వం వీటిని 2 లక్షల రూపాయలకు రద్దు చేయాల్సి ఉండటంతో పాటు, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపా యలు, వరి పంటకు బోనస్‌గా 500 రూపా యలు ఇస్తామని వాగ్దానం చేసింది. అంతేకా కుండా ఇప్పటికే రైతు బీమా అమల్లో ఉండగా, కొత్తగా వానాకాలం నుండి పంటల బీమా పథకాన్ని కొత్తగా అందుబాటులోకి తీసుకురావా లని కాంగ్రెస్ సర్కార్ నిర్ణయించింది. దీంతో వీటన్నింటికీ మరింత భారం కానున్న నేపథ్యంలో 2024-25 వార్షిక అంచనా బడ్జెట్‌లో గత బడ్జెట్ కంటే అదనంగా మరో 14 వేల కోట్ల రూపాయ లతో మొత్తం 40వేల కోట్ల రూపాయలను కేటాయించాలని వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు చేసింది. ఇక ఉద్యానవన శాఖ వెయ్యి కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపగా, ఇందులో ఆయిల్ పామ్ సాగుకు 481 కోట్ల రూపాయలు అవసరమని ప్రతిపాదనల్లో పేర్కొంది.

# శ్రీ నిధి ఎండి పదవికి ఐఎఎస్

## సర్కార్‌కు స్త్రీనిధి ఉద్యోగుల సంక్షేమ సంఘం లేఖ

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** స్త్రీ నిధి క్రెడిట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎండి పదవికి ఐఎఎస్‌ను నియమించాలని స్త్రీ నిధి ఉద్యోగుల సంక్షేమ సంఘం తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్‌సింగ్ ఒక ప్రకటనలో గత కొన్ని సంవత్సరాల నుండి నాబార్డ్ రిటైర్డ్ అధికారి విద్యాసాగర్‌రెడ్డి ఎండీగా కొనసాగుతున్నారని తెలిపారు. ఆయనపై నిధుల మళ్లింపు వంటి అభియోగాలు ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఎండీతో సహా మరో 6గురు రిటైర్డ్ అధికారులు ఉన్నత పదవుల్లో ఏళ్లతరబడి కొనసాగుతున్నారని వివరించారు. దీంతో సీనియర్ అధికారులకు పదోన్న తులు రాకుండా పదవీ విరమణ చేస్తున్నారన్నారు. అలాగే స్త్రీ నిధిలో పనిచేస్తున్న 300 మంది ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర విభజన తదుపరి ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీనిధి ఫెడరేషన్‌లో 5గురు ఎండిలు మారినా, తెలంగాణలో మాత్రం 2011సంవత్సరంనుండి ఎండిగా విద్యాసాగర్ రెడ్డిఒక్కరే వ్యవహరిస్తున్నారు. రెండేండ్ల కాంట్రాక్టుపై వచ్చిన ఆయన 2022లో పదవీ విరమణ వయస్సు దాటినా అదే పదవిలో కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రత్యేక అజెండా హైకోర్టు తరలింపు వద్దు

## ప్రచారం ప్రారంభించిన అభ్యర్థులు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** వచ్చే మార్చిలో జరగనున్న తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ఎన్నికలు ఈ సారి గతం కంటె భిన్నంగా అత్యంత ఆసక్తికరంగా జరగనున్నాయి. మునుపు జరిగిన ఎన్నికలు న్యాయవాదుల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన అజెండాగా జరిగేవి. అభ్యర్థులు తామేం చేస్తామో చెబుతూ ప్రచారం చేసే వారు. కానీ, ఈ సారి అజెండా పూర్తిగా మారింది. ఇప్పుడున్న హైకోర్టును తరలించకుండా అడ్డుకునే వారికే ఓటు అంటూ నినాదం తెరపైకి వచ్చింది. హైకోర్టును రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బుద్వేలకు తరలింపుకు నిర్ణయం తీసుకోవడంతో పాటు 100 ఎకరాలు కేటా యిస్తూ ప్రభుత్వం జీవో 55 జారీ చేయడం ప్రధాన అంశంగా మారనుంది. హైకోర్టు తరలింపును ప్రస్తుత అడ్వకేట్స్ అసోసియేషన్‌తో పాటు మెజారిటి బార్ కౌన్సిల్ మెంబర్స్ సమర్థిస్తున్నారు. ఈ రెండు ప్రధాన సంఘాలు అభ్యంతరం చెప్పక పోవడంతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే హైకోర్టు తరలిం పుపై వేగంగా నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో రెండు దఫాలు చర్చించి భూకేటాయింపులు జరిపేందుకు కృషి చేశారని అంటున్నారు. హైకోర్టుకు భూకేటాయింపులు జరపడంతో న్యాయవాదుల్లో చీలిక వచ్చింది. తరలింపును సమర్థించే లాయర్లు, వద్దనే అడ్వకేట్లుగా విభజన రేఖ ఏర్పడింది. హైకోర్టును తరలించరాదని చెబుతున్న న్యాయవాదులు ఏకంగా హైకోర్టు పరిరక్షణ సమితిని ఏర్పాటు చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇప్పటికే పలు దఫాలు హైకోర్టును తరలించరాదని ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేశారు. నల్ల బ్యాడ్జీలు తరలించి నిరసన ప్రకటించారు. ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి న్యాయవాదుల ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అంతేగాక, త్వరలో జరగబోయే బార్ అసోసియే షన్ ఎన్నికల్లో హైకోర్టు తరలింపును నిలిపివేసేం దుకు కృషి చేసే వారినే గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఎన్నికల్లో పోటి చేయాలని నిర్ణయం తీసుకుని ప్రచారం చేస్తున్న అభ్యర్థులు కొందరు ఇప్పటికే ఉన్నత న్యాయస్థానాన్ని తరలించకుండా అడ్డుకుంటామని హామీలు గుప్పిస్తున్నారు. అసోసియేషన్ ఎన్నికల్లో 15 పోస్టులకు ఎన్నికలు జరుగుతాయి. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, మూడు కార్యదర్శులు పోస్టులు ( ఒకటి క్రీడా విభాగం ), కోశాధికారి, సంయుక్త కార్యదర్శి, 8 ఎగ్జిక్యూటివ్ కమిటి (ఈసి) పోస్టులు ఉంటాయి. ఈసీ పోస్టుల్లో ఒకటి మహిళలకు రిజర్వు చేశారు. మొత్తం 5 వేలకు పైగా సభ్యులున్నారు. ఇదిలా ఉండగా, వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాలకు చెందిన భూములను హైకోర్టుకు కేటాయించరాదని సంబంధిత వర్సిటీల విద్యార్థులు ఆందోళన బాట పట్టిన విషయం తెలిసిందే.

# బిఆర్ఎస్‌ను చంపి ప్రజాస్వామ్యాన్ని బ్రతికించిన కాంగ్రెస్

## మోడీ వద్ద మెప్పుపొందేందుకు రాహుల్ అడ్డుకుంటున్న అస్సోం సిఎం

## అద్వానీ త్యాగం గుర్తించని బిజెపి

## బిజెపి శాశ్వతంగా అధికారంలో ఉంటుందనేది భ్రమ

## టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్,జనవరి24,ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌ను చంపి ప్రజాస్వామ్యంను కాంగ్రెస్ బ్రతికించిందని, ప్రతిపక్షాల గొంతు బిఆర్ఎస్ నొక్కేస్తే మేం ప్రజాస్వామ్యయుతంగా అందరికి మాట్లాడే స్వేచ్ఛ ఇస్తున్నామని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ బిజెపి శాశ్వతంగా అధికారంలో ఉంటుందని భ్రమలో ఆ పార్టీ నాయకులు ఉన్నారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గతంలో సిఎంను కలిసే ఛాన్స్ లభించేంది కాదు అందుకే వారు ఇప్పుడు అవకాశం కల్పించిన ముఖ్య మంత్రిని కలిసేందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వచ్చారని అన్నారు. తొమ్మిదేళ్ళలో దక్కని అవకాశం సిఎం రేవంత్‌రెడ్డి రెండు నెలలోనే వారికి కల్పించాడని అన్నారు. రేవంత్‌గురించి మాట్లాడే అర్హత కెటిఆర్‌కు లేదు. రాహుల్‌గాంధీ న్యాయ యాత్రపై అస్సాం ముఖ్యమంత్రి ఆంక్షలు పెట్టడం మోడి మెప్పు పొందడానికే అని ఆయన ఆరోపించారు. అయోధ్య గుడికోసం అద్వాని దేశమంతా తిరిగారని రామాలయం కట్టాలని ప్రచారం చేశారని అలాంటి అద్వానిని కనీసం ఎందుకు సన్మానించలేదని ఆయన ప్రశ్నించారు. సొంత పార్టీ నేతలు అద్వాని త్యాగం గుర్తించేదు ఇక కాంగ్రెస్ నాయకుల త్యాగం గుర్తిస్తుందా అన్నారు.

# మేడారం జాతరకు చురుగ్గా ఏర్పాట్లు : గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** మేడారం సమక్క, సారక్క జాతరకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. సందర్శకుల సౌకర్యార్థం చేపట్టిన పనుల్లో వేగం పెంచి, త్వరతగతిన పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ శరత్ అధికారులకు సూచించారు. క్యూలైనట్లు, తాగు నీరుత తదితర పనులును పర్యవేక్షించారు. మేడారంలో జరుగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలించినట్లు గిరిజన సంక్షేమ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. సివిల్ పనులు మరో ఏడు రోజుల్లో పూర్తవుతాయని, రద్దీ నిర్వహణపై కేంద్రీకరించాలని పేర్కొన్నారు. జంపన్నవాగులో లోతైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రమాదాలు జరగకుండా పటిష్టచర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర వైద్యం కోసం ఎక్కువ సంఖ్యలో మినీ అంబులెన్స్ వంటి వాటిని అందుబాటులో ఉంచాలని చెప్పారు.

# రిజర్వాయర్లలో సోలార్ విద్యుత్ కేంద్రాలు వద్దు

## ప్రభుత్వానికి ఫిషరీస్ ఫెడరేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న వివిధ జలాశయాలపై నీటిపై తేలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయవద్దని తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అటువంటి ప్రతిపాదనలను విరమించుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని 130 రిజర్వాయర్లలో దాదాపు 2 లక్షల మంది మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారని చెప్పారు. వీటిపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే మత్స్యకారుల చేపల వేటకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది.

# మాకు న్యాయం చేయండి

## సీఎం రేవంత్‌కు తొలగించిన ఆర్టీసీ ఉద్యోగుల మొర

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** అకారణంగా ఉద్యోగాల నుంచి తొలగించిన తమను ఆదుకోవాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ కార్మికులు మొర పెట్టుకున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చిన్నచిన్న కారణాలతో తమను ఉద్యోగాల నుంచి తొలగించారంటూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 1500 మంది కార్మికులు బుధవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసానికి వచ్చారు. తమ గోడు చెప్పుకునేందుకు సీఎంను కలవాలని సెక్యూరిటీ సిబ్బందిని కోరగా వారు నిరాకరించారు. సీఎంను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు కేవలం ముగ్గురికి మాత్రమే అనుమతించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తమకు అన్యాయం జరిగిందనీ, న్యాయం చేయాలని కోరారు. తమ సమస్యపై సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారనీ, త్వరలోనే ఉద్యోగాలు వస్తాయన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా కార్మికులు వ్యక్తం చేశారు.

# లోక్‌సభ ఎన్నికల్లో యుత్‌కాంగ్రెస్ క్రియాశీలంగా పనిచేయాలి

## తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జి దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్,జనవరి 24,ప్రభాతవార్త :** లోక్‌సభ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు క్రియాశీలంగా పనిచేయాలని దేశంలో 2024 ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ తెలంగాణ నుంచి రావడానికి తోడ్పడాలని తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి కోరారు. గాంధీ భవన్‌లో బుధవారం తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల్లో క్రియాశీలంగా పనిచేసినవారికి సర్టిఫికెట్ ఆమెపంపిణీ చేశారు. ఈ సందర్భంగా దీప మాట్లాడుతూ పార్లమెంట్ నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి ఒక యూత్ నాయ కుడిని ఇంచార్జీగా నియమిస్తామని తెలిపారు. గ్రామాల్లో యువతకు దేశంలో జరిగే పరిస్థితి తెలుపాలని కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో చేంజ్‌ఏ జెంట్లుగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పనిచే యాలని ఆమె కోరారు. 2024 లోక్‌సభ ఎన్ని కలకు దిశను నిర్దేశనం చేశారు.

ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెంబర్ నాసర్, పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ మాజీ ఎమ్మెల్యే వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల ఆర్థికాభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అణగారిన వర్గాలుగా ఉన్న ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనార్టీలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని దానికి అనుగుణంగా పార్టీపరంగా నేను ప్రభుత్వ పరంగా ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క విధానాలు రూపొందించి అమలు చేస్తామని ఎస్సీఎస్టీ, బిసి మైనార్టీ వర్గాల రాష్ట్రప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. గాంధీభవన్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అధ్యక్షతన బుధవారం టిపిసిసి దళిత కాంగ్రెస్ ఓబిసిసెల్ మైనార్టీ సెల్ చైర్మన్‌లతో ఆయన సమావేశమైనారు. ఈ సమావేశంలో బిసి సెల్‌చైర్మన్ నూతి శ్రీకాంత్, డిసిసి అధ్యక్షుడు సమీరుల్లా పాల్గొన్నారు.అనతంరం విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణలో 85శాతం మంది ఎస్సీఎస్టీ బిసి మైనార్టీలే అని ఆయన తెలిపారు. ఆ తరగతులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామిలు అమలు చేస్తాం అని ఆయన వివరించారు.

# తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు కృషి

## ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లురవి

**హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రయోజనాలు పరిరక్షణకు కేంద్రం నుంచి అనుమ తులు వెంటనే తీసుకొచ్చేందుకు కృషిచేస్తానని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా పనిచేస్తామని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి అన్నారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ నా పదవి స్వీకరణకు అందరు రావాలనికోరారు. జాతీయ స్థాయిలో పాలమూరు రంగారెడ్డి క్లియరెన్స్ చేయాల్సి వుంది దానికి ప్రాధాన్యత ఇస్తాను. ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు డిఫెన్స్‌క్లియరెన్స్ పనులు విభజనహామిలు పైస్పష్టత తీసుకొచ్చేలా కృషిచేస్తా అని తెలిపారు. తెలంగాణకు శబరీహౌజ్, పటౌడీ హౌజ్ భూమికేటాయింపులు సెంట్రల్‌మినిస్టర్‌వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వాటి కోసం ప్రయత్నిస్తామని తెలిపారు.

# నామినేటెడ్ ఎమ్మెల్సీల నియామకాలపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

## విచారణ ఫిబ్రవరి 8కి వాయిదా

**హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త :** గవర్నర్ కోటాలో నామినేటెడ్ ఎమ్మెల్సీల నియామకాలను నిలుపుదల చేస్తూ గవర్నర్ తీసుకున్న నిర్ణయంపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 8 కి వాయిదావేసింది. నామినేటెడ్ కోటాలో రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరి నియామకానికి సంబంధించిన ఫైలును గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు పంపగా ఆమె తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్ , కుర్ర సత్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం మరోమారు విచారించింది. గవర్నర్ చర్య రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆర్టికల్ 171 ప్రకారం మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ నిలిపివేయడానికి వీలుకాదని న్యాయవాది విన్నవించారు. గవర్నర్‌తన పరిధి దాటి వ్యవహరించారని తెలిపారు. వెంటనే ఆ ఇద్దరి నియామకాలను ఆమోదించాలని అభ్యర్థించారు. గవర్నర్ నియామ కంపై స్టే ఇవ్వాలని కోరారు. ఆ తర్వాత గవర్నర్ తరపు న్యాయవాది వాదిస్తూరాజ్యాంగంలోని ఆర్టికల్ 361 ప్రకారం పిటిషన్‌కు విచారణార్హత లేదని విన్నవించారు.నామినేటెడ్ ఎమ్మెల్యేలుగా నియామకాలకు సంబంధించి కొన్ని మార్గద ర్శకాలు ఉంటాయని, వాటి ప్రకారమే గవర్నర్ తిరస్కరించారని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇదిలాఉండగా , నామినేటెడ్ ఎమ్మెల్సీల ఫైలును నిరుడు సెప్టెంబర్ 19న గవర్నర్ తిరస్కరించిన విషయం తెలిసిందే.

# పార్లమెంట్ ఎన్నికలపై మంత్రులతో చర్చలు

## పొంగులేటి ఇంటికి వెళ్లిన దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్,జనవరి24,ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ రెవెన్యూ, గృహనిర్మాణ,సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటికి బుధవారం వెళ్ళారు. పొంగులేటి ఆమెను అతిథి మర్యాదలతో సత్కరించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహంపై వారిద్దరు చర్చించారు. ముఖ్యంగా తెలంగాణలో సమకాలిన రాజకీయాలు కాంగ్రెస్‌కు అనుకూల పరిస్థితులు కార్యకర్తలను ఎన్నికలకు సమాయత్త పరచడం అంశంపై వారిద్దరు చర్చించారు. అసెంబ్లీ ఎన్నికల కంటే రెట్టింపు ఉత్సాహంతో పనిచేసేలా కార్యకర్తలను తయారిస్తామని శ్రీనివాసరెడ్డి హామి ఇచ్చారు. శ్రీనివాసరెడ్డి ఆహ్వానం మేరకు ఆమె ఆయన నివాసంకు వెళ్ళారు.

# పలువురు ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో ఓ వెలుగు వెలిగి కీలక స్థానాల్లో పనిచేసి ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్న పలువురు ఐఎఎస్‌లకు పోస్టింగ్‌లనిస్తూ ప్రభుత్వం ఉతనతర్వులు జారీ చేసింది. 1997 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి ఎన్ శ్రీధర్‌ను ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమిస్తూ బుధవారం ప్రభుత్వం జీవో జారీ చేసింది. అదేవిధంగా డి.అమోయ్‌కుమార్‌ను పశుసంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీగా నియమించగా, టి వినయ్ కృష్ణారెడ్డిని వైద్యఆరోగ్య శాఖ జాయింట్ సెక్రటరీగా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న హరీష్‌ను ఆర్ అండ్ బీ జాయింట్ సెక్రటరీగా, పి కాత్యాయనీదేవిని టీఎస్ఐఆర్డీ సీఈవోగా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న మరో నాన్ క్యాడర్ ఐఎఎస్ అధికారి సుశీల్‌కుమార్‌ను గనుల శాఖ డైరెక్టర్‌గా నియమిసూనత సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

## హైకోర్టుకు వ్యవసాయ వర్సిటీ భూములు కేటాయింపుపై ఆందోళనలు ఉధృతం

# విద్యార్థిని పట్ల పోలీసుల అమానుషం జుట్టుపట్టి ఈడ్చిన మహిళా కానిస్టేబుల్



హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: రాష్ట్ర హైకోర్టుకు వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయ భూములు కేటాయించడం నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరుతూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు రోజు రోజుకు ఉధృత మవుతున్నాయి. వామపక్ష విద్యార్థి సంఘాల తో పాటు , ఎబివిపి విద్యార్థులు కూడా ప్రతి రోజు ఏదో ఒక కార్యక్రమం చేపడుతున్నారు. బుధవారం ఎబివిపి చేపట్టిన ఆందోళనపై పోలీసులు కర్కశంగా వ్యవహరించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి ) మహిళా కార్యకర్తపై పోలీస్ కానిస్టేబుల్ జుట్టుపట్టి ఈడ్చుకు పోయిన సంఘటనపై విద్యార్థి,మహిళా సంఘాలు మండిపడు తున్నాయి. స్కూటర్‌పై వెళుతున్న ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు విద్యార్థినిని స్కూటర్‌పై వెళుతూనే ఈడ్చుకోని పోవడం, సదరు విద్యార్థిని బాధను తట్టుకోలేక కింద పడిపోయిన సంఘటన సోషల్‌మీడియాలో కూడా వైరల్ అయి సంచలనం సృష్టించింది. పోలీసులు కనికరంలేకుండా వ్యవహరించారు. ఈఘటనపై స్పందించేందుకు పోలీసులు నిరాకరించారు.

# బెంగళూరులో 12 యేళ్ల బాలుడి మిస్సింగ్

## మూడు రోజుల తరువాత హైదరాబాద్‌లో లభ్యం

## బాలుడి ఆచూకి తెలిపిన సోషల్ మీడియా

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** బెంగళూరు నగరంలో నివసించే 12 ఏళ్ల బాలుడు పరిణవ్ ఆదివారం నాడు తన ఇంటి నుంచి ట్యూషన్ కోసం బయటకు వెళ్లాడు. మధ్యాహ్నం రె ండు గంటల సమయంలో ఇంటికి రావాల్సి వుంది. అయితే అతను ఇంటికి రాలేదు. దీంతో పరిణవ్ తల్లిదండ్రులు కంగారుపడి దీనిపై అక్కడి పోలీసులకు ఫిర్యాదు చే శారు. పోలీసులు వెంటనే రంగంలో దిగి ఆయా ప్రాంతాల సిసి కెమెరాలను గమనించగా పరిణవ్ పలుచోట్ల బస్సు ఎక్కి మెజిస్టిక్ స్టేషన్‌కు వచ్చినట్లు తేలింది. అక్కడి నుంచి కనిపించలేదు. దీనిపై బెంగళూరు పోలీసుల విచారణ ఓవైపు కొనసాగుతుం డగానే బాలుడి తల్లితండ్రులు తమ కుమారుడి ఆచూకీ కోసం సోషల్ మీడియాలో పో స్టింగులు వుంచి ఎవరైనా గమనిస్తే వెంటనే సమాచారం తెలపాలని వేడుకున్నారు. అయితే ఇదే సమయంలో పరిణవ్ పోలీసులకు టోకరా వేస్తూ ఒక బస్సు నుంచి మ రో బస్సును వెంట వెంటనే మారుస్తూ మెజిస్టిక్ స్టేషన్ నుంచి చైన్నై వెళ్లే బస్సులో చైన్నైకి వెళ్లాడు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు బస్సులో వచ్చాడు. బస్సులో ప్రయా ణించే సమయంలో అతని వద్ద కేవలం వంద రూపాయలు మాత్రమే వుంది. అయితే తన వద్ద వున్న పార్కర్ పెన్‌లను అమ్ముతూ ఆ బాలుడు బెంగళూరు నుంచి చై న్నై మీదుగా హైదరాబాద్‌కు చేరుకుని బుధవారం ఉదయం నాంపల్లి మెట్రో స్టేషన్‌లో తచ్చాడుతుండగా ఇదే సమయంలో బెంగళూరు నగరానికి చెందిన ఓ వ్యక్తి మెట్రో స్టేషన్‌కు రాగా ఈ బాలుడిని గమనించి వెంటనే దీనిపై బాలుడి తల్లిదండ్రులతో పాటు పోలీసులకు సమాచారం అందించాడు. ఈ క్రమంలో ఆ బాలుడు పారిపో యేందుకు ప్రయత్నించగా ఆ వ్యక్తి అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించాడు. దీని తరువాత పోలీసులు ఆ బాలుడిని తమ అదుపులోకి తీసుకుని బెంగళూరు నగరం నుంచి వచ్చిన బాలుడి తల్లిదండ్రులకు అప్పగించడంతో మిస్సి ంగ్ కథ సుఖాంతమయ్యింది.



సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ తదితరులు

# చట్టసభల్లో మాదిగల శాతం తగ్గించే కుట్ర : మందకృష్ణమాదిగ

**హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త:** రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క చట్టసభల్లో మాదిగల శాతం తగ్గించే కుట్రలకు తెరలేపారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ దొరలపాలన చేస్తే.. రేవంత్‌రెడ్డి పట్వారీ పాలన చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నియామకాల్లో పాదర్శకత కంటే ..కులతత్వానికే పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని ఎస్సీ రిజర్వేషన్ అంశం సుప్రీంకోర్టులో ఉందని వర్గీకరణ జరిగేవరకు ప్రభుత్వ నియామకాలు చేపట్టవద్ద న్నారు. ఇండియా కూటమి నుంచి ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని ప్రకటన చేయడంతోపాటు కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే లేఖ రాసినప్పుడే ఆపార్టీని మాదిగలు విశ్వసిస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మాదిగలకు జరుగుతున్న అన్యాయాలను సరిచేయకపోతే వారి ఆవేదన అగ్రజ్వాలలుగా మూరే ప్రమాదం ఉందని మందకృష్ణ హెచ్చరించారు.

# ఎంపీ సీటుకు రూ.15కోట్లు డిమాండ్ చేసిన డికె అరుణ

## నిజం కాదంటే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పకుంటా: చల్లా వంశీచందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వంశీచందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 24, ప్రభాతవార్త :** 2019పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మహ బూబ్‌నగర్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేయాలంటూ తనకు రూ.15కోట్లు ఇవ్వాలని డీకే అరుణ డిమాండ్ చేశారని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్‌రెడ్డి ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జేజేఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. డీకే అరుణ ఎంపీగా పోటీ చేయాలంటే రూ.15కోట్లు డిమాండ్ చేసిన మాట నిజం కాకపోతే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని ఏదైనా రామాలయంలో నిలబడి నిజం కాదని ఒప్పుకోవాలని చెప్పారు. ఆమె నిజమైన రాముడి భక్తురాలు అయితే దేవుడి ఆలయంలో ముందు ఒప్పుకోవాలని సవాల్ విసిరారు. కార్యకర్తలే తమకు ధైర్యం అని, వారే తమ బలగమని స్పష్టం చేశారు. పార్లమెంటన ఎన్నికల్లో ఎవరిని నిలబెట్టినా అధిష్టానం ఎవరికి సీటు ఇచ్చినా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయాలంటే మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి మధుసూదన్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, అనిరుధ్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, చిట్టెం పర్ణికా రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

# రీజినల్ రింగ్‌రోడ్డు భూ సేకరణ నిధులు విడుదల చేయండి

## సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** భారతమాల ఫేజ్ 1 కింద రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్న రీజినల్ రింగ్‌రోడ్డు భూసేకరణ వ్యయంలో 50శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఎన్‌హెచ్ ఏఐకి జమ చేయాలని కోరుతూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. రూ. 26వేల కోట్ల అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన తలమానిక ప్రాజెక్టు ఆర్ఆర్ఆర్‌కు నిర్మాణ వ్యయం మొత్తం కేంద్రమే భరించనుందని లేఖలో వెల్లడించారు. 350కిలోమీటర్ల ఈ రహదారికి భూసేకరణ వ్యయంలో 50శాతం కేంద్రం,50శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాలిన్స ఉందని గుర్తుచేశారు. ఈ మేరకు ఒప్పందం జరిగిందని తెలిపారు. ఈ విషయమై అనేకసార్లు ఉత్తరభాగానికి అవసరమైన నిధులు రూ. 2585 కోట్లను విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వానికి లేఖలు రాసినా స్పందించలేదని తెలి పారు. గతంలో తాను స్వయంగా లేఖలు రాశానని, ఈ విషయంలో ప్రత్యేక చోరవ చూపాలని లేఖలో కోరారు.

# మేడిగడ్డ కొంపముంచిన సెకాంట్‌ఫైల్ విధానం

## ఈ విధానంలో ఎల్‌అండ్‌టికి కూడా అనుభవలేమి

## దేశంలో కట్టిన మొదటి ప్రాజెక్టు కాళేశ్వరం

హైదరాబాద్, జనవరి 24,ప్రభాతవార్త: మేడిగడ్డ ప్రాజెక్టు బీటలవారి కుంగిపోవడానికి సెకాంట్‌ఫైల్ విధానమే కారణమని ఇంజనీర్ నిపుణులు అంటున్నారు. సెకాంట్‌ఫైల్డ్ విధానంతో దేశంలోనే తొలిసారి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించారు. ఈ సంస్థ కట్టిన ఎల్ అండ్ టి కూడా సెకాంట్‌ఫైల్ విధానంపై అనుభవరాహిత్యం ఉండటంతో తెలంగాణ సమాజంకు ఒక గుదిబం డగా మారింది, సెకాంట్ ఫైల్డ్ వాల్ అనేది నేల కోతకు గురికాకుండా అదేవిధంగా నీరు చొచ్చుకొని రాకుండా నిరోధిస్తూ ప్రైమరీ ఫీమేల్ ఫైల్స్, సెకండరీ మేల్ ఫైల్స్ రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయడం జరుగుతుంది. స్టీల్‌తో చేసిన బార్ కేజ్‌లు డబ్ల్యు, హెచ్ లేదా ఐబిమ్ విభాగాలతో మూడునుంచి ఐదుఅంగుళాల వరకు పెనవేసుకొని వుంటాయి. సెకాంట్ ఫైలింగ్ విధానం ఇంతవరకు భారతీయ ఇంజనీర్లకు కూడా అనుభవంలేదు. సెకాంట్‌ఫైలింగ్ విధానం సరిగా అమలు చేయక పోవడంతో నీరు చొచ్చుకుపోయి రాఫ్ట్‌ల కింద ఇసుకకొట్టుకుపోయి పునాదులు బలహీన పడటానికి కారణం కావొచ్చని ఇంజినీరింగ్ నిపుణులు అంటున్నారు. మెటిరియల్ వాడకంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదనే వాదనను నిపుణులు కొట్టిపారేస్తున్నారు. ఎం25కాంక్రిట్ వాడారాని ఇంతకంటే గొప్ప మెటిరియల్ ఉండదని అయితే సెకాంట్‌ఫైలింగ్ విధానమేవల్లనే ప్రతి బ్లాక్ నుంచి ఇసుక కొట్టుకుకొని పోడంతో రాఫ్ట్‌ఫౌండేషన్ అప్పర్ ఆప్రాన్ డౌన్ ఆప్రాన్ రెండు మీటర్లు, నాలుగు మీటర్లు మందంతో ఉన్నా కూడా దానిపై గేట్లబరువు ఇతర లోడ్ పెరగడం కూడా మేడిగడ్డ 7వబ్లాక్‌లోని 19,20,21పియర్స్ కుంగుబాటుకు కారణమైంది. 8 బ్లాక్‌లు 87 పియర్స్‌తో నిర్మించిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లోని మేడిగడ్డ ప్రాజెక్టులో 5,6బ్లాక్‌ల నుంచి కూడా అత్యంత బరువైన దిమ్మెలు కూడా వందమీటర్ల దూరం వరకు కొట్టుకుని పోవడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. సెకాంట్‌ఫైలింగ్ విధానంలోని లోపాలను వెల్లడించాలంటే అంతర్జా తీయ ఇంజనీరు నిపుణుల సహకారం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లోని లక్ష్మీ,సరస్వతి, పార్వతి బ్యారేజీల డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపభూయిష్టంగా వుండటం వల్లే గత మూడు సంవత్సరాలుగా అనేక సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయి. పియర్స్ దిమ్మలు పగుళ్ళువారుతున్నా అధికారులు కనీసం తనిఖీ చేసుకోలేదు. దీనితో జాతీయ డ్యామ్ సేఫ్టీ అథార్టీ మేడిగడ్డలో నీటిని నిల్వచేయవద్దని చెప్పడంతో అందులోంచి నీటిని విడుదల చేశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథార్టీ అడిగిన సమాచారం ఇవ్వకుండా తాత్సారం చేయడం కూడా పలు అనుమానాలుకు తావు ఇస్తున్నది. ఇటీవల విజిలెన్స్ డైరెక్టర్ రాజీవ్ రతన్ మేడిగడ్డ సందర్శించి రాజీవ్ రతన్ బృందం రెండు రోజులుగా మహదేవ్‌పూర్‌లో తనిఖీ చేసి నివేదికను కూడా సిద్ధం చేశారు. హార్డ్‌డిస్కులు, ఫైళ్ళు ఇంకా ఎక్కడ దాచినారనే విషయంలో పక్కా సమాచారం ఆయన సేకరించారు. కాళేశ్వరం నుంచి అధికారుల బృందం మేడిగడ్డ బ్యారేజి వరకు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఏడో బ్లాక్‌లో దెబ్బతిన్న పియర్స్‌ను కూడా రాజీవ్‌రతన్ బృందం పరిశీలించింది. మేడిగడ్డ ప్రాజెక్టు మరమ్మతులు చేసే ముందు అంతర్జాతీయ నిపుణలతో విచారణచేయిస్తేనే దాని మరమ్మతులు చేయడానికి నిర్ణయం తీసుకోవాలి. సెకాంట్‌ఫైలింగ్ విధానంపై అనుభవంలేని సంస్థ నిర్మించిన ఈ ప్రాజెక్టుకు ఇదే సమస్య మరికొన్నిరోజుల్లో ఇతర బ్లాక్‌లకు విస్తరించే అవకాశం లేకపోలేదు. కేంద్రజలశక్తి సంస్థ కేంద్రజలసంఘం కమిటి నిపుణులు విదేశీ సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది.

# మార్చి 8, 10తేదీలలో క్రెడాయ్ ప్రాపర్టీ షో

## హైటెక్స్ వేదికగా అద్భుత షో వినియోగదారులకు వరం 29శాతం వృద్ధిరేటు 2024 రియల్, నిర్మాణ రంగాలకు శుభసూచకం: క్రెడాయ్ ప్రతినిధుల వెల్లడి



బుధవారం హైదరాబాద్ ప్రాపర్టీ షో బ్రోచర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** క్రెడాయ్ ప్రాపర్టీ షోను మార్చి 8, 10తేదీలలో నిర్వహించనున్నట్లు ప్రతినిధులు ప్రకటించారు. బుధవారం ఈ మేరకు హైదరాబాద్ ప్రాపర్టీ షో 13వ ఎడిషన్ నిర్వహణ తేదీలను క్రెడాయ్ ప్రకటించింది. ఈ షోద్వారా ఒకేచోట అత్యధిక సంఖ్యలో పెద్దపెద్ద రియల్, నిర్మాణ సంస్థలకు చెందిన అత్యుత్తమ గృహాలను, వెంచర్లను అందుబాటులో ఉంచనున్నారు. ఉత్తమ డీల్స్‌ను వినియోగదారులకు అందుబాటులో పెట్టనున్నారు. దేశంలోని ప్రతిష్టాత్మక ప్రయివేట్ రియల్ ఎస్టేట్ డెవలపర్ల అత్యున్నత సంస్థగా ప్రఖ్యాతిగాంచిన కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తన 13వ ఎడిషన్ క్రెడాయ్ ప్రాపర్టీ షోను మార్చి 8, 10తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపింది. హైటెక్స్‌లో జరగనున్న ఈ ప్రఖ్యాత షోలో అత్యుత్తమ అవకాశం కల్పించేందుకు క్రెడాయ్ ఏర్పాట్లు చేస్తోంది. అతిపెద్ద రియల్ ఎస్టేట్ ప్రాపర్టీ షో క్రెడాయ్ ఆధ్వర్యంలో జరగనుండగా, ఇందులో ప్రజలు తమ బడ్జెట్ ఆధారంగా ఎంచుకున్న కలలను నెరవేర్చుకునేందుకు వీలు కల్గనుంది. కొనుగోలుదారులు నేరుగా బిల్డర్లను, డెవలపర్లను కలుసుకోవచ్చు. వారితో తమ అవసరాలపై చర్చించేందుకు అవకాశం కలుగనుంది. హైదరాబాద్‌లో జరుగుతున్న అబివృద్ధి, పారిశ్రామీకరణ, హౌజింగ్, కమర్షియల్ అవసరాల వంటివాటిపై దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సందర్భంగా క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు వి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో అత్యంత నివాసయోగ్యమైన హైదరాబాద్ నవగరం గురినతంపు పొందిందన్నారు. ఈ నగరం రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో స్థిరమైన పెరుగుదలను కనబరుస్తోందన్నారు. ప్రాపర్టీ ధరలు పెరుగుతున్నప్పటికీ నగరం గృహ వినియోగదారులను ఆకర్శిస్తూనే ఉన్నదన్నారు. 2023లో 25శాతం పెరుగుదల నమోదైందన్నారు. ఈ కాలంలో 6268 ఒప్పందాలు జరిగాయన్నారు. ఈ ఆస్తుల విలువ రూ. 3741 కోట్లుగా పేర్కొన్నారు. గతేడాదితో పోలిస్తే 29శాతం వృద్ధిరేటును నమోదు చేసుకుందని తెలిపారు. 2024లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ భవిష్యత్తు అవసరాలకు ఆశాజనకంగా కనిపిస్తుందని చెప్పారు. నగరం వృద్ధి జోరు కనబరుసోనతందని, ప్రభుత్వం రూ. 40వేల కోట్ల పెట్టుబడులను ఆకరినశధంచడం శుభపరిణామంగా అభివర్ణించారు. ఈ సమావేశంలో బి జగన్నాథరావు, కొత్తపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ భద్రత

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా శుక్రవారం నాడు జరగనున్న గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్రంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ విషయమై కేంద్రం జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో భద్రతను ముమ్మరం చేశారు. భారత్‌లో ప్రముఖులను టార్గెట్ చేస్తూ డ్రోన్లతో దాడులకు పాల్పడేందుకు పాకిస్తాన్ ప్రేరేపిత ఐఎస్ఐతో పాటు మరికొన్ని ఉ గ్రవాద సంస్థలు ప్రయత్నిస్తున్నట్లు నిఘా వర్గాలు ఇంతకు ముందే హెచ్చరించడం తెలిసిందే. జమ్మూ కాశ్మీర్ , పంజాబ్‌లలో పలుచోట్ల కొన్ని నెలలుగా డ్రోన్ల ద్వారా ఉగ్రవాదులు దాడులకు యత్నించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో గణతంత్ర దినోత్సవాల సంద ర్భంగా బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని కేంద్రం కోరింది.

ఇదిలావుండగా గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని మావోయిస్టులు బ్లాక్ డే పాటించడం తెలిసిందే. ఇటీవల ఛత్తీస్‌గడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లలో ఐదుగురు నక్సలైట్లు మరణించడంతో వారు ప్రతీకార చర్యలకు పాల్పడే వీలుందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లో నక్సలైట్ల ప్రాబల్యం వున్న గ్రామాలలో పోలీసు శాఖ భద్రతను కట్టుదిట్టం చేసింది.

# నార్త్‌బ్లాక్‌లో కొత్త బడ్జెట్ హల్వావేడుక

**న్యూఢిల్లీ,జనవరి 24:** కొత్త ఆర్థికసంవంత్సరానికి కేంద్రం ఫిబ్రవరి ఒకటిన ప్రవేశపెట్టబోయే తాత్కాలిక బడ్జెట్‌కు సంబంధించిన ప్రక్రియ తుదిదశకు చేరింది. ఇందులోభాగంగా నార్త్ బ్లాక్‌లో బుధవారం హల్వావేడుక నిర్వహించారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ఆర్థికశాఖ సహాయ మంత్రి భగవత్‌కరాడ్, ఆర్థికశాఖ ఉన్నతాధికారులు, బడ్జెట్ రూపకల్పనలో పాల్గొన్న అధికారులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ప్రతిసారీ బడ్జెట్‌కు ముందు సాంప్రదాయం ప్రకారం కేంద్ర ఆర్థికశాఖ కార్యాలయంలో హల్వావేడుక నిర్వహిస్తారు. ఇది ఆర్థికశాఖ ప్రధాన కార్యాలయం బేస్‌మెంట్‌లో జరుగు తుంది. దీనిలోపాల్గొనే సిబ్బంది దాదాపు 10 రోజుల పాటు అక్కడే ఉండిపోతారు. బడ్జెట్‌ను పార్లమెంటులోప్రవేశపెట్టేవరకూ సిబ్బందికిఇక్కడే వసతి సౌకర్యాలు కల్పిస్తారు. బంధువులకు కూడా ఫోన్ చేసుకునే అవకాశం ఈ సిబ్బందికి ఉండదు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

## సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన బండి సంజయ్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** సర్పంచులకు చెందిన పెండింగ్ బిల్లుల విడుదలకు తక్షణమే ఉత్తర్వులు ఇవ్వాలని బీజేపీ నేత బండి సంజయ్ సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో కోరారు. బుధవారం ఆయన సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 50 రోజులు గడుస్తున్నా సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై దృష్టి సారించకపోవడాన్ని దురదృష్టకరమని అభివర్ణించారు. ఎన్నికల సందర్భంగా బిల్లులను చెల్లిస్తామని ఇచ్చిన హామీని పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే ప్రభుత్వం స ర్పంచుల సంఘం ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# ఎయిర్ ఇండియాపై రూ.1.1 కోట్ల జరిమానా

**న్యూఢిల్లీ, జనవరి 24:** భద్రతాపరమైన ఉల్లంఘనలు న్నందున డిజిసిఎ 1.1 కోట్లరూపాయలు జరిమానా విధించింది. సంక్లిష్టమైన రూట్లలో ప్రయాణిం చేటపుడు భద్రతా ప్రమాణాలు పాటించాలని, బెంగళూరునుంచి శాన్‌ఫ్రాన్సిస్కో వెళుతున్న విమానంలో అత్యవసర ఆక్సిజన్ లేదని అందువల్ల పైలట్ వెళ్లేందుకు తిరస్కరించడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. దర్యాప్తులో ఎయిర్‌లైన్స్ భద్రతాప్రమాణాలు పాటించలేదని తేలిందని, ఇందుకు షోకాజ్ నోటీసు కూడా ఇచ్చామని ఆతర్వాతనే జరిమానా విధించినట్లు వెల్లడించింది. నోటీసుకు ఎయిర్‌లైన్స్ ఇచ్చిన వివరణ తర్వాతనే డిజిసిఎ 1.1 కోట్ల జరిమానా విధించినట్లు డిజిసిఎ కార్యాలయం ప్రకటించింది. ఈవారంలో రెండోసారి ఎయిర్ ఇండియాకు డిజిసిఎ జరిమానాలు వేసింది.

# తప్పుడు పత్రాలతో పాస్‌పోర్టులు పొంది విదేశాలకు ఉడాయించిన వారిపై లుకవుట్ నోటీసులు

## పాస్‌పోర్టుల రద్దుకు ప్రాంతీయ పాస్‌పోర్టు కేంద్రానికి సిఐడి లేఖ

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తప్పుడు పత్రాలతో పాస్‌పోర్టులు పొంది విదేశాలకు ఉడాయించిన వ్యక్తులపై సిఐడి అధికారులు లుకవుట్ నోటీసులు జారీచేశా రు. హైదరాబాద్ కేంద్రంగా ఏడేళ్లకు పైగా కొనసాగిన ఈ స్కాంను సిఐడి అధికారులు నాలుగు రోజుల క్రితం రట్టు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని సైదాబాద్ పోలీసు స్టేషన్‌కు చెందిన చెందిన హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, (ఇతను గతంలో స్పెషల్ బ్రాంచిలో పనిచేశాడు), కోరుట్ల రూరల్ ఏఎస్ఐ రవూఫ్‌లతో పాటు ఈ స్కాంకు సూత్రధారి అయిన అబ్దుస్ సత్తార్ అల్ జవహరి, అతని సహచరులు తొమ్మిది మందిని అరెస్టు చేయడం విదితమే. వీరంతా ఒక ముఠాగా ఏర్పడి 92 మందికి తప్పుడు ఆధార్, ఓటర్ ఐడి, జనన ధృవీకరణ, పాన్, పదవ తరగతి పాస్ అయిన సర్టిఫికేట్‌లను ఇప్పించి వీటి ద్వారా పాస్‌పోర్టులను ఇప్పించిన వైనాన్ని సిఐడి రట్టు చేసింది. ఈ ముఠా 92 మందికి ఇలా నకిలీ పాస్‌పోర్టులు ఇప్పించగా ఇందులో 80 మందికి పైగా విజిటింగ్ వీసాపై దుబాయ్, థాయ్‌లాండ్, కెనడా, మ లేసియా, ఇరాక్, స్పెయిన్, ఫ్రాన్స్ దేశాలకు వెళ్లినట్లు సిఐడి అధికారులు గుర్తించారు. ఇందులో అనేక మంది భారత్‌లో అక్రమంగా వున్న శ్రీలంక పౌరులుగా తేలింది. వీరితో పాటు మరికొందరు విదేశీయులు, ఇతరులు వున్నట్లు తేలింది. చెన్నైలోని ఈ ముఠా ఏజెంట్ ఒకడు పట్టుబడిన తరువాత మొత్తం బండారం బయట పడింది. ఈ కేసులో నిందితులంతా అరెస్టు కాగా నకిలీ పాస్‌పోర్టులతో విదేశాలకు ఉడాయించిన వారిని వెనక్కు రప్పించేందుకు సిఐడి అధికారులు రంగంలో దిగారు. ఈ క్రమంలో వీరు ఏ ఏ దేశాలకు వెళ్లారనే దానిపై ఆరా తీయగా అన్ని విషయాలు వెలుగు చూశాయి. దీంతో వీరు వెళ్లిన దేశాలలోని భారత రాయబార కార్యాలయ అధికారులను అప్రమత్తం చేసి నకిలీ పాస్‌పోర్టులతో ఆయా దేశాలకు వెళ్లిన వారిని వెంటనే వెనక్కు పంపాలని లేఖలు రాశారు. వీరిని వారం రోజుల వ్యవధిలోనే భారత్‌కు రప్పించి అరెస్టు చేసేందుకు సిఐడి రెడీ అవుతోంది.

# సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన అర్జున అవార్డు గ్రహీతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి24:** తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్జున అవార్డు గ్రహీతలు,ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన విజేతలు బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రతి క్రీడాకారుడిని పలకరించి వారి విజయాలు,భవిష్యత్తు టోర్నీలను అడిగి తెలుసుకున్నారు. విజేతలందరినీ సిఎం శాలువాలతో సత్కరించి,వారి విజయాలకు గుర్తుగా పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. హుసాముద్దీన్(బాక్సి ంగ్,కామన్వెల్త్ గేమ్స్ కాంస్య పతక విజేత), ఈషాసింగ్(షూటింగ్,ఆసియా క్రీడలు 2023 బంగారు పతక విజేత), ఆసియా క్రీడలు 2023లో పాల్గొన్న నిఖత్ జరీన్(బాక్సి ంగ్‌లో కాంస్యపతకం),కినాన్ చెనై డారియన్(షూటింగ్‌లో బంగారు పతక విజేత),అగసర నందని(అథ్లెటిక్స్‌లో కాంస్య పతక విజేత),ఎన్. సిక్కిరెడ్డి(బ్యాడ్మింటన్ పార్టిసిపెంట్), పి.గాయత్రి గోపిచంద్(బ్యాడ్మింటన్ పార్టిసిపెంట్), పారా అథ్లెట్,పారా గేమ్స్‌లో గోల్డ్ మెడలిస్ట్ అయిన జీవన్‌జీ దీప్తి ముఖ్యమంత్రిని కలిశారు.

# సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమలను ఆదుకుంటాం

## ఇండస్ట్రీయల్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తాం

## భారత ఆర్థిక వృద్ధిలో ఇవే కీలకం

## వెండర్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో ఆయా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఇండిస్ట్రీయల్ క్లస్టర్లను పెంచుతామని వెల్లడించారు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం వెండర్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ అండ్ ఫెసిలిటేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా ఉత్పత్తి రంగమైన వ్యవసాయంనుంచి పారిశ్రామికరంగం దిశగా గత ప్రభుత్వ పెద్దలు ప్రణాళికలు రచించారన్నారు. నాడు వేసిన బలమైన పునాదులపై దేశం నేడు పురోగమిస్తున్నదన్నారు. ఉత్పత్తిరంగం, పంచవర్ష ప్రణాళికలు, మిశ్రమ ఆర్థిక వ్యవస్థలే భారత ఆర్థిక పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పన, సామాజిక న్యాయం, సమానత్వాలకు సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ఆవశ్యకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా ఆయా రంగాలకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. సంపద సృష్టించే రంగాలలో అందరినీ భాగస్వామ్యం చేయకపోతే దేశంలో అసమానతలు పెరుగుతాయని ఆందోళన వెలిబుచ్చారు. ఇది సమాజానికి ఏమాత్రం మంచిది కాదన్నారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రారంభించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఎఫ్ఈటిఎస్ఐఏ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, పార్థసారథి, శ్రీనివాస మూర్తి, దీపక్‌కుమార్‌శ్రీవాస్తవ, శ్రీనివాసరావు, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు టీఎంసీ, ఆప్ షాక్..!

## పంజాబ్, బెంగాల్‌లో ఒంటరిగానే పోటీ

**న్యూఢిల్లీ, జనవరి24:** ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల్లో లుకలుకలు బయలుదేరాయి. ప్రధానంగా జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌కు ఇతర భాగస్వామ్య పార్టీలమధ్య సీట్లపంపకంలో ఎక్కడా పొసగడంలేదు. పశ్చిమ బెంగాల్‌లోని 42 స్థానాల్లో తృణమూల్‌కాంగ్రెస్ ఒంటరిగానే పోటీచేస్తుందని, కాంగ్రెస్‌తో కలిసి చేయడంలేదని ఇప్పటికే టిఎంసి అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ ప్రకటించగా ఉత్తరాదిలోని పంజాబ్‌లోకూడా ఆప్ అదే బాటను అనుసరిస్తోంది. పంజాబ్‌లో ఆప్ ఒంటరిగానే పోటీచేయాలని పార్టీచేసిన తీర్మానాన్ని జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ ఆమోదించారని సీఎం భగవంత్‌సింగ్‌మాన్ తెలిపారు. బెంగాల్‌పరంగాచూస్తే మొత్తం 42 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 12 స్థానాలను కోరుతోంది. కానీ మమతాబెనర్జీ టిఎంసి మాత్రం కేవలం రెండేరెండు సీట్లు ఇస్తామని స్పష్టంచేసింది. బెంగాల్‌లో కాంగ్రెస్ పార్టీ 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు సీట్లు చొప్పున మాత్రమే గెలిచింది.

# హైకోర్టుకు చేరిన అవిశ్వాస తీర్మానాల పంచాయతీ

## ఆయా జిల్లాల కలెక్టర్లకు నోటీసులు జారీ

**ప్రభాతవార్త ప్రతినిధి ,హైదరాబాద్,జనవరి 24:** రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో మున్సిపాలిటీల్లో కూడా పాలక మండళ్లు మారుతున్నాయి. అధికార కాంగ్రెస్ చేరేందుకు బిఆర్ ఎస్ కౌన్సిలర్లు ప్రయత్నాలు చేయడంతో పలు మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానాలు పెడుతున్నారు. తమపై పెడుతున్న అవిశ్వాస తీర్మానాలకు కలెక్టర్లు నోటీసులు జారీ చేస్తుండడంతో చైర్‌పర్సన్స్ హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. ఈ పిటీషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాదే, జస్టిస్ అనిల్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలను విన్న ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరించింది. మూడు,నాలుగు రోజులకు ఏమీ కాదని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ వాదనను పరిగణనలోకి తీసుకుని కేసును తేలుస్తామని పేర్కొంటూ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్‌లతో పాటు సంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి భువనగిరి జిల్లా, జనగామ కలెక్టర్లకు నోటీసులు జారీ చేసింది. నోటీసులపై వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ, విచారణను ఈనెల 28కి వాయిదా వేసింది.

# కమల్‌హాసన్, మణిరత్నం చిత్రం షూటింగ్ స్టార్ట్

కమల్‌హాసన్, మణిరత్నం కాంబినేషన్‌లో గతంలో వచ్చిన నాయకుడు చిత్రం తర్వాత మళ్లీ ఇపుడు కలిశారు. 36 సంవత్సరాల తర్వాత లెజెండ్స్ ఇద్దరు పాన్‌ఇండియా మూవీ థగ్ లైఫ్ కోసం తిరిగి జతకట్టారు. ఇప్పటికే టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో వైరల్ అయ్యింది..బుధవారం



సినిమా షూటింగ్ ప్రారంభమైనట్టు తెలియజేస్తూ, ఒక ప్రత్యేక వీడియోను మేకర్స్ పంచుకున్నారు.. ఈపాన్‌ఇండియా ఎంటర్‌టైనర్‌లో స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, జయం రవి, గౌతం కార్తీక్‌ర, జోజు జార్జ్, త్రిష, ఐశ్వర్య లక్ష్మి నటిస్తున్నారు. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. కమల్‌హాసన్, మణిరత్నం, ఆర్.మహేంద్రన్, శివ అనంత్‌లు తమ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు.. స్టాలిన్ రెడ్ జెయింట్ మూవీస్ సమర్పిస్తోంది.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు..

# 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' ట్రైలర్

సుహాస్ హీరోగా నటిస్తున్న చిత్రం అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్.. జీఏ2 పిక్చర్స్, ద్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్ ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఈసినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమా ఫిబ్రవరి 2న విడుదలకానుంది. ఈనేపథ్యంలో తాజాగా ట్రైలర్ రిలీజ్




వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎడిటర్ కొదాటి పవన్ కల్యాణ్, సినిమాటోగ్రాఫర్ వాజిద్ బేగ్, కిట్టయ్య,శరణ్య ప్రదీప్, దర్శకుడు దుశ్యంత్ కటికనేని, నటుడు నితిన్, హీరోయిన్ శివాని నాగరం, నిర్మాత ధీరజ్ మొగిలినేని, హీరో సుహాస్ తదితరులు మాట్లాడారు.

# మంచి ప్రయోగాత్మక చిత్రమిది:

105 మినిట్స్ చిత్రం ఒక గొప్ప ఎక్స్‌పర్మెంటల్ మూవీ అని ఈనెల 26న ప్రేక్షకులముందుకు రాబోతోందని బొమ్మక్ శివ, సుమన్ తెలిపారు. ఈచిత్రం విడుదల సందర్భంగా మీడియాతో మాట్లాడారు. వారిమాటల్లోనే... పుట్టింది పెరిగింది హైదరాబాద్ బోడుప్పల్‌లో . రియల్‌ఎస్టేట్, కన్వెన్షన్ సెంటర్స్ బిజినెస్‌లు ఉన్నాయి. సినిమాలంటే నాకు చాలా ఫ్యాషన్ ఎప్పటికన్నా ఒక సినిమా నిర్మించాలని కల ఉండేది.. అది ఈసినిమాతో నెరవేరింది.. రాజు నాతో ఏడాది నుంచి



ట్రావెల్ చేస్తున్నారు... ఈ కథ విన్నప్పటి నుంచి కథ మీద ఇంట్రెస్ట్ బాగా ఎక్కువైంది.. తొలి సినిమా చేస్తే ఈ కథతోనే చేయాలనుకున్నాను.. ముందు వేరు హీరోయిన్‌ను అనుకున్నాం.. తర్వాత ఈ కథకు హన్సిట్ సెట్ అవుతారని అప్రోచ్ అవ్వటం జరిగింది. ఆవిడ కూడా పాజిటివ్‌గా రియాక్ట్ అయి ఒప్పుకున్నారు. సరికొత్త జానర్‌లో కొత్త ఎక్స్‌పరమెంట్‌తో రావాలనుకున్నాం.. అందుకే 105 మినిట్స్ కథను ఎంచుకున్నాం. సింగిల్ ఆర్టిస్ట్ సింగిల్ టేక్ అనేకాన్సెప్ట్ చాలా కొత్తగా అన్పించింది. నార్మల్‌గా షూట్‌కి 20 రోజులు పడితే ట్రైలర్ దాని ప్రాక్టీసు చేసుకుని చేయటానికి 45 రోజులు పట్టింది. గ్లామర్ డాల్ హన్సికను కొత్తగా చూపించాలని అనుకున్నాం.. హన్సికగారు కూడ చేస్తాను అని ఒప్పుకోవటం చాలా పాజిటివ్‌గా అన్పించింది.. సినిమా మొత్తం ఒక క్యారెక్టర్ కానీ ఇంకో వాయిస్ విన్పిస్తుంది. ఆ వాయిస్ కూడ పాన్‌ఇండియా లెవల్‌లో ఉన్న యాక్టర్ హిందీలో మంచి నటుడు, ఆయన వాయిస్ విన్పిస్తూ ఉంటుంది. రిలీజ్ డిస్ట్రిబ్యూషన్‌ను మైత్రీ వాళ్లకు సినిమా ఇచ్చాం.. వాళ్ల డిస్ట్రిబ్యూషన్ అండ్ రిలీజ్ గ్రాండ్‌గా ప్లాన్‌చేశారు. జనవరి 26న 105 మినిట్స్ థియేటర్లలోరాబోతోంది..మంచి సక్సెస్ చేసి మమ్మల్ని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాం.

# 'నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు అందజేస్తాం'

దేశభక్తిని చాటే చిత్రంగా 'రామ్' (ర్యాపిడ్ యాక్షన్ మిషన్) రాబోతోంది.. దీపిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఓఎస్‌ఎం విజన్‌తోకలిసి ప్రొడక్షన్ నెం1గా ఈ సినిమాను రూపొందించారు. మిహిరామ్ వైనతేయ దర్శకుడిగా పరిచయం అవుతునాననరు. దీపికాంజలి వడ్లమాని నిర్మాణంలో తెరకెక్కుతోంది.. ఈసినిమాతో సూర్య అయ్యల సోమయాజుల హీరోగా పరిచయం అవుతున్నారు.



ధన్యా బాలకృష్ణ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రం జనవరి 26న విడుదల కానుంది.. తాజాగా ఈమూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత వివేక్ కూచిభొట్ల, నిర్మాత బెక్కెం వేణు గోపాల్, హీరో సూర్య అయ్యల సోమా యాజుల, సాయి కుమార్, దర్శకుడు మిహిరాం, ధన్య బాలకృష్ణ తదితరులుమాట్లాడారు. నిర్మాత దీపకాంజలి మాట్లాడుతూ, మాకు ఇది తొలి చిత్రమని, దర్శకుడు కథ చెప్పినట్టు చిత్రాన్ని మలిచారన్నారు. సూర్య చక్కగా నటించారని, ఈసినిమాకు సంబంధించి ప్రతి టిక్కెట్ నుంచి రూ.5 నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు అందిస్తామని తెలిపారు. మన దేశ సైనికులకు ఈ సినిమాను అంకితం చేస్తున్నామని తెలిపారు.





న్యూ ఈవెంట్ లుక్: నమ్రత శిరోద్కర్ బర్త్‌డే వేడుకల్లో నారా బ్రాహ్మణి తదితరులు



# పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో 'ముఖ్యగమనిక'

ఐకాన్ స్టార్ అల్లు అరుజన్ కజిన్ విరాన్ ముత్తంశెట్టి హీరోగా నటిస్తున్న సినిమా ముఖ్యగమనిక... సీనియర్ సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. లావణ్య హీరోయిన్‌గా నటిస్తోంది.. శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రాజశేఖర్, సాయికృష్ణ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్‌సింగిల్ కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా టీజర్‌ను



యూట్యూబ్‌లో విడుదల చేవారు. 12 లక్షలకు పైగా వ్యూస్ సాధించిందఇ.. షూటింగ్ పూర్తిచేసుకుంది.. శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఫిబ్రవరి మొదటి వారంలో గ్రాండ్‌గా ట్రైలర్‌ను విడుదల చేస్తా మని, ఫిబ్రవరి మూడో వారంలో సినిమాను విడు దల చేస్తామని తెలిపారు.. నిర్మాత మాట్లాడుతూ, తమ బ్యానర్‌లో వస్తున్న తొలి చిత్రమన్నారు. ప్రమోషన్స్‌కు మంచి స్పందన వస్తోందన్నారు. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామన్నారు.

# 'రామమ్ రాఘవం' ఫస్ట్‌లుక్


స్లేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్‌పై ప్రభాకర్ సమర్పణలో పృధ్వీ పోలవరపునిర్మాణంలో ప్రొడక్షన్ నెం1గా తెరకెక్కుతున్న ద్విభాషా చిత్రానికి రామం రాఘవం' అనే టైటిల్ పెట్టారు.. జనవరి 22న అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠా సందర్భంగా రామం రాఘవం ఫస్ట్‌లుక్‌ను సినీ



ప్రముఖల సమక్షంలో విడుదల చేశారు.. నటుడు ధనరాజ్ తొలిసారి దర్శకత్వం వహిస్తునాననరు. ఈసినిమాలో ప్రముఖ నటుడు సముద్రఖని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో తండ్రి కొడుకులుగా సముద్రఖని, ధనరాజ్ కన్పించారు. పోస్టర్ ఆకట్టుకుంటోంది.. మోక్ష, హరీష్ ఉత్తమన్, సత్య పృధ్వీ, శ్రీనివాసరెడ్డి, చిత్రం శ్రీను, ప్రమోదిని, రాకెట్ రాఘవ, రచ్చ రవి, ఇంటూరివాసు నటిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. తమిళ, తెలుగు భాషల్లో ఒకేసారి విడుదల కానుంది.

# 'యానిమల్' ఓటిటి సమాచారం

బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్‌కపూర్ హీరోగా రష్మిక మండన్న హీరోయిన్‌గా నటించిన చిత్రం యానిమల్.. అనిల్‌కపూర్, బాబీడియోల్, త్రిప్తిదిమ్రీ ముఖ్యపాత్రల్లో నటించారు. ఈచిత్రం గత ఏడాది చివర్లో విడుదలై బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. తెలుగు దర్శకుడు సందీప్ వంగా ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. ఈచిత్రం ఇపుడు ఓటిటిలో స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఓటిటిలో కొత్త సన్నివేశాలను లేకుండానే స్ట్రీమింగ్ చేసే అవకాశాలున్నాయని తెలిసింది.. యాక్షన్ చిత్రాలను ఇష్టపడేప్రేక్షకులు యానిమల్ చిత్రానికి ఫిదా అయ్యారు.. రూ.వందల కోట్ల వసూళ్లు రాబట్టటంతోపాటు దర్శకుడు సందీప్‌రెడ్డి వంగాకు ఈచిత్రం ద్వారా మరో విజయం అందింది.. ఇదిలా ఉండగా ఈచిత్రానికి సీక్వెల్ కూడ ఉండనుందని మేకర్స్ అధికారికంగా ధృవీకరించారు.



# బడే మియాన్ - చోటే మియాన్..

తీవ్రవాదాన్ని అణచివేసే నేపథ్యంలో ఇప్పటికేచాలా సినిమాలు ప్రేక్షకుల వద్దకు వచ్చిన సంగతి తెలిసిందే.. ఈ జానర్ కు కేరాఫ్ అడ్రస్ అలీ అబ్బాస్ అనే చెపఌలి.. టైగర్, జిందా హై సహా పలు భారీ యాక్షన్ చినరతాలతో భారీ హిట్లు అందుకున్న ఆయన ఇపుడు తీవ్రవాదం నేపథ్యంలోనే మరో భారీ చిత్రాన్ని తెరకెక్కించనుండటం ఆసక్తి రేపుతోంది.. అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ వంటి భారీ యాక్షన్ హీరోలతో ఆయన రూపొందిస్తున్న 'బడే మియాన్ చోటేమియాన్' చిత్రం టీజర్‌ను తాజాగా విడుదల చేశారు. భారత్‌ను నాశం చేయాలనే లక్ష్యంతో ఉన్న పాక్ ఉగ్రవాది పృధ్వీరాజ్ సుకుమారన్ పై బడయే మియాన్,చోటే మియాన్ పోరాటం ఎలా సాగింది అన్నదే ఈసినిమా కథాంశం.. అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ టైటిల్‌రోల్స్‌లో నటించారు. టీజర్



విడుదలకు ముందు అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్‌లతో ఉన్న పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.దీనికి మంచి స్పందన వచ్చింది.. తాజాగా టీజర్ విడుదలైంది. హిందూస్తాన్‌ను నాశం చేయాలనుకునే భీకరమైన తీవ్రవాదితో తలపడేవారిగా అక్షయ్, టైగర్ అద్భుతపోరాట నైపుణ్యం , భారీ ఆయుధాలతో పోరాటాలతో విజువల్స్ ఆకట్టుకున్నాయి. ఈచిత్రానికి సంబంధించి షూటింగ్ ప్రస్తుతం జోర్డాన్‌లో జరుగుతోంది. ఏప్రిల్ 24న ఈద్ పండుగలకు విడుదల కానుంది.

**శివ కార్తికేయన్ హీరోగా నటించిన ఫాంటసీ సైన్స్‌ఫిక్షన్ ఫిల్మ్ అయలాన్.. రకుల్‌ప్రీత్ సింగ్ హీరోయిన్... ఆర్.రవికుమార్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని కెజెఆర్ స్టూడియోస్ పతాకంపై కోటపాడిజె.రాజేష్ నిర్మించారు.. ఆస్కార్ గ్రహీత ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఈనెల 12న సంక్రాంతి కానుకగా తమిళనాట విడుదలైంది... తెలుగు రాష్ట్రాల్లో ఈనెల 26న గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ద్వారా మహేశ్వర్‌రెడ్డి విడుదల చేస్తున్నారు.. సినిమా విడుదల సందర్భంగా శివకార్తికేయన్ మీడియాతో మాట్లాడారు.**

# 'అయలాన్' ఆకట్టుకునేలా ఉంటుంది:



**ఇద్దరు హీరోల సినిమా అని తమిళనాడులోచెప్పారు ఎందుకు?**

అవును అయలాన్ సినిమాలో ఇద్దరు హీరోలున్నారు.. నేను ఓ హీరో అయితే, మరొక హీరో ఏలియన్.

**హీరోగా మీ కెరీర్ చూస్తే ఎక్కువ రోజులు పట్టిన సినిమా ఇది.. దీన్ని తప్పకుండా చేయాలని ఫిక్స్ అవ్వటానికి కారణం ఏంటి?**

దర్శకుడు రవికుమార్ విజన్, అయలాన్ సినిమాలో 4500 విఎఫ్ఎక్స షాట్స్ ఉనాననయి.. రోబో2 ఓ సినిమాల్లో కంటే ఎక్కువ విజువల్ ఎఫెక్ట్స్ ఉన్న చిత్రమిది.. మా బడ్జెట్ తక్కువ. పరిమిత నిర్మాణ వ్యయంలో గనుక సినిమా తీయగలిగితే మరింత పెద్ద కలలు కనవచ్చు..అన్పించింది. అందుకే ఎక్కువ రోజులు పట్టినా ఈసినిమా చేయాలని నిర్ణయించుకున్నాను.

**ఇది తమిళ మూవీ తెలుగులోనూ విడుదల చేస్తున్నారుకాబట్టి నేటివిటీ విషయంలోఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

యూనివర్సల్ కాన్సెప్ట్ ఉన్న చిత్రమిది... హ్యూమన్ ఏలియన్ మధ్య ఇంటరాక్షన్ అన్ని ప్రాంతాల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుంది.. మాసినిమా తమిళనాడులో భారీ విజయం సాధించింది.. తెలుగులోకూడ సూపర్‌హిట్‌అవుతుందని నమ్మకం ఉంది. సినిమాచూసిన ప్రతిఒక్కరూ మా ప్రయత్నాన్ని అభినందిస్తారని చెప్పగలను.

**ఐదేళ్ల మేకింగ్ టైంలో మిమనమల్ని మోటివేట్ చేసిన అంశం ఏంటి?**

200, 300 కోట్ల బడ్జెట్ ఉంటే తప్ప ఇటువంటి సినిమా చేయలేమని చెబుతారు. సరైన టీం, ఐడియాఉంటే తక్కువ బడ్జెట్‌లోకూడ చేయవచ్చు.. ఇది హిట్ అయితే ఎక్కువ బడ్జెట్ ఇవ్వటానికి నిర్మాతలు ముందుకు వస్తారు. అపుడు మేం ఇంక ఆపెద్ద కలకనొచ్చు. మమ్మల్ని మోటివేట్ చేసిన అంశం అదే..

**ఈ చిత్రం గురించి ప్రేక్షకులకు ఏంచెబుతారు?**

అయలాన్ సినిమాలా ఉండదు. మీరు థీమ్ పార్క్‌లోకి వెళ్లినట్టుఉంటుంది.. జాలీ రైడ్ కింద ఉంటుంది.. రెండున్నర గంటలు హాయిగా చూసి తర్వాత మీ పని మీరు చేసుకోవచ్చు.



# సేంద్రియ విధానంలో కూరగాయల సాగు..

మార్పుకోరుకుంటే రాదు.. ప్రయత్నంతోనే సాధ్యం అన్న మాటల్ని ఆచరణలో నిరూపించారు **అనిత.** తాను నేర్చుకరున్న విద్యను నలుగురికీ నేర్పి వందల మందిని ఉపాధిబాటలో నడిపించారు. తాజాగా ఇంటి పైనా, పాలీహౌస్ సాగుతోనూ సేంద్రియ విధానంలో కూరగాయల సాగు చేపట్టి అందరిలోనూ స్ఫూర్తి నింపుతున్నారు.

ఏదో సాధించాలనే తపన, అది పదిమందికీ ఉపయోగపడితే బాగుంటుందనే ఆలోచనలే నా ప్రయాణాన్ని, లక్ష్యాన్నీ నిర్ణయించాయి. మాది హైదరాబాద్, పది తర్వాత ఎలక్ట్రానిక్స్‌లో డిప్లొమా చేశా. ఓ ఎలక్ట్రానిక్స్ సంస్థలో వివిధ పరికరాల అసెంబ్లింగ్, రిసెర్చ్ డెవలప్‌మెంట్ నిర్వహించేదాన్ని. ఆరోజుల్లో మా ప్రాంతంలో కొందరు బధిరుల్ని చూశా. ఎవరికైనా ఆధారపడకుండా బతకగలరని భావించి మాకంపెనీ సాయంతో వారికి నేర్పించా. 2001లో కొత్తగూడెంలో ఓ ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తోన్న చక్రపాణితో వివాహమైంది. ఖాళీ సమయాల్లో మా అత్తగారి దగ్గర పెయింటింగ్, కుట్లు, అల్లికలు నేనూ సరదాగా నేర్చుకున్నా. తర్వాత మా వారి ఉద్యోగరీత్యా భద్రాచలంలో ఉన్నాం. అప్పుడక్కడి గిరిజనుల జీవితాలు చూసి చలించి పోయా. ఆ ఇంటి మహిళల్ని సమీకరించి కుట్లూ, అల్లికలూ నేర్పిస్తే స్వయం ఉపాధి పొందగలరనీ, తద్వారా ఆ కుటుంబాలు ఆర్థిక ఇక్కట్లను అధిగమించగలవని భావించా. మొదట ఎవరూ ఆసక్తి చూపించలేదు. దాంతో నెలకు రూ.250 స్టైపెండ్ ఇచ్చి మరీ నేర్పించా. వారు తయారు చేసిన వాటికి మార్కెటింగ్ మార్గాలు చూపించి 250 మందికి ఉపాధి కల్పించా. ఇంతలో కొవిడ్ విజృంభణతో నా భర్త పనిచేసే కాలేజీ మూతపడింది. ఉపాధి కోసం తిరిగి హైదరాబాద్ రావాల్సొచ్చింది. తర్వాత చిన్న ఉద్యోగం చేసినా బాబు చదువురీత్యా సాధ్యపడక మానేశా.

**హేళన చేసినా...** ఆరోగ్యంపై అవగాహన పెరిగింది. రసాయనిక మందుల వినియోగంతో పండించిన పంటల దుష్ఫలితాల గురించి తరచూ మా ఇంట్లో చర్చ జరిగేది. దాంతో నేనే ఇంటికి సరిపడా కూరగాయల్ని మిద్దెపై పండించాలనుకున్నా. దీనిపై నాకు కనీస అవగాహన లేకపోవడంతో ఉద్యానశాఖలో శిక్షణ తీసుకున్నా. ఇదంతా చూసి కొందరు 'ఎందుకీ పనికిరాని పనులంటూ' హేళన చేశారు. కానీ, నేను వెనకడుగు వేయలేదు. అది మొదలు..కాలనీలో చాలామంది నన్ను అనుసరించడం సంతోషంగా అనిపించింది. ఈ క్రమలోనే మా బంధువులమ్మాయి కూరగాయల్ని మీ వరకు పండించుకోవడమే కాదు.. పాలీహౌస్ వ్యవసాయంతో ప్రజలకూ అందించొచ్చని సూచించింది. దీంతో 5 ఎకరాల విస్తీర్ణం లీజుకి తీసుకుని రూ.10 లక్షల పెట్టుబడితో సేంద్రియ పద్ధతిలో సాగు ఆరంభించా. వీటిని కొనేందుకు వివిధ కార్పొరేట్ సంస్థలు ఆసక్తి చూపించినా, లాభాలకంటే ప్రజా ఆరోగ్యమే ముఖ్యమనుకున్నా. అందుకే చౌటుప్పల్, బోయిన్‌పల్లి, మూసాపేట మార్కెట్లకూ, వివిధ కాలనీలకూ వీటిని తక్కువ ధరకే అందిస్తున్నా. బిగ్‌బాస్కెట్‌కీ సరఫరా చేస్తున్నా. ప్రస్తుతం నెలకు రూ.2లక్షల సరకుని సరఫరా చేస్తున్నా. ఇప్పటివరకూ పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చింది. ప్రతి మహిళా పెరటితోటల పెంపకంతో ఇంటిల్లిపాది ఆరోగ్యాన్నీ కాపాడుకునేందుకు గ్రామాలకు వెళ్లి పాలీహౌస్ సాగు గురించి అవగాహన కల్పిస్తా. ❑

# పప్పుల పొడి



కావలసి నవి ...
ఎండు మిర్చి- 30.
కొబ్బరి తురుము: 4,
టీస్పూన్లు ఉప్పు : తగి
నంత, చింతపండు: టేబుల్‌స్పూను, సెనగపప్పు-2, టేబుల్‌స్పూన్లు, పెసరపప్పు, -2 టేబుల్‌స్పూన్లు, మినపప్పు:2 టేబుల్‌స్పూన్లు, పంచదార: టీస్పూను, నెయ్యి: 2 టీస్పూన్లు, కరివేపాకు : కొద్దిగా.

**తయారు చేసే విధానం...** బాణలిలో ఎండుమిర్చి, కొబ్బరి వేసి ఐదు నిమిషాలు వేయించిన పక్కన ఉంచాలి. తరువాత సెనగపప్పు, పెసర పప్పు, మినప్పప్పు వేసి వేయించి చల్లార నివ్వాలి. ఇప్పుడు ఇవన్నీ కలిపి మెత్తగా పొడి చేయాలి. బాణలిలో నెయ్యివేసి కాగాక కరివేపాకు వేసి వేయించి పొడిలో కలిఐ నిల్వ చేయాలి. ❑

# మనల్ని చూసే పిల్లలూ..



ఇంట్లో పిల్లలు మనం చెప్పినప్పుడు బుద్ధిగానే వింటారు. కానీ ఆచరణలో ఎంతవరకూ పెడతారనేది చెప్పలేం. సహజంగా పిల్లలు పెద్దవారిని చూసి నేర్చుకునేదే ఎక్కువగా ఉంటుంది. చిన్నారుల నుంచి మనమేమన్నా కోరుకుంటే.. అంతకంటే ముందే ఆ అలవాట్లని మనం అలవరుచుకోవాలి.

❖ చీటికీమాటికీ మనం బయట భోజనం చిరుతిళ్లవైపు మొగ్గుచూపాం అనుకోండి. పిల్లలు అదే అలవాటు చేసుకుంటారు. బదులుగా మీరు రోజూ వ్యాయామం చేస్తూ, మంచి డైట్‌ని ప్రణాళిక బద్ధంగా తీసుకుంటే పిల్లలూ దాన్నే అలవాటు చేసుకుంటారు.

❖ అసలు ఏదైనా నేర్చుకోవాలి అనే జిజ్ఞాస పిల్లల్లో కలిగించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే! అలాకాకుండా అది నేర్చుకో, అలా చేయొచ్చు కదా.. వాళ్లు చూడు ఎలా చేస్తున్నారో అంటూ ఆదేశాలను జారీ చేయడం, పోలికలు పెట్టడం సరికాదంటున్నారు నిపుణులు. ఈ వయసులో నేనేం చేయగలను అని మనం అనుకోకుండా నిరంతరం ఏదో ఒకటి నేర్చుకుంటూ ఉన్నారనుకోండి. పిల్లల్లోనూ అదో అలవాటుగా మారిపోతుంది.

❖ పిల్లలతో మీ చిన్ననాటి అనుభవాలని పంచుకోండి. మీరు కష్టపడి ఎదిగిన వైనం, అన్నదమ్ములతో.. అక్కాచెల్లెళ్లతో కలిసున్న తీరు వంటివన్నీ చెప్పండి. వాటిని ఆసక్తిగా వినడమే కాదు. అలాంటి అనుభవాల్లో నుంచీ పాఠాలూ నేర్చుకుంటారు. ఇంట్లో పెద్దవాళ్లతో మనం ఎంత మర్యాదగా ప్రవర్తిస్తామో.. అంత మర్యాదగా పిల్లలు మన పట్ల ఉంటారు. పెద్దవాళ్ల పట్ల మనం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మనకి దక్కేదీ అదే. ❑

## చెలి చిట్కా

లెదర్ బ్యాగు లను అరటి తొక్కలతో రుద్ది పొడి వస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి.







# వెదురుతో నయా ఫ్యాషన్

కాలుష్య రహితం, పర్యావరణహితం కావడంతో.. సౌందర్య రంగంలో 'వెదురు' నయా ఫ్యాషన్ మంత్రంగా మారింది. ఒకప్పుడు వెదురు అంటే ఇంటి పైకప్పు, ఫర్నిచర్ మాత్రమే గుర్తుకువచ్చేది. కానీ ఇప్పుడు అందమైన బ్యాగులు, వెదురు బుట్టలు, పర్సులు గుర్తుకొస్తున్నాయి. నేటి తరాన్ని ఆకట్టుకొనేందుకు లెదర్, ముత్యాల సొగసులని జోడిస్తున్నారు. కాలేజీ అమ్మాయిలైతే వీటిని ముచ్చటపడి మరీ వార్డ్‌రోబుల్లో చేర్చుకుంటున్నారు.








# అందానికి అద్భుత ఔషధం మునగ



మునగాకు ఆరోగ్యానికి మంచిదని తెలుసు. కానీ ఇది అందానికీ అద్భుత ఔషధమని తెలుసా ?

- చెంచా మునగపొడికి రెండు చెంచాల తేనె కలపండి. ఈ మిశ్రమాన్ని ముఖం మీద మాస్క్‌లా అప్లై చేసి, ఆరాక కడిగేస్తే సరి. ముఖం మృదువుగా మారుతుంది.
- మునగ నూనెలో కొద్దిగా రోజ్‌హిప్ ఆయిల్, లావెండర్ ఆయిల్‌ని చేర్చి ముఖానికి రాసుకోండి. ఇందులోని స్మూతింగ్ గుణాలు చర్మాన్ని మృదువుగా, కాంతిమంతంగా చేస్తాయి. చర్మానికి లోపల నుంచి పోషణ నిచ్చి, వృద్ధాప్య ఛాయలు దరిచేరనివ్వవు.
- చెంచా మునగపొడికి, రెండు చెంచాల ఓట్స్, చెంచా తేనె చేర్చి మిశ్రమంలా చేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేసుకుని రుద్ది, అరగంటాగి కడిగేస్తే సరి. మృతకణాలు తొలగి, చర్మం నిగనిగలాడుతుంది.
- . మునగ పొడి, ముల్తానీ మట్టిని.. సమపాళ్లలో తీసుకొని అందులో కొన్ని చుక్కలు రోజ్‌వాటర్ కలిపి మాస్క్‌లా వేసుకోవాలి.

మునగాకులో మెండుగా ఉండే యాంటీఆక్సిడెంట్లు, మిటమిన్లు ముఖచర్మంపై పేరుకున్న మురికిని తొలగించి, చర్మం మెరిసేలా చేస్తాయి. ❑

# చికిత్సతో తపన తగ్గుతుంది..

**వ్యథ**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న** : మా అక్క శూర్పణఖలాగా తయారయ్యింది. తన కోర్కెలు తీర్చుకోవడానికి అన్నయినా, తమ్ముడయినా ఒకటే అన్నట్టు వ్యవహరిస్తోంది. మా ఆయనను వలలో వేసుకున్నది. ఆ బావకళ్లు కప్పి, మా ఆయనతో తిరుగుతున్నది. ఆయనపై అనుమానం వచ్చి ఒక కన్నేసి వారి భాగోతం కనిపెట్టాను. నేనే నేరుగా నిలదీస్తే కష్టాలు తప్పవని భయపడి మా బావకు చెప్పాను. ఆయన బయటికి వెళ్ళగానే మా అక్క తయారై మా షాపు వద్దకు వెళ్లిపోతుంది. అక్కడి నుంచి ఇద్దరు కలిసి సినిమాలు, షికార్లకు వెళతారు. సరదాలు తీరాక మా ఆయన మా అక్కను ఇంటివద్ద దిగబెట్టి షాపుకు వెళ్ళిపోతారు. ఈ విషయాలు తెలిసిన తరువాత మా బావ ఒక రోజు బయటికి వెళ్తున్నట్టు ఇంటిలో చెప్పి వీధి చివర్లో ఉన్నారు. ఆయన అలా వెళ్ళిన అర్థగంటకు మా అక్క అందంగా తయారై బయటికి వచ్చి ఆటో ఎక్కింది ఆ బావ దూరం నుంచి చూసి ఆమె కంట బడకుండా వెంబడించారు. ఆ విషయం నాకు చెప్పి షాపు దగ్గరకు రమ్మన్నారు. ఇద్దరం అక్కడికి చేరుకునే టప్పటికి మా అక్క, మావారు కలిసి కారులో బయలుదేరారు. ముందుగా మా బావ వెళ్లి కారుకు అడ్డంగా స్కూటర్ నిలిపి, వారిద్దరినీ నిలదీశారు. అంతలో నేను అక్కడికి వెళ్ళాను. రోడ్డుపై రగడ ఎందుకని మావారు, మా అక్క గబగబా మా షాపులోకి వెళ్లిపోయారు. నేరుగా తనగదిలో కూర్చున్నారు. నేను మా బావ వెళ్లి సున్నితంగా మాట్లాడాము. మీకు మేము ఏమి కొరత చేశాము. ఎందుకిలా తయారు అయ్యారు అంటూ ప్రశ్నించాము. మరిదిని బిడ్డలాగా భావించే మన సమాజంలో ఇంతగా ఎందుకు దిగజారావు అంటూ నేను మా అక్కను అడిగాను. మొదట ఇద్దరూ ఏదో ఒకటి చెప్పి బుకాయించే ప్రయత్నం చేశారు. ఒక గంట సేపు మాట్లాడిన తరువాత నిజం ఒప్పుకున్నారు. తెలిసో తెలియకో తప్పు చేశామని, ఇక ఒకరిని ఒదిలి ఒకరు ఉండలేమని స్పష్టంగా చెప్పారు. ఆ చర్చ చిలికి చిలికి గాలి వానయ్యింది. మా అక్క, బావ విడి విడిగాకాపురాలు పెట్టారు. మా బావ తమ ఇల్లు మా అక్కకు వదిలిపెట్టి, ఆయన మరొక అద్దె ఇంటిలో ఉంటున్నారు. మా అక్క ఒక్కతే ఇంటిలో ఉంటున్నది. ఆ వారికి ఎదురులేని స్వేచ్ఛ దొరికింది. నేను విధిలేక సర్దుకుని బ్రతుకుతున్నాను. మాకు ఒక బాబు, పాప ఉన్నారు. మా అక్కకు ఇద్దరు కూతుళ్లు ఇద్దరూ బిటెక్ చదివారు. ఒక్కరు ముంబాయి, మరొకరు బెగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఇద్దరికీ పెళ్ళి సంబంధాలు వస్తున్నాయి. విషయం తెలిసి ఎవరూ ముందుకు రావడం లేదు. సమాజం కోసం అయినా భార్యా భర్తలు ఒక ఇంటిలో ఉండమని ఎంత చెప్పినా ఆ అక్క వినడం లేదు. ఈ జన్మలో ఇక తన భర్తతో కలిసి ఉండనని చెపుతున్నది. తన కూతుళ్ల కోసం తాను మారలేనని మొండిగా వాదిస్తున్నది. కూతుళ్ళకు అవసరం అయితే వారే ఎవరినో ఒకరిని ప్రేమించి పెళ్ళి చేసుకుంటారని అంటున్నది. ఎవరు, ఎన్ని విధాలుగా నచ్చచెప్పినా మాట వినడం లేదు. గత కొంత కాలంగా ఆమె తలనొప్పి, నిద్రలేమితో బాధపడుతున్నది. కొంత డిప్రెషన్ కూడ కనిపిస్తున్నది. మా అక్క వయసు 50 ఏళ్ళు, బావకు 55 సంవత్సరాలు. ఈ వయసులో ఆమె ఎందుకు అలా వ్యవహరిస్తున్నదో అర్థం కావడం లేదు. ఆమెను మార్చడానికి తగిన మార్గం చెప్పండి.


**- ఒక సోదరి, గుంటూరు.**

**జవాబు :** అమ్మా, మీ కుటుంబ సమస్య అర్థం అయ్యింది. మన సమాజంలో రక రకాల వ్యసనాలు ఉన్నాయి. అందులో తాగుడు, మాదక ద్రవ్యాలు, జూదం లాంటివి అందరికీ తెలుసు. అయితే శృంగార వ్యసనం ఒకటి ఉందంటే ఎవరూ నమ్మరు. సాధారణంగా అందరికీ తెలిసిన వ్యసనాలు ప్రభావం ఎలా ఉంటుందో చూస్తుంటాము. తాము వ్యసనానికి బానిస అయ్యామని తెలిసినా వారు దాని నుండి బయపడలేరు. కొందరు ప్రయత్నించి విఫలం అవుతుంటారు. అతి కొద్ది మంది కౌన్సెలింగ్ ద్వారా మారుతుంటారు. ఎక్కువ మందికి డి-అడిక్షన్ చికిత్స అవసరం అవుతుంది. వ్యసనాలకు బానిసలు అయిన వారు విపరీతంగా ప్రవర్తిస్తుంటారు. సమయానికి అది అందుబాటులోకి రాకుండా తపించి పోతారు. తమ వ్యసనాల కోసం అబద్దాలు చెప్పడం చేస్తుంటారు. దొంగ తనాలకు పాల్పడుతుంటారు. అతి కొద్ది సందర్భాలలో నేరాలకు పాల్పడుతుంటారు. అంటే వ్యసనపరులు వివేకం, విజ్ఞాత కోల్పోయి వ్యవహరిస్తుంటారన్నది అర్థం చేసుకోవాలి. అలాగే మన సమాజంలో అతికొద్ది మందిలో సెక్స్ అడిక్షన్ (శృంగార వ్యసనం) అలవాటు అవుతుంది. వీరిలో మితి మీరిన లైంగిక కోర్కెలు ఉంటాయి. వాటిని నియంత్రించుకోలేరు. ఈ సమస్యను హైపర్ సెక్సువాలిటి, కంపల్సివ్ లైంగిక ప్రవర్తన అంటుంటారు. ఇలాంటి వారు సమాజంలో మూడు నుంచి ఐదు శాతం ఉంటారని అంచనా ఇందులో స్త్రీలకంటే పురుషులు నాలుగురెట్లు అధికంగా ఉంటారని నిపుణుల భావన. పురుషులకు ఎక్కువ స్వేచ్ఛ అనుకూలతలు ఉన్నందువల్ల వారిలో స్త్రీలకంటే ఎక్కువగా ఉంటుంది. దీనికి ప్రధానంగా హార్మోన్లు కారణంగా చెప్పవచ్చు. అలాగే ప్రవర్తన, వ్యక్తిత్వం కూడ ప్రభావం చూపుతుంది. బైపోలార్ డిజార్డర్, స్కిజో ఫ్రెనియా అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్, నింఫో మ్యానియా, తదితర మానసిక రుగ్మతలు ఉన్నవారిలో కొందరికి ఈ సమస్య కూడా ఉంటుంది. కాబట్టి మీ అక్కకు సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించండి. కొంత తీవ్రత తగ్గిన తరువాత కౌన్సెలింగ్ చేయిస్తే మార్పు వస్తుంది. ❑



# గరుడ గమన రారా !

**ఆధ్యాత్మికం**



**సాయి సూచనలను** ఇచ్చుచునే ఉంటాడు. భక్తితో కూడిన మనసు దానిని గ్రహిస్తుంది. స్వామీజీ కేశవయ్యగారు సాయి భక్తులందరకు సుపరిచితులే. ఆయన భార్యకు గత రెండు కాన్పులకు శస్త్ర చికిత్స జరిగినది. ఈ మూడవ కాన్పుకైనా శస్త్ర చికిత్స జరుగ కూడదని ఆయన వాంఛ. ఈసారి ప్రసవము మామూలుగా, సహజంగా ఉండాలని ఆయన సాయినాథుని పూజించాడు. ఒకనాటి రాత్రి స్వప్నంలో సాయిబాబా దర్శనమిచ్చి తీర్థమును ప్రసాదించారు. ఇది శుభ సూచకమైన స్వప్నము. మరొకసారి స్వప్నము. మరొకసారి స్వప్నములో ఆయన భార్య చనిపోయినది. శవమునకు బదులుగా పుష్పములు ఉన్నట్లు ఆయనకు గోచరమయ్యెను. మరొకసారి సాయి ఆయనకు స్వప్పనములో కనిపించి షిరిడికి పది రూపాయలు పంపమనిరి. ధోవతుల జత కొత్తది తెప్పించి, పీలికలు చేసి దానము చేయమని సాయి సూచించారు. స్వామీజీ అదే విధముగా చేశారు. ఈ స్వప్నములన్నియు సాయిబాబా తన భార్యను మృత్యువు బారి నుండి కాపాడగలరని భావించారాయన. ప్రసవ కాలం సమీపించుచున్నది. ఒక స్వప్నములో తన భార్య చుట్టూ అగ్ని జ్వాలలు ఆవహించినట్లు, సాయి ఆకస్మాత్తుగా ప్రత్యక్షమై ఆ మంటలను చల్లార్చినట్లు కల వచ్చింది. ఇంకను మరొక రోజున స్వప్పమున సాయి ప్రత్యక్షవ్వగా, స్వామీజీ సాయి పాద పద్మములకు నమస్కరించెను. ఇది తన భాగ్యమని స్వామీజీ భావించెను. ఇక ప్రసవ దినము వచ్చినది. అది



ఏప్రిల్ 21వ తేదీ. రాత్రి 3 గంటలకు ఆమెకు ప్రసవ వేదన ఆరంభమైనది. ఆమె వేదనను, ఆవేదనను స్వామీజీ చూడలేక పోయారు. 13 గంటలు ఆమె బాధను అనుభవించింది. ఆ భార్య పడుచున్న వేదనతో ఆయన భక్తికి బీటలు వారినట్లనిపించింది. సాయి ఏడి? సాయి వడి వడిగా రాడేమి? ఆ గరుడ గమనుడైన సాయి రక్షణలో నత్త వలె నడకను సాగించు చున్నాడేమి? ఇక సాయి సాయము చేయడని ఆయన నిర్ణయానికి వచ్చాడు. సాయి పటము ముందు నుంచి లేచెను. ఆ క్షణమే ఆమె సుఖముగా ప్రసవించిందన్న వార్త వచ్చినది. ఇందులో సాయి పొరపాటు, ఆలస్యము లేదు. సాయి సూచనల నిచ్చుచునే ఉన్నారు. తక్షణము సాయము చేయవలయునను కోరికను ప్రక్కకు పెట్టి, సాయి చెప్పిన ఓరిమిని పాటించాలి. ఓరిమిని బట్టే ఆ గరుడ గమనుని వేగము.

**- యం.పి.సాయినాథ్**

## ఆస్ట్రేలియా ఓపెన్‌లో చైనా స్టార్ రికార్డుల జోరు!

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో చైనా యువతి కిన్వెన్‌జెంగ్ చెలరేగింది. టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో 12వ సీడ్‌గా ఉన్న 21 ఏండ్ల జెంగ్ మెల్‌బోర్న్‌లోని రాడ్ లీవర్ ఎరీనా వేదికగా బుధవారం ముగిసిన మహిళల సింగిల్స్ రెండో క్వార్టర్స్‌లో నెగ్గి సెమీఫైనల్స్‌కు అర్హత



పొందింది. క్వార్టర్స్‌లో చైనాయువతి 6-7, 6-3,6-1 తేడాతో అన్‌సీడెడ్ రష్యా క్రీడాకారిణి అన్నా కలిన్స్కయాను ఓడించింది. ఈ విజయంతో జెంగ్ తొలిసారి గ్రాండ్ స్లామ్ సెమీస్‌కు అర్హత సాధించింది. గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో ఆమె అత్యుత్తమ ప్రదర్శన యుఎస్ ఓపెన్‌లో క్వార్టర్స్‌కు చేరడమే. క్వార్టర్స్‌లో నెగ్గడంతోజెంగ్ పలు రికార్డులు బ్రేక్‌చేసింది. గ్రాండ్ స్లామ్ చరిత్రలో సెమీస్‌చేరిన నాలుగో చైనాటెన్నిస్‌క్రీడాకారిణిగా నిలిచింది. అంతకు ముందు జెంగ్‌జీ, లినా, పెంగ్‌షుయ్‌లు మాత్రమే ఈరికార్డుసాధించారు. అత్యంత పిన్నవయస్కురాలిగా మరో రికార్డుసాధించింది. కిన్వెన్ సెమీస్‌చేరడంతో ఆసియానుంచి పురుషులు,మహిళల గ్రాండ్‌స్లామ్ టోర్నీలో 22 ఏళ్లకంటేముందే సెమీస్‌చేరిన నాలుగోటెన్నిస్ ప్లేయర్‌గా నిలిచింది. అంతకుముందు కజుకో సవమత్సు(జపాన్), దక్షిణకొరియాకు చెందిన చుంగ్ హీయోన్, జపాన్‌కు చెందిన నవోమి ఒసాకాల తర్వాత కిన్వెన్ నిలిచింది. క్వార్టర్స్‌లో గెలిచిన జంగ్ సెమీస్‌లో ఉక్రెయిన్ ప్లేయర్ దయానా యెస్ట్రెమ్‌స్కతో తలపడుతుంది. మరో సెమీస్‌లో నాలుగో సీడ్ కోకోగాఫ్ రెండోసీడ్ డిఫెండింగ్ ఛాంపియన్ అరీనా సబలెంకతో ఢీకొడుతుంది.

# ఇంగ్లండ్‌తో తొలిటెస్ట్‌కు టీమిండియా రెడీ!

## నేడు ఉప్పల్‌లో భారత్ వర్సెస్ ఇంగ్లండ్



**హైదరాబాద్:** సఫారీ గడ్డపై దక్షిణాఫ్రికా సిరీస్ సమంచేసి ఆఫ్ఘన్‌ను 3-0తో చిత్తుచేసిన రోహిత్‌సేన మరో పోరుకు రెడీ అయింది. ఇంగ్లండ్‌తో స్వదేశంలో ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా నేటినుంచి తొలిటెస్టుప్రారంభం అవుతుంది. అయితే భారత్‌లో భారత్‌ను ఓడించాలంటే ఏజట్టు కయినాకష్టమే. పుష్కరాలనుంచి టీమిం డియాకు తిరుగు లేదు. చివరిగా మన జట్టు ఓడింది ఇంగ్లండ్‌చేతిలోనే. ఇంగ్లండ్ బాజ్‌బాల్ విధానం భారత్‌లోని స్పిన్ పిచ్‌లపై ఎలా పనిచేస్తుందని క్రికెట్ ప్రపంచమంతా ఉత్కంఠగా ఎదురు చూస్తోంది. ఇంగ్లండ్ ఈసారి వ్యూహాత్మ కంగా బరిలోకి దిగుతోంది. తొలిటెస్టు ప్రారంభంకు ఒకరోజు ముందే తుదిజట్టు ప్రకటించింది. ఒకే ఒక్క పేసర్‌తోముగ్గురు స్పిన్నర్లతో ఆడుతుంది. 1962 తర్వాత ఒకపేసర్‌తో బరిలతోకి దిగడం ఇదేప్రథమం. వ్యక్తిగత కారణాలపై కోహ్లీ తొలి రెండు టెస్టులకు దూరం కావడంతోభారత జట్టు కూర్పుగురించే అందరి ఆలోచన. గతంలోలాగా కెప్టెన్ రోహిత్‌శర్మ, యశస్వి జైస్వాల్‌లు ఓపెనర్లుగా వస్తున్నారు.

గిల్ మూడోస్థానంలో వస్తాడు. కోహ్లీప్లేస్‌లో శ్రేయస్ అయ్యర్ బరిలోకి దిగొచ్చు. స్పిన్‌లో సమర్ధవంతంగా బ్యాటింగ్‌చేస్తాడు. దీనితోశ్రేయస్ నాలుగో స్థానం సుమారు ఖరారయినట్లే. కెఎల్‌రాహుల్ ఐదోప్లేస్, కీపర్‌గా కెస్‌భరత్ తుదిజట్టులో ఉండొచ్చని అంచనా. ధ్రువ్‌జురేల్‌కూడా కీపర్‌గా అందుబాటులోఉంటాడు. ఆరోస్థానంలో భరత్, ఏడెనిమిదిస్థానాల్లో రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్ బరిలోకి వస్తారు. మూడో స్పిన్నర్‌గా జట్టులో చోటుకోసం అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్‌లమధ్య పోటీ ఉంది. ఇద్దరు పేసర్లుగా బుమ్రా, సిరాజ్‌లు బరిలోకి వస్తున్నారు. తుదిజట్టుగా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్,కెఎల్‌రాహుల్, కెస్‌భరత్, రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌లుంటారు. ఇంగ్లండ్ తుదిజట్టులో జాక్‌నరకాలే, బెన్‌డకెట్, ఒల్లీపోప్, జోరూట్, జానీ బెయిర్‌స్టో, బెన్‌స్టోక్స్, బెన్‌ఫోక్స్, రెహ్మాన్ అహ్మద్,మార్క్‌వుడ్, టామ్ హార్ట్లీ, జాక్‌లీచ్‌లుంటారు.



## ఒకే ఒక్క పేసర్‌తో ఇంగ్లండ్ జట్టు

# తొలిటెస్ట్‌కు రెడీ

**హైదరాబాద్:** ఒకే ఒక్క పేసర్‌తో ఇంగ్లండ్‌జట్టు భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో తొలిటెస్టుమ్యాచ్‌కు సిద్ధం అవుతోంది. ఉప్పల్ స్టేడియంలోజరిగే తొలిటెస్టుకు పిచ్‌స్పిన్‌కు అనుకూలించే ఛాన్స్ ఉందని ముగ్గురు స్పిన్నర్లకు ఫైనల్ ఎలెవన్‌లో చోటుఇచ్చింది. ఇంగ్లండ్ వెటరన్ పేసర్‌జేమ్స్ ఆండర్సన్ తోపాటు రాబిన్సన్‌కూడా బెంచ్‌కే పరిమితం కానున్నారు. బెన్‌స్టోక్స్ సేన తరపున ఒక్కడే స్పెషలిస్టుపేసర్‌ను ఎంచుకోడం అందుకు మార్క్‌వుడ్‌ను ఎంపికచేయడం గమనార్హం. స్పిన్‌కు అనుకూలం అంచనాలతో బెన్‌స్టోక్స్, రిహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీ, జాక్‌లీచ్‌ను తుదిజట్టులో ఉంచాడు. జాక్‌లీచ్‌కు భారత్‌పిచ్‌లపై ఆడిన అనుభవం ఉంది. అహ్మద్ రెండేళ్లక్రితమే టెస్టుల్లో ఎంట్రీ ఇచ్చాడు. 24 ఏళ్ల టామ్ హార్ట్లీ నేటి టెస్టుతోనే అరంగేట్రంచేస్తున్నాడు. జట్టులో జోరూట్‌కూడా పార్ట్‌టైమ్ స్పినర్‌గా వచ్చేఛాన్స్ ఉంది. ఇక స్పెషలిస్టు బానయటర్లుక్రాలే, డకెట్, పోప్, రూట్, బెయిర్‌స్టోలు ఉన్నారు. ఆల్‌రౌండర్‌గా బెన్‌స్టోక్స్, వికెట్‌కీపర్‌బ్యాటర్ బెన్‌ఫోక్స్, ముగ్గురు స్పిన్నర్లు ఒకనకపేసర్‌తో ఉప్పల్‌లో బజ్‌బాల్‌మోగించనుంది. తొలిటెస్టుకోసం మ్యాచ్‌ముందు రోజుమాత్రమే ఇసిబి జట్టుప్రకటించింది. జాక్‌నరకాలే, బెన్‌డకెట్, ఓలీపోప్, జోరూట్, జానీ బెయిర్‌స్టో,బెన్‌స్టోక్స్, బెన్‌ఫోక్స్, రిహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీ, మార్క్‌వుడ్, జాక్‌లీచ్‌లుంటారు.

## పిసిబి తాత్కాలిక ఛైర్మన్‌గా షాఖవార్



**కరాచి:** పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు తాత్కాలిక ఛైర్మన్‌గా సుప్రీం కోర్టు న్యాయవాది షాఖవార్ నియమితులయానయరు. షాఖవార్ పీసీబీ ఎన్నికల కమిషనర్‌గా కూడా పనిచేస్తున్నారు. ఈనెల 20వతేదీ పీసీబీ ఛైర్మన్ పదవికి జకా అష్రఫ్ రాజీనామాచేసారు. పదవి చేపట్టి ఏడాది కాకముందే పీసీబీ మేనేజ్‌మెంట్‌కమిటీనుంచి అష్రఫ్ వైదొలిగారు. ఆతడి స్థానాన్ని షాఖవార్ భర్తీచేయనున్నారు. పాక్ తాత్కాలిక ప్రధానమంత్రి అన్వరుల్ హక్ కాకర్ ఆదేశాలు జారీచేసారు. వచ్చేనెలలో జరగనున్న పీసీబీ ఎన్నికలవరకూ షాఖవార్ ఈ పదవిలో కొనసాగనున్నారు. పీసీబీ కొత్త అధ్యక్షుడి రేసులో పంజాబ్‌ప్రావిన్స్ తాత్కాలిక ముఖ్యమంత్రి మొహ్సిన్ నఖ్వీముందంజలో ఉన్నారు. ఇక పాకిస్థాన్‌క్రికెట్ జట్టు విషయానికి వస్తే గత కొన్నిరోజులుగా దారుణప్రదర్శన కనబరుస్తోంది. వన్డే వరల్‌నడకప్ 2023నుంచి పాకిస్థాన్ చెప్పుకోదగ్గప్రదర్శన చేయలేదు. ప్రపంచ కప్ తర్వాత ఆస్ట్రేలియా, విండీస్ పర్యటనల్లోను ఘోర ఓటమిలను చవిచూసింది.



## టెన్నిస్ స్టార్ బోపన్నకు అరుదైన రికార్డు

**మెల్‌బోర్న్:** భారత టెన్నిస్‌స్టార్ రోహన్ బోపన్న రికార్డు సాధించాడు. పురుషుల డబుల్స్ టెన్నిస్ చరిత్రలో ప్రపంచ నంబర్‌వన్‌గా నిలిచిన అతిపెద్ద వయస్కుడిగా రికార్డు పొందాడు. 43 ఏళ్ల బోపన్న ఆస్ట్రేలియా ఓపెన్‌లో సెమీఫైనల్స్‌కు అర్హత సాధించి ఈ ఘనత అందుకున్నాడు. అయితే ఆస్ట్రేలియా ఓపెన్‌ముగిసిన అనంతరం తాజా ర్యాంక్‌లను అధికారికంగా ప్రకటిస్తారు. ఆసీస్ ఓపెన్‌లో మెన్స్ డబుల్స్‌లో మాథ్యూ ఎబ్డెన్‌తోకలిసి రోహన్ బోపన్న బరిలోకిదిగాడు. తన కెరీర్‌లో ఉత్తమ ర్యాంక్ అయిన మూడో స్థానంతో ఈగ్రాండ్‌స్లామ్‌లోకి వచ్చాడు. తన భాగస్వామితో వరుస విజయాలతో దూసుకుపోతున్నాడు. క్వార్టర్‌ఫైనల్‌లోనూ ఈ జోడీ అదరగొట్టింది. అర్జెంటీనా జంట మాక్సిమో గొంజాలెజ్, ఆండ్రూ మోల్టెనిపై బోపన్నజోడి 6-4, 7-6 వరుస సెట్లతో ఆధిపత్యం చెలాయించారు. 46 నిమిషాలపాటు సాగిన ఈపోరులో ప్రత్యర్థికి బోపన్నజోడీ ఛాన్స్ ఇవ్వకుండా సెమీఫైనల్స్‌కు వెళ్లారు. ఈ క్రమంలో బోపన్న ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకును అందుకున్నాడు. అయితే డబుల్స్‌లో వరల్డ్‌నంబర్‌వన్ ర్యాంక్‌ను సాధించిననాలుగో భారతక్రీడాకారుడిగా రోహన్ బోపన్న రికార్డుసాధించాడు. అంతకుముందు భారత్‌తరపున లియాండర్‌పేస్ మహేశ్‌భూపతి, సానియా మీర్జాలు ఈ ఘనత సాధించారు. సెమీస్‌కు చేరడంతో మాథ్యూ ఎబ్డెన్‌కూడా తన ర్యాంకు మెరుగుపరుచుకున్నాడు. రెండో ర్యాంక్‌కు చేరాడు.

## బంగ్లాబౌలర్ మరుఫ్‌మ్రిదాకు ఐసిసి ఝలక్

**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాలో జరుగుతున్న అండర్19 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ బౌలర్ మరుఫ్ మ్రిదాపై ఐసిసి క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. జనవరి 20న మాంగాంగ్ ఓవల్‌లో ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో మరుఫ్ ఐసిసి నిబంధనలోని 2.5 అధికరణాన్ని ఉల్లంఘించాడు. ఈప్రకారం బ్యాటర్‌ను ఔట్‌చేసినపుడు వారిని అవమానించేలా ప్రవర్తించినా దూకుడుగా స్పందించినా అసభ్యకరమైన భాష వాడినా చర్యలు తీసుకుంటారు. భారత ఇన్నింగ్స్‌లోని 44వ ఓవర్‌లో వికెట్‌కీపర్ అరవెల్లి అవినాశ్‌ను ఔట్‌చేసిన తర్వాత మరుఫ్‌మ్రిదా వాడిన అసభ్య పదజాలంపై అంపైర్లు ఐసిసికి ఫిర్యాదుచేయగా ఆతడు తప్పును అంగీకరించడంతో విచారణలేకుండానే చర్యలు తీసుకుంది. గడచిన 24 నెలల్లో ఇది మొదటి ఉల్లంఘన కావడంతో ఒక డీమెరిట్‌పాయింట్‌ను ఆతనికి జోడించినట్లు ఐసిసి ప్రకటించింది. ఈమ్యాచ్‌లో మరుఫ్ మ్రిదా ఐదు వికెట్లు తీసినా ఇండియా ఏడు వికెట్లనష్టానికి 251 పరుగులుచేసింది. ఛేదనలో బంగ్లా టీమ్ 167 పరుగులకే కుప్పకూలింది.



## వాణిజ్యం

# డిహెచ్‌ఎఫ్‌ఎల్ బ్యాంకు లోన్ స్కామ్..

### నిందితులకు బెయిల్ రద్దు చేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, జనవరి 24:** దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (డిహెచ్‌ఎఫ్‌ఎల్), దాని మాజీ ప్రమోటర్లు కపిల్ వాధ్వాన్, దీరజ్ వాధ్వాన్‌పై సిబిఐ కేసు నమోదు చేసిన విషయం విదితమే. యూనియన్ బ్యాంకు నేతృత్వంలోని కన్సార్షియాన్ని రూ.34,615 కోట్ల మేర డిహెచ్‌ఎఫ్‌ఎల్ మోసగించిందన్న అభియోగాలపై సిబిఐ గతంలో కేసు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి కపిల్, ధీరజ్‌లకు ఢిల్లీ హైకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను సుప్రీంకోర్టు బుధవారం రద్దు చేసింది. జస్టిస్ బేల ఎం త్రివేదితో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. నిందితులకు బెయిల్ మంజూరు చేయడంలో హైకోర్టు, ట్రయల్ కోర్టు ఇంకాస్త మెరుగ్గా స్పందించాల్సిందని సుప్రీంకోర్టు తెలిపింది. డిహెచ్ఎఫ్ఎల్ లోన్ స్కామ్‌కు సంబంధించి సమగ్ర దర్యాప్తు జరిపిన సిబిఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. సిఆర్‌పిసి ప్రకారం 90 రోజుల దర్యాప్తు గడువు లోపు క్రిమినల్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయడంలో విఫలమైతే నిందితులకు బెయిల్ మంజూరు చేసే అవకాశం ఉంది. అయితే ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన 88వ రోజు సిబిఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా, ట్రయల్ కోర్టు నిందితులకు కోర్టు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేసింది. దాన్ని సవాలు చేస్తూ అధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఈ తీర్పు వెలువడినట్లు తెలిసింది.



అసలేం జరిగిందంటే, డిహెచ్ఎఫ్ఎల్ మోసాలు 2019 జనవరి నుంచి వెలుగులోకి రావడం మొదలైంది. ఈ సంస్థ నిధులు మళ్లిస్తోందంటూ ప్రసార మాధ్యమాల్లో వార్తలు వచ్చాయి. డిహెచ్ఎఫ్ఎల్‌పై 'ప్రత్యేక ఆడిట్' నిర్వహించాలంటూ కెపిఎమ్‌జి సంస్థను 2019 ఫిబ్రవరి 1న బ్యాంకులు నియమించాయి. 2015 ఏప్రిల్ 1-2018 డిసెంబరు మధ్యకాలానికి, ఆ సంస్థ ఖాతా పుస్తకాలపై సమీక్ష నిర్వహించాలని కెపిఎమ్‌జిని అప్పట్లో కోరారు. కపిల్, ధీరజ్ వాధ్వాన్‌లు దేశం విడిచిపెట్టకుండా ఉండేందుకు 2019 అక్టోబరు 18న 'లుక్‌అవుట్ సర్క్యులర్'లను బ్యాంకులు జారీచేశాయి. కెపిఎమ్‌జి నిర్వహించిన ఆడిట్‌లో రుణాలు, అడ్వాన్సులు పొందిన తర్వాత డిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెందిన సంస్థలు, వ్యక్తులు, డైరెక్టర్ల ఖాతాలకు నిధుల మళ్లింపు జరిగిందని తేలినట్లు యూనియన్ బ్యాంకు పేర్కొంది.

## బీమా రంగంలో మరిన్ని విలీనాలు, కొనుగోళ్లు

**న్యూఢిల్లీ, జనవరి 24:** బీమా రంగం నుంచి రానున్న కాలంలో మరికొన్ని కంపెనీలు స్టాక్ ఎక్ఛేంజీలలో లిస్ట్ కావొచ్చని, విలీనాలు, కొనుగోళ్ల లావాదేవీలు చోటు చేసుకుంటాయని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ అంచనా వేసింది. 2022-23లో బీమా రంగంలో రూ.1,930 కోట్ల లావాదేవీలు నమోదైనట్లు తెలిపింది. ఈ మేరకు ఒక నివేదికను విడుదల చేసింది. భారత్ మెరుగైన వృద్ధి అవకాశాలు బీమా కంపెనీల నిధుల సమీకరణకు మద్దతునిస్తోందని, దీంతో బలహీన అండర్ రైటింగ్ లాభదాయకతను అవి అధిమించగలుతున్నాయని తెలిపింది. 2022-23లో బీమా రంగం చెల్లించిన మూలధనం రూ.75,300 కోట్లకు పెరిగిందని, 2021-22 నాటికి ఇది రూ.73,400 కోట్లుగా ఉన్నట్లు పేర్కొంది. 2.6 శాతం వృద్ధి



చెందింది. ఇదే తరహాలో మరిన్ని విలీనాలు, కొనుగోళ్లు, ఐపిఒలు వస్తాయని అంచనా వేస్తున్నట్లు, దీంతో భారత బీమా రంగం కేపిటల్ అడెక్వేసీ, ఆర్థిక సౌలభ్యత మెరుగుపడుతుందని తెలిపింది. విదేశీ బీమా సంస్థలు భారత భీమా మార్కెట్లో తమ పెట్టుబడులను కొనసాగిస్తాయని, ఇప్పటికే భారత కంపెనీలతో ఉన్న జాయింట్ వెంచర్లలో వాటా పెంచుకునేందుకు ఆసక్తి చూపిస్తాయని అంచనా వేసింది.

## ఉద్యోగులపై మితిమీరిన నిఘా..

### అమెజాన్‌కు భారీ జరిమానా

**పారిస్, జనవరి 24:** ఇ-కామర్స్ సంస్థ అమెజాన్‌కి ఫ్రాన్స్ డేటా ప్రొటెక్షన్ ఏజెన్సీ సిఎన్ఐఎల్ భారీ జరిమానా విధించింది. ఉద్యోగుల పనితీరుపై మితిమీరిన నిఘా ఉంచినందున 32మిలియన్ యూరోలు అంటే దాదాపు రూ.280కోట్లు చెల్లించాలని ఆదేశించింది. యూరోపియన్ యూనియన్ జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ (జిడిపిఆర్) ప్రకారం ఉద్యోగుల వ్యక్తిగత డేటా సేకరణ, వినియోగంపై వారి అనుమతి తప్పనిసరి. నిబంధనలకు విరుద్ధంగా అమెజాన్ డేటాను సేకరించినట్లు సిఎన్ఐఎల్ ఆరోపించింది. దీనిపై ఉద్యోగుల నుంచి అందిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపి జరిమానా విధించినట్లు తెలిపింది. వినియోగదారులు ఆర్డర్ చేసే ఉత్పత్తుల వివరాలను నమోదు చేసే స్కానింగ్ యంత్రాల ద్వారా నిఘా ఉంచినట్లు తెలిపింది. పది నిమిషాల కంటే ఎక్కువ సమయం అవి పనిచేయకుంటే యాజమాన్యానికి అలర్ట్ మెసేజ్ పంపుతాయని, వాటి ఆధారంగా ఉద్యోగి పనితీరుని విశ్లేషిస్తున్నట్లు వెల్లడించింది. దాంతోపాటు పని ప్రదేశంలో ఉద్యోగులు ఎంతసేపు ఉంటున్నారనే సమాచారం సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ తరహా నిఘా వల్ల సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని వెల్లడించింది. కాగా దీనిపై అమెజాన్ తనచర్యలను సమర్థించుకుంది. వినియోగదారులకు మెరుగైన సర్వీసులను అందించేందుకు, డెలివరీలో నిఘా వ్యవస్థ తప్పని సరిగా ఉండాలని సంస్థ అధికార ప్రతినిధి తెలిపారు. ఉద్యోగులపై నిఘా కోసం ఈ డేటా ఉపయోగిస్తున్నారనే ఆరోపణలను తోసిపుచ్చారు.

### టెక్ మహీంద్రా లాభం 510.4 కోట్లు

**ముంబయి, జనవరి 24:** కార్పొరేట్ ఐటి సేవల సంస్థ టెక్ మహీంద్రా నికరలాభాల్లో క్షీణత నమోదయింది. నికరలాభం 510.4 కోట్లుగా ఉంది. డిసెంబరు త్రైమాసికంలో కంపెనీ పనితీరు ఎంతమాత్రం ఆశాజనకంగా లేదు. మహీంద్రాగ్రూప్ కంపెనీ అయిన టెక్ మహీంద్రా నికరలాభం 1296.6 కోట్లుగా గత ఏడాది ఉంది. అలాగే గత త్రైమాసికంలో 493.9 కోట్లుగా నమోదయింది. మొత్తం కార్యకలాపాలనుంచి రాబడులు 4.6శాతం క్షీణించి 13,101 కోట్లుగా ఉంది. గత ఏడాది ఇదే కాలంలో 13,734 కోట్లుగా ఉన్నట్లు స్టాక్ ఎక్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. నిర్వహణ లాభంలో కూడా భారీ క్షీణత ఉంది. మార్జిన్ గత ఏడాది 12శాతం నుంచి 5.4శాతానికి దిగజారింది. కంపెనీ షేర్లు 3.09శాతం పెరిగి 1407.05 చొప్పున బిఎస్ఇలో ట్రేడ్ అయ్యాయి.

### జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ వాటాల కొనుగోలుకు కాంపిటీషన్ కమిషన్ ఓకే!

**ముంబై, జనవరి 24:** చాలా కాలంగా జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఆటోమోటివ్ రంగంలోకి ప్రవేశించాలని చూస్తున్నట్లు కొన్ని కథనాలు వస్తున్నాయి. అయితే తాజాగా ఇందుకు సంబంధించిన చట్టపరమైన అనుమతులు లభించాయి. జెఎస్‌డబ్ల్యూ వెంచర్స్ సింగపూర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎంజీ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వాటాల కొనుగోలుకు కాంపిటీషన్ కమిషన్‌ఆఫ్ ఇండియా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ సుమారు 38 శాతం వాటా మూలధనాన్ని కొనుగోలు చేసేందుకు ఆమోదం లభించింది. జెఎస్‌డబ్ల్యూ వెంచర్స్ అనేది జెఎస్‌డబ్ల్యూ ఇంటర్నేషనల్ ట్రేడ్‌కార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ. భారతదేశంలో విలీనం చేయబడిన ఎంజి మోటార్ ఇండియా ప్రాథమికంగా 'ఎంజి' బ్రాండ్ కింద ప్యాసింజర్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, విక్రయాల్లో నిమగ్నమై ఉంది. గత యేడాది నవంబర్‌లో చైనాకు చెందిన సయిక్ మోటార్, జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఒక వ్యూహాత్మక జాయింట్ వెంచర్‌ను ప్రకటించాయి.



జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఎంటి మోటార్ ఇండియాలో 35శాతం వాటాను దక్కించుకుంది. ఇండియాలో ఎంజి మోటార్ వృద్ధి, పరివర్తనపై దృష్టిసారించడం, ఆటోమొబైల్స్‌లో వనరులను, కొత్త సాంకేతికతను ఒకచోట చేర్చడం అనే లక్ష్యంతో జాయింట్ వెంచర్ సంతకం చేయబడింది. స్థానికంగా సోర్సింగ్, ఛార్జింగ్ మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉత్పత్తి సామర్థ్యం విస్తరణ, గ్రీన్ మొబిలిటీకి ప్రాధాన్యతనిస్తూ విస్తృత శ్రేణి వాహనాలను ప్రవేశపెట్టడంపై దృష్టిసారించాలని నిర్ణయించారు.


## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. సూచీల్లో అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లలో అమ్మకాల ఒత్తిడితో మంగళవారం భారీగా నష్టపోయిన సూచీలు, ఆయా షేర్లలో కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో తిరిగి బుధవారం కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 689.76 పాయింట్లు పెరిగి 71,060.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 215.15 పాయింట్లు పెరిగి 21,453.95 పాయింట్లు పెరిగింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.12గా ఉంది. టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభపడ్డాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. యూరప్ మార్కెట్లు కూడా లాభాల్లోనే ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.88 డాలర్ల వద్ద, బంగారం ధర 2033 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. సోనీతో డీల్ రద్దవ్వడంతో మంగళవారం నష్టపోయిన జీ ఎంటర్‌టైన్ మెంట్ షేర్లు ఇవాళ కాస్త కోలుకున్నాయి. ఎన్ఎస్ఇలో జీ షేర్లు 6.28 శాతం పెరిగి 165.75 వద్ద ముగిసాయి.



## అంచనాలను అధిగమించిన బజాజ్ ఆటో

**ముంబై, జనవరి 24:** బజాజ్ ఆటో నికరలాభాలు 37శాతం పెరిగాయి. మార్కెట్ అంచనాలను సైతం అధిగమించాయి. దేశీయ మార్కెట్‌లో జరిగిన టూ వీలర్ అమ్మకాలు ఎగుమతులు తగ్గినా కొంత మద్దతునిచ్చాయి. కంపెనీ నికరలాభం 37శాతం పెరిగి 2042 కోట్లుగా ఉంది. మార్కెట్ సర్వే ప్రకారంచూస్తే 1932 కోట్లు వస్తుందన్న అంచనాలను అధిగమించింది. రాబడులు 30శాతం పెరిగి 12,113.5 కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో 11,777 కోట్లుగా ఉంది. నిర్వహణ లాభం కూడా 37 శాతం పెరిగి 2430 కోట్లకుచేరింది. గతంలో ఈ లాభం 2285కోట్లుగా మాత్రమే ఉంది. నిర్వహణ మార్జిన్ కూడా 19.07శాతం నుంచి 20.05శాతానికి పెరిగింది. దేశీయ మార్కెట్లలో టూవీలర్ సేల్స్ భారీగా పెరిగాయి. బజాజ్ ఆటో టూవీలర్ అమ్మకాలు 22శాతం పెరిగి 10.4 లక్షల యూనిట్లు ఈ త్రైమాసికంలో అమ్మకాలు జరిగాయి. దేశీయంగా అమ్మకాలు 44 శాతం పెరిగితే ఎగుమతులు 3శాతం దిగజారాయి. త్రీవీలర్ బిజినెస్‌లో కూడా దేశీయ డిమాండ్ భారీగానే ఉంది. మొత్తం త్రీవీలర్ అమ్మకాలు 22శాతం పెరిగి 1.61 లక్షల యూనిట్లకు చేరాయి. ఈ త్రైమాసికంలోనే 38శాతం పెరిగాయి. ఎగుమతులు మాత్రం 12శాతం క్షీణించాయి. ఇపుడు విద్యుత్ త్రీవీలర్లకు డిమాండ్ పెరగడంతో ఆ రంగంవైపు బజాజ్ ఆటో ఫోకస్ పెంచింది. త్రైమాసిక ఫలితాలు ఆశించినస్థాయిలో ఉండటంతో బజాజ్ ఆటో 1.55శాతం షేర్లు పెరిగి 7205.75 చొప్పున ట్రేడ్ అయ్యాయి. బెంచ్‌మార్క్ నిఫ్టీ ఒకటిశాతం పెరిగితే బజాజ్ 1.55 శాతం పెరిగింది.



## వేడుక్కుతున్న డిస్నీ-రిలయన్స్ డీల్..

**ముంబై, జనవరి 24:** జీ ఎంటర్‌టైన్‌మెంట్ సోనీ గ్రూపుల భారతీయ వ్యాపార విలీన ఒప్పందం రద్దు అయిన తర్వాత ఇప్పుడు డిస్నీ స్టార్ రిలయన్స్ ఇండస్ట్రీస్ డీల్‌పై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది డిస్నీ విలువపై ప్రభావం చూపుతుందని భయపడుతున్నట్లు తెలుస్తోంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ కోసం జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా 1.5 బిలియన్ డాలర్లు సబ్-లైసెన్సింగ్ ఒప్పందంపై వివాదం రిలయన్స్ డిస్నీ స్టార్‌ను డౌన్ గ్రేడ్ చేయడంపై ఆందోళన రేకెత్తించింది. డిస్నీ స్టార్‌తో జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఐసిసి ఒప్పందం సందిగ్ధంలో ఉంది. డిస్నీ స్టార్ 2024 నుంచి 2027 వరకు భారతదేశం కోసం ఐసిసి టివి, డిజిటల్ హక్కులను 3 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన విషయం విదితమే. సబ్-లైసెన్స్‌కు బదులుగా డిస్నీకి అవసరమైన బ్యాంకు గ్యారెంటీని జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వలేదని ఇటీవల నివేదించబడింది. సోనీ-జెడ్ విలీన వివాదాన్ని ఐసిసి టివి డీల్‌కు సంబంధించిన డిస్నీ స్టార్ వాల్యుయేషన్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపే దృష్ట్యా రిలయన్స్ ఇండస్ట్రీస్ నిశితంగా పరిశీలిస్తోందని సోర్సెస్ తెలిపింది. డిస్నీ స్టార్ కోసం రిలయన్స్ రెండు వాల్యుయేషన్ అవుట్‌లుక్‌లను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. దీనిపై రెండు కంపెనీలు కామెంట్ చేసేందుకునిరాకరించాయి. ఇటీవల రిలయన్స్-డిస్నీ భారతీయ వ్యాపార విలీనానికి గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ కంపెనీ వాల్ట్ డిస్నీతో నాన్-బైండింగ్ ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఒప్పందంలో 51శాతం నగదు చెల్లింపు రూపంలో మిగిలిన 49శాతం వాటా బదిలీ ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.